మీ నమ్మకమే మా తరగని సంపద
KAPIL GROUP
కపిల్ చిట్స్ 46 Years
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

ESTD: 1999
www.voodayam.com

వుదయం

సంపుటి : 27 సంచిక : 237 | హైదరాబాద్ | 31-10-2026 శనివారం
SINCE 27 YEARS CIRCULATED TELUGU DAILY
రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily
Simultaneously Published from Hyderabad, Adilabad, Karimnagar, Khammam, Guntur & Warangal
Follow us on

మీ నమ్మకమే మా తరగని సంపద
KAPIL GROUP
కపిల్ చిట్స్ 46 Years
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

550 ఎకరాల భూములను కాపాడుకున్నాం: రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 30 (వుదయం) :
మియాపూర్‌లోని 550 ఎకరాల భూములను స్వాధీనం చేసుకునేందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన బంధువులు గతంలో అనేక ప్రయత్నాలు చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఈ భూముల పరిరక్షణ విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. మియాపూర్ భూములపై సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వెలువరించిన నేపథ్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మియాపూర్ భూములను కాజేసేందుకు గోల్డ్‌స్టోన్ ప్రసాదరావు ప్రయత్నించారని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఈ భూముల వ్యవహారంలోనే దామోదరరావుకు ఖరీదైన కారును బహుమతిగా ఇచ్చారని ఆరోపించారు. కొందరు ప్రభుత్వ అధికారులను అడ్డుపెట్టుకుని విలువైన భూములను దక్కించుకోవాలని కుట్ర చేశారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో పలువురు అధికారులు అరెస్టు కూడా అయ్యారని గుర్తుచేశారు. సుప్రీంకోర్టులో ప్రభుత్వం తరఫున గట్టిగా వాదనలు వినిపించడం వల్ల దాదాపు రూ.50 వేల కోట్ల విలువైన ఆస్తులను కాపాడుకోగలిగామని ముఖ్యమంత్రి తెలిపారు. తీర్పు వెలువడిన వెంటనే భూములకు రక్షణ కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. అవసరమైతే ఈ భూములను వేలం వేసి, ఆ ద్వారా వచ్చే ఆదాయాన్ని దళిత, బహుజన వర్గాల సంక్షేమానికి వినియోగిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

ఇంద్రవెల్లి వేదికగా రెండు పార్టీలపై కవిత నిప్పులు

ఆదిలాబాద్, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి) :
ఆదిలాబాద్ జిల్లాలో గోదావరి, ప్రాణహిత వంటి జీవనదులు ప్రవహిస్తున్నా రైతుల పొలాలకు నీరందడం లేదని, అపారమైన ప్రకృతి సంపద ఉన్నా అభివృద్ధిలో జిల్లా వెనుకబడిందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయలేకపోయారని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కూడా ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు. రైతులకు నీళ్లివ్వని బీఆర్ఎస్ ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని రైతు గర్జన సభ నిర్వహిస్తోందని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రైతులను పంటలు వేయవద్దని చెప్పే పరిస్థితి వస్తే.. ఆయన ఆ పదవిలో కొనసాగడానికి అర్హత ఏమిటని నిలదీశారు.

ఆదివారం కాదు.. శుక్రవారం ఇంద్రవెల్లి పోరుగడ్డపై నిర్వహించిన 'పాంచజన్య సంకల్ప సభ'లో కవిత ప్రసంగం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై విమర్శలతో సాగింది. హైదరాబాద్ నుంచి భారీ కాన్వాయ్‌తో వచ్చిన ఆమెకు మార్గమధ్యంలో పార్టీ శ్రేణులు, మహిళలు, ఆదివాసీలు సంప్రదాయ నృత్యాలు, మంగళహారతులతో స్వాగతం పలికారు. సభకు ముందు ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాయంత్రం ఐదు గంటల సమయానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన ఆదివాసీలు, పార్టీ కార్యకర్తలతో సభా ప్రాంగణం నిండిపోయింది.

సాగునీటి హామీలపై నిలదీత
తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు పూర్తయితే సుమారు 2.5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉన్నా, బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏళ్లుగా హామీలకే పరిమితమయ్యాయని కవిత విమర్శించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సుమారు 7.5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాల్సిన అవసరం ఉందన్నారు. కాగజ్‌నగర్ ప్రాంతంలో 1.05 లక్షల ఎకరాలకు నీరందించే అవకాశం ఉండగా, ప్రస్తుతం కేవలం ఆరు వేల ఎకరాలకే సాగునీరు అందుతోందని పేర్కొన్నారు.

హెలికాప్టర్ కూలి ఆరుగురి మృతి

డెహ్రాడూన్: ఉత్తరాఖండ్‌లో ఘోర హెలికాప్టర్ ప్రమాదం చోటుచేసుకుంది. చమోలీ జిల్లాలోని జోషిమఠ్ సమీపంలో ఓ హెలికాప్టర్ కుప్పకూలడంతో అందులో ప్రయాణిస్తున్న ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. బద్రీనాథ్ నుంచి దేహ్రాదూన్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. 'ట్రాన్స్ భారత్' విమానయాన సంస్థకు చెందిన హెలికాప్టర్‌లో పైలట్‌తో పాటు మరో ఐదుగురు ఉన్నారు. ప్రమాదంలో ఎవరూ ప్రాణాలతో బయటపడలేదని చమోలీ ఎస్పీ సూర్జిత్ సింగ్ పన్వాడ్ వెల్లడించారు. జేపీ విద్యుత్ కేంద్రానికి వెళ్లే మార్గంలోని పర్వత ప్రాంతంలో హెలికాప్టర్ కూలిపోయినట్లు అధికారులు గుర్తించారు.

పాస్‌పోర్ట్ పోయింది..
ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన తోడేటి శ్రీధర్,S/O లక్ష్మణ్ ,HNo 216/1 కు చెందిన పాస్‌పోర్ట్ నంబర్: S1093366 ఈ నెల 30102026న కమలా పూర్ నుంచి ధర్మపురికి వస్తుం డగా మార్గమధ్యంలో పోయింది. ఎవరికైనా పాస్‌పోర్ట్ దొరికితే 7729019801 నంబర్‌కు సమాచారం అందించాలని శ్రీధర్ కోరారు. పాస్‌పోర్ట్ అందిం చిన వారికి తగిన పారితోషకం ఇస్తామని తెలిపారు.

ఇంతే కదా...!



ఓటు తొలగిస్తే.. ప్రజాస్వామ్య గొంతు నొక్కినట్టే!

- **ఓటు హక్కు పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత.. 'ఓట్ బచావో–దేశ్ బచావో' ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి : ఎమ్మెల్యే కసిరెడ్డి**

ఆమనగల్లు, అక్టోబర్ 30 (వుదయం):
ఓటు హక్కు అనేది పౌరులకు రాజ్యాంగం కల్పించిన విలువైన ఆయుధమని, దాన్ని పరిరక్షించుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితాలో అర్హులైన వారి పేర్లు గల్లంతు కాకుండా అప్రమత్తంగా ఉండాలని, ఓటు హక్కుపై నిర్లక్ష్యం వహిస్తే ప్రజాస్వామ్యానికి నష్టం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'ఓట్ బచావో.. దేశ్ బచావో' ఉద్యమం రాజకీయ కార్యక్రమం మాత్రమే కాదని, ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం చేపట్టిన ప్రజా ఉద్యమమని అభివర్ణించారు. శుక్రవారం ఆమనగల్లులో టీపీసీసీ సభ్యుడు అయిల్ల శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, డీసీసీ ఉపాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు అవ్వారి శివలింగంతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కును కోల్పోకుండా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అండగా నిలవాలని కోరారు. ఈ అంశంపై దేశవ్యాప్తంగా చైతన్యం తీసుకొచ్చేందుకు నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించే 'చలో ఢిల్లీ' సభకు కాంగ్రెస్ శ్రేణులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఎంగలి ప్రసాద్, నాగిళ్ల వెంకటేష్, వస్పుల శ్రీశైలం, అనిత శ్రీనివాస్‌రెడ్డి, ప్రశాంతి రవికుమార్, అనిత విజయ్, కృష్ణ నాయక్, ఎంఏ ఖలీల్, పూసల సత్యం, కొండల్‌రెడ్డి, అబ్దుల్ అలీమ్, వస్పుల శ్రీకాంత్, ఎండీ ఫరీద్, ఫిరోజ్, శ్రీ నాయక్, మల్లేష్ నాయక్, గుద్దేటి శివ, కుమార్ గౌడ్, నాజర్, రఫీ, పూసల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కొత్తపల్లిలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రాణప్రతిష్ఠ

గుమ్మడిదల, అక్టోబర్ 30 (వుదయం):
గుమ్మడిదల మండలం కొత్తపల్లి గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. శుక్రవారం నాడు వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ వేదమూర్తులు పోచమ్మ తల్లి విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ వి.ఆదర్శ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ హాజరై పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని, గ్రామం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంజుల సత్తయ్య, ఉప సర్పంచ్ రామేశ్వరి ఉమా రెడ్డి, అనంతారం సర్పంచ్ కొమ్ము శీను, తొంట అంజయ్య, దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు, వార్డు సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం అందచేసిన అల్వాల్ రైతు బజార్ వాసులు

ఆల్వాల్ అక్టోబర్ 30 : వూదయం ప్రతినిధి
రాజీవ్ రహదారి విస్తరణలో భాగంగా అల్వాల్ రైతు బజార్ వద్ద జీవన ఉపాధి కోల్పోతున్న రైతులు,చిన్న పాటి వ్యాపారస్తులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో తమ ఆవేదన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా అల్వాల్ ఆర్డీవో , ఎమ్మార్వో కార్యాలయానికి వచ్చిన అడిషనల్ కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందచేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 27 సంవత్సరాల నుండి ఇక్కడ రైతు బజార్ ఉందని, దాదాపు 300 మంది నిత్యం వ్యాపారం చేసుకునేవారని, ఇపుడు రోడ్డు విస్తరణ వల్ల తమ జీవనోపాధి కోల్పోతున్నామని తెలిపారు. ప్రత్యామ్నాయంగా రైతు బజార్ ను వేరొక చోట ఏర్పాటు చేయాలని,తమకు తగు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్యాం ప్రకాశ్, ఎమ్మార్వో రాములు మరియు రైతు బజార్ వాసులు పాల్గొన్నారు.

జీడిమెట్ల ఫాక్స్ సాగర్ చెరువును సందర్శించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

కుత్బుల్లాపూర్ :
ఇటీవల తొలగించిన బోరుబావులను,మరియు ఫాక్స్ సాగర్ అభివృద్ధి పనులను పరిశీలించిన హైడ్రా బృందం.
వచ్చే సంవత్సరం అక్టోబర్ వరకు మంచి నీటి తో కూడిన ఫాక్స్ సాగర్ సరస్సును అందుబాటులోకి తెస్తామని తెలిపిన రంగనాథ్.వచ్చే నెలలో సియం రేవంత్ రెడ్డితో అభివృద్ధి పనులకు శంకుస్థాపన.చెరువును ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపిన రంగనాథ్.కొన్నేళ్లుగా చెరువు కబ్జా చేసి అక్రమంగా ఎఫ్టీఎల్ లో నిర్మించిన ఎలాంటి కట్టడమైన తొలగిస్తామని హెచ్చరించారు.

సురక్షిత, సమ్మిళిత రవాణాపై 'సైబరాబాద్ మూవ్స్2026'

హైదరాబాద్, అక్టోబర్ 30:
సైబరాబాద్‌లో భవిష్యత్ రవాణా వ్యవస్థపై సమగ్ర చర్చకు 'సైబరాబాద్ మూవ్స్2026' వేదిక కానుంది. నవంబర్ 26 నుంచి 28 వరకు మూడు రోజుల పాటు టీహబ్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. సురక్షితమైన, అందరికీ అందుబాటులో ఉండే, పర్యావరణహిత రవాణా వ్యవస్థపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు నూతన ఆలోచనలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం.
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్, షిఫ్ట్ ట్రాన్స్‌పోర్ట్ ఇనిషియేటివ్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. సైబరాబాద్‌లో ఐటీ, ఐటీఈఎస్, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు, ఫార్మా రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో పెరుగుతున్న జనాభా, ఉద్యోగ కేంద్రాలు, నివాస ప్రాంతాలకు అనుగుణంగా మెరుగైన రవాణా సౌకర్యాల అవసరాన్ని ఈ కార్యక్రమం చర్చించనుంది.
కార్యక్రమంలో లైఫ్‌సైజ్ మ్యాప్స్, డేటా విజువలైజేషన్స్, ఇంటరాక్టివ్ ఎగ్జిబిట్స్ ద్వారా సైబరాబాద్ రవాణా వ్యవస్థపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. ప్రజలు తమ ప్రాంతాలను గుర్తించి, నిత్యం ప్రయాణించే మార్గాలను పరిశీలిస్తూ నగర రవాణా వ్యవస్థతో వాటి

అనుసంధానాన్ని తెలుసుకునే అవకాశం ఉంటుంది.
ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ ఐపీఎస్ మాట్లాడుతూ.. నగరం విస్తరిస్తున్న కొద్దీ ట్రాఫిక్ నిర్వహణకే పరిమితం కాకుండా ప్రతి ఒక్కరూ సురక్షితంగా, సమర్థవంతంగా ప్రయాణించేలా చర్యలు అవసరమన్నారు. రోడ్డు భద్రత, బాధ్యతాయుతమైన రహదారి ప్రవర్తనతో పాటు ప్రభుత్వ విభాగాలు, వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు, ప్రజల సమన్వయం అవసరమని తెలిపారు.
సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ జి. శ్రీజన ఐఏఎస్ మాట్లాడుతూ.. నగర అభివృద్ధికి అనుగుణంగా సురక్షితమైన, అందుబాటులో ఉండే, చౌకైన, పర్యావరణహిత రవాణా వ్యవస్థలు అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. జంక్షన్లు, రహదారుల అభివృద్ధితో పాటు ఫుట్‌పాత్‌లపై ఆక్రమణల తొలగింపునకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రతినిధులు, పరిశ్రమల ప్రముఖులు, పట్టణ ప్రణాళిక నిపుణులు, విద్యావేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా, విద్యార్థులు, ప్రజలు పాల్గొననున్నారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, సాధారణ ప్రజల కోసం 'మొబిలిటీ ఇన్నోవేషన్ ఛాలెంజ్'ను కూడా నిర్వహించనున్నారు.
నవంబర్ 26 నుంచి 28 వరకు టీహబ్‌లో జరిగే ఈ మూడు రోజుల కార్యక్రమంలో లీడర్‌షిప్ డైలాగ్స్, నాలెడ్జ్ సెషన్స్, ప్రజా చర్చలు, మొబిలిటీ ఇన్నోవేషన్ ఛాలెంజ్ వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

యూనివర్సిటీ క్యాంపస్‌లలో డ్రగ్స్‌పై ఈగల్ ఫోర్స్ ఉక్కుపాదం

- **150 గ్రాముల గంజాయి స్వాధీనం.. ఇద్దరు విద్యార్థులకు పాజిటివ్**

హైదరాబాద్:
యూనివర్సిటీ క్యాంపస్‌లలో మాదకద్రవ్యాల వినియోగం, సరఫరాపై తెలంగాణ ఈగల్ ఫోర్స్ ప్రత్యేక దృష్టి సారించింది. గచ్చిబౌలిలోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌కు సంబంధించిన గంజాయి వ్యవహారంపై దర్యాప్తు చేపట్టిన అధికారులు.. ఇద్దరు విద్యార్థులను విచారణకు తీసుకుని వారి యూరిన్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించగా THCకు పాజిటివ్‌గా తేలినట్లు వెల్లడించారు. ఈ క్రమంలో విద్యార్థుల నుంచి అందిన సమాచారంతో గౌలిదొడ్డి-గచ్చిబౌలి ప్రాంతానికి చెందిన సెక్యూరిటీ గార్డు బికాష్ సింగ్ అలియాస్ జంగ్‌ను ఈగల్ ఫోర్స్ అదుపులోకి తీసుకుంది. అతడి వద్ద నుంచి 24 చిన్న ప్యాకెట్లలో సుమారు 150 గ్రాముల గంజాయి, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. యూనివర్సిటీ సౌత్ గేట్ సమీపంలో వినియోగదారులకు గంజాయి ప్యాకెట్లు విక్రయించేవాడని ప్రాథమిక విచారణలో వెల్లడైనట్లు పేర్కొంది.
ఈ కేసులో గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో క్రైం నంబర్ 1932/2026 కింద NDPS చట్టంలోని సంబంధిత సెక్షన్లతో కేసు నమోదు చేశారు. గంజాయి సరఫరా గొలుసులోని పరారీలో ఉన్న నిందితులను పట్టుకునేందుకు దర్యాప్తు కొనసాగుతోంది.

24 మంది విద్యార్థులపై దర్యాప్తు
విచారణలో గంజాయి కొనుగోలు చేసినట్లు నిందితుడు పేర్కొన్న 23 మంది పేర్లు బయటపడ్డాయని ఈగల్ ఫోర్స్ తెలిపింది. వీరిలో ఏడుగురు విద్యార్థులు ఉన్నట్లు పేర్కొంది. అయితే ఈ వివరాలు ప్రస్తుతం దర్యాప్తు ఆధారాలుగా మాత్రమే ఉన్నాయని, పూర్తి స్థాయిలో ధ్రువీకరించాల్సి ఉందని స్పష్టం చేసింది. ఇదే యూనివర్సిటీకి సంబంధించిన మరో కేసులో ఆగస్టు 7న ఓ విద్యార్థిని అదుపులోకి తీసుకోగా, అతడి యూరిన్ పరీక్షలో THC పాజిటివ్‌గా వచ్చినట్లు అధికారులు తెలిపారు. అతడి సమాచారంతో మరో మాజీ విద్యార్థిని పట్టుకుని 10 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ రెండు దర్యాప్తుల్లో ఇప్పటివరకు 24 మంది విద్యార్థులు గంజాయి వినియోగదారులుగా గుర్తించబడ్డారని ఈగల్ ఫోర్స్ తెలిపింది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వారి తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి కౌన్సెలింగ్ ఇవ్వాలని, అవసరమైతే డీఅడిక్షన్ కేంద్రాల్లో చికిత్స అందించాలని యూనివర్సిటీకి సూచించనుంది.
నల్సార్, గీతం వర్సిటీలపైనా నిఘా
నల్సార్ యూనివర్సిటీ హాస్టళ్లలోనూ గంజాయి వినియోగం, సరఫరాపై ఫిర్యాదు అందడంతో ఈగల్ ఫోర్స్ విచారణ చేపట్టింది. సుమారు 17 మంది విద్యార్థులను ధ్రువీకరణ కోసం గుర్తించినట్లు తెలిపింది.
గీతం యూనివర్సిటీకి సంబంధించిన మరో కేసులో ఓ 22 ఏళ్ల విద్యార్థి యూరిన్ పరీక్షలో గంజాయి వినియోగానికి పాజిటివ్‌గా తేలినట్లు అధికారులు తెలిపారు. మరో ఇద్దరు విద్యార్థులను విచారణకు తీసుకుని పరీక్షలు నిర్వహించగా ఒకరికి పాజిటివ్, మరొకరికి నెగెటివ్‌గా వచ్చినట్లు వెల్లడించారు.
డ్రగ్స్‌పై సమాచారం ఉంటే 1908 టోల్‌ఫ్రీ నంబర్ లేదా 8712671111 వాట్సాప్ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని ఈగల్ ఫోర్స్ సూచించింది. సమాచారం గోప్యంగా ఉంచుతామని తెలిపింది.

పట్టభద్రుల తీర్పు.. కాంగ్రెస్‌కు ధీమా!

- **ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతిపక్షాలకు చోటుండదు.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

ఆమనగల్లు, అక్టోబర్ 30 (వుదయం):
రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంపై కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ, విద్య, ఉద్యోగ రంగాలకు ప్రాధాన్యతనిస్తూ పాలన సాగిస్తోందని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాలనపై పట్టభద్రుల్లో విశ్వాసం పెరిగిందని, రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలకు గట్టి ఎదురుదెబ్బ తప్పదని వ్యాఖ్యానించారు. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఆమనగల్లు మున్సిపాలిటీలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పట్టభద్రుల ఓటరు నమోదు కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. టీపీసీసీ సభ్యుడు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ నేనావత్ పత్య నాయక్, డీసీసీ ఉపాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు అవ్వారి శివలింగంతో కలిసి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి పట్టభద్రుడూ ఓటరుగా నమోదు చేసుకునేలా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. ప్రతి ఓటు కీలకమని, అర్హులెవరూ ఓటు హక్కుకు దూరం కాకుండా నమోదు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. పట్టభద్రుల ఓట్ల నమోదుతో పాటు రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నమోదు కేంద్రం ఇన్‌చార్జులు ఎంగలి ప్రసాద్, నాగిళ్ల వెంకటేష్, డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, కౌన్సిలర్ అనిత

శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ ప్రశాంతి రవికుమార్, మాజీ ఎంపీపీ అనిత విజయ్, ఆదివాసీ రాష్ట్ర కోఆర్డినేటర్ కృష్ణ నాయక్, ఎంఏ ఖలీల్, మాజీ వార్డు సభ్యుడు పూసల సత్యం, కొండల్‌రెడ్డి, అబ్దుల్ అలీమ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ ఫరీద్, నియోజకవర్గ నాయకులు ఫిరోజ్, శ్రీనాయక్, మల్లేష్‌నాయక్, గుద్దేటి శివ, కుమార్ గౌడ్, నాజర్, రఫీ, పూసల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ నినో ప్రభావం వలన తలెత్తే పరిస్థితులపై సమీక్ష

మహబూబ్ నగర్
తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి
మహబూబ్. నగర్ నియోజకవర్గం సంబంధించి అధికారులతో సమావేశం
-ప్రభుత్వ విప్ *యెన్నం శ్రీనివాస్ రెడ్డి *
రాబోయే రోజుల్లో:ఎల్ నినో వలన తీవ్ర మైన పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని,వచ్చే 8 నెలలు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే * యెన్నం శ్రీనివాస్ రెడ్డి * అధికారులకు సూచించారు. భవిష్యత్తులో కరువు పరిస్థితులు, నీటి కొరత,విద్యుత్ వంటి సమస్యలు ఎదురైనా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు బాధ్యతగా పనిచేయాలని అన్నారు.
ముఖ్యమంత్రి * రేవంత్ రెడ్డి*, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇచ్చిన ఆదేశాల మేరకు రాబోయే జూన్ నెల వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రతి శాఖ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించడంతోపాటు ఇతర శాఖలతో సమన్వయం చేసుకోవడం ఎంతో ముఖ్యమని అన్నారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తొలుత గుర్తించేది గ్రామస్థాయి సిబ్బందేనని పేర్కొంటూ, గ్రామస్థాయిలో సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి మండల, జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీడీఓలు, మిషన్ భగీరథ, నీటిపారుదల, మున్సిపల్ కార్పొరేషన్ తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి గ్రామాల్లో నీటి వనరుల పరిస్థితిని పరిశీలించాలని, సమస్యలు గుర్తించిన వెంటనే పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు. అవసరమైన చోట అదనపు నీటి వనరులు, ప్రత్యామ్నాయ సరఫరా ఏర్పాట్లు, ఇతర అత్యవసర చర్యలకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలని సూచించారు. మహబూబ్. నగర్ నగర పాలక సంస్థ తో పాటు మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వ విప్ సూచించారు. ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని, అవసరమైన నిధులు, అనుమతులు, ఇతర ప్రభుత్వ సహకారాన్ని సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, గ్రామాలవారీగా సమస్యలను తెలుసుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంతోపాటు, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని అన్నారు. ప్రజా సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించేందుకు ఇలాంటి సమీక్ష సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించడం అవసరమని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం బాధ్యతాయుతంగా, అప్రమత్తంగా పనిచేయాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు రాబోయే రోజుల్లో నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ నీటి వనరులను గుర్తించాలని సూచించారు. అవసరమైన చోట ట్యాంకర్ల సరసరా బోరుబావులు వేయడం, మోటార్లు సమకూర్చడం, పైపులైన్లు ఏర్పాటు చేయడం వంటి పనులకు ముందస్తు ప్రణాళిక రూపొందించి ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. నీటి సమస్యగానీ, విద్యుత్ సమస్యగానీ తలెత్తితే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. గ్రామాల్లో నీటి సంరక్షణ కోసం సోక్‌పిట్లు, సామూహిక సోక్‌పిట్లు, రీఛార్జ్ నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. మండల స్థాయిలో ఎంపీడీఓలు టీమ్ లీడర్లుగా వ్యవహరిస్తూ పనులను పర్యవేక్షించాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రాబోయే రోజుల్లో నీటి, విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో రైతులకు వరి సాగు చేయకుండా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. అనుమతి లేకుండా చెరువుల్లో బోర్లు వేసినా, నీటిని వృథా చేసినా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి తో పాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

2.50 లక్షల గంజాయి పట్టివేత.. 4.1 కేజీల గంజాయి స్వాధీనం

నారాయణఖేడ్ :
ప్రాంతానికి చెందిన వైద్య ప్రవీణ్ (25) అనే వ్యక్తి ఇతర ప్రాంతాల నుంచి బైక్ పై వెళ్లి 4.1 కేజీల గంజాయిని తీసుకు వస్తుండగా పెద్ద శంకరంపేట్ వద్ద ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ టీము పట్టుకున్నారు. 4.1 కేజీల గంజాయి తో పాటు బైక్ ను కూడా స్వాధీనం చేసుకున్నారు. నిందితున్ని అరెస్ట్ చేసి నారాయణఖేడ్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు అసిస్టెంట్ కమిషనర్ డి గాయత్రి తెలిపారు.

మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సైకో వేధింపులు నిందితుడు అరెస్ట్

హైదరాబాద్, అక్టోబర్ 30:
ప్రేమించలేదని యువతిపై నిరంతర వేధింపులు, స్టాకింగ్, బెదిరింపులకు పాల్పడిన నూతిగట్టు వీర వెంకట సంతోష్‌దుర్గా (27) అరెస్ట్.బంధుత్వంతో మొదలైన పరిచయం.. ప్రవర్తన నచ్చక దూరం పెట్టిన యువతి. వ్యక్తిగత ఫోటోలు నెట్‌లో పెడతానని బెదిరింపులు.టెక్ మహీంద్రా హైటెక్ సిటీలోని యువతి ఆఫీస్ వద్దకు వచ్చి రహస్యంగా ఫోటోలు తీస్తూ తీవ్ర భయాందోళనకు గురిచేసిన నిందితుడు.బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన మాదాపూర్ పోలీసులు..
నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజ

నాగారం ప్రజలకు చేరువగా నూతన వైద్యశాల

వుదయం, ప్రతినిధి,కీసర,అక్టోబర్ 30:
ఘట్కేసర్ సర్కిల్ పరిధి నాగారం గ్రామంలోని శిల్పానగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన పల్స్ క్లినిక్స్ ఆసుపత్రిని శుక్రవారం నాగారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కౌకుట్ల అనంత రెడ్డి,డాక్టర్ అనూష రమేష్,డాక్టర్ కృష్ణ లతో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా అనంతరెడ్డి మాట్లాడుతూ,ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని,మెరుగైన వైద్యం అందిస్తూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆకాంక్షించారు.

స్థానిక ప్రజలు ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రహదారులపై ఫ్లెక్సీలు, హోర్డింగ్‌ల తొలగింపు

- **ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసుల చర్యలు**

కోదాడ, అక్టోబర్ 30(వుదయం):
కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, హోర్డింగ్ బోర్డులను శుక్రవారం ట్రాఫిక్ పోలీసులు తొలగించారు. రహదారుల వెంట ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేస్తున్న ప్రకటన ఫ్లెక్సీలతో వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టారు. ముఖ్యంగా ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకున్నారు. ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది ఫ్లెక్సీలు, హోర్డింగ్ బోర్డులను తొలగించారు. అనుమతులు లేకుండా రహదారుల వెంట ఫ్లెక్సీలు, ప్రకటన బోర్డులు ఏర్పాటు చేయవద్దని నిర్వాహకులకు సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రజలు, వ్యాపారులు సహకరించాలని కోరారు.

వార్షిక తనిఖీల్లో భాగంగా మనూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డీఎస్పీ

వుదయం మనూర్ అక్టోబర్ 30 ప్రతినిధి):
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పోలీస్ సబ్‌డివిజన్ పరిధిలోని మనూర్ పోలీస్ స్టేషన్‌ను గురువారం వార్షిక తనిఖీల్లో భాగంగా నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి సందర్శించారు.
ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, సిబ్బంది వివరాలు, సిబ్బంది విధుల నిర్వహణ తీరును పరిశీలించారు. కేసుల పురోగతిపై ఆరా తీసి, పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేశారు.
పోలీస్ సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ, ప్రజలతో మర్యాదపూర్వకంగా మెలగాలని తెలిపారు.
అనంతరం సిబ్బంది యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, విధి నిర్వహణలో ఎదురవుతున్న సమస్యల గురించి ఆరా తీశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పని చేస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మనూర్ ఎస్ఐ కోటేశ్వరరావు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రేటర్ హైదరాబాద్



వింధు విలాస్ కిచెన్స్ ను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి

బాచుపల్లి, అక్టోబర్ 30,(వుదయం ప్రతినిధి),
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన వింధు విలాస్ కిచెన్స్ బాంక్వెట్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన రెస్టారెంట్‌ను సందర్శించి, నిర్వాహకులు రామ్ గోపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ప్రారంభించిన ఈ రెస్టారెంట్ ప్రజలకు మంచి ఆతిథ్యాన్ని అందిస్తూ విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ సెక్రటరీ గణేష్, డివిజన్ అధ్యక్షులు కొలన్ జీవన్ రెడ్డి, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, మైనారిటీ అధ్యక్షులు షకీల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, జెస్సీ, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్‌లో తెలంగాణ రక్షణ సేనకు కొత్త ఇన్‌చార్జిగా నీరుడు సర్వేష్ ముదిరాజ్ నియామకం

- పేద ప్రజల సంక్షేమమే లక్ష్యం.. విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తున్న కవితమ్మ
- రాబోయే రోజుల్లో తెలంగాణలో తొలి మహిళా ముఖ్యమంత్రిగా కవితమ్మను చూడబోతున్నాం: నీరుడు సర్వేష్ ముదిరాజ్

గండిపేట్, అక్టోబర్ 30 (వుదయం):
రాజేంద్రనగర్ నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేన పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితమ్మ కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీ కోసం గత కొంతకాలంగా కష్టపడుతూ, పార్టీ సిద్ధాంతాలు, లక్ష్యాల కోసం నిరంతరం పనిచేస్తున్న నీరుడు సర్వేష్ ముదిరాజ్‌కు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించారు. పార్టీ అధినేత్రి కవితమ్మ తనపై నమ్మకం ఉంచి ఇంతటి కీలక బాధ్యతను అప్పగించడం ఎంతో సంతోషంగా ఉందని నీరుడు సర్వేష్ ముదిరాజ్ తెలిపారు. పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, ప్రోత్సాహం లభిస్తాయని ఈ నియామకం మరోసారి నిరూపిస్తోందని ఆయన పేర్కొన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన కవితమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంతో పాటు ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండాను ఎగురవేయడమే తన ప్రధాన లక్ష్యమని నీరుడు సర్వేష్ ముదిరాజ్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితమ్మ ఇచ్చిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో నిర్వహిస్తానని తెలిపారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి కాలనీ, ప్రతి బస్తీలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటామని చెప్పారు. ప్రజలకు పార్టీ ఆశయాలను వివరించి, పార్టీ పట్ల విశ్వాసాన్ని పెంపొందించేలా కృషి చేస్తామని వెల్లడించారు. కవితమ్మ ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తామని తెలిపారు. రాజేంద్రనగర్

నియోజకవర్గ ప్రజల ఆదరణ, కార్యకర్తల సహకారంతో రాబోయే రోజుల్లో తెలంగాణ రక్షణ సేన పార్టీకి మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.పేద, మధ్యతరగతి కుటుంబాల అభ్యున్నతి కోసం కవితమ్మ ఆలోచిస్తున్న విధానాలు ఎంతో గొప్పవని నీరుడు సర్వేష్ ముదిరాజ్ పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలనే ఆలోచన

అభినందనీయమని అన్నారు. నేటి సమాజంలో విద్య అనేది ప్రతి ఒక్కరి జీవితానికి ఎంతో అవసరమని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్క పేద విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదని తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఉచిత విద్య అందించాలనే కవితమ్మ ఆలోచన పేద కుటుంబాలకు ఎంతో మేలు చేస్తుందని అభిప్రాయపడ్డారు. ఇప్పటి వరకు ఎంతోమంది నాయకులు, ముఖ్యమంత్రులు పాలన సాగించినప్పటికీ పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే ఆలోచనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం గొప్ప విషయమని పేర్కొన్నారు. విద్యావంతమైన సమాజమే అభివృద్ధి చెందిన తెలంగాణకు పునాది అని, ఈ లక్ష్యంతో కవితమ్మ ముందుకు సాగడం తమకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని చెప్పారు.

విద్యతో పాటు వైద్యం కూడా ప్రతి మనిషికి అత్యంత అవసరమైన ప్రాథమిక హక్కు అని నీరుడు సర్వేష్ ముదిరాజ్ అన్నారు. పేద కుటుంబాల్లో ఎవరైనా అనారోగ్యానికి గురైతే వైద్య ఖర్చులు భరించలేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి పరిస్థితులు మారాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలనే కవితమ్మ ఆలోచన ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఒక మనిషి గౌరవంగా జీవించాలంటే విద్య, వైద్యం రెండూ ఎంతో ముఖ్యమని, ఈ రెండు రంగాలకు ప్రాధాన్యత ఇస్తే పేద కుటుంబాల జీవితాల్లో గణనీయమైన మార్పు వస్తుందని అభిప్రాయపడ్డారు. విద్య, వైద్యం ప్రజలకు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో కవితమ్మ చేస్తున్న ఆలోచనలు, ప్రయత్నాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. పేద ప్రజల కష్టాలను అర్థం చేసుకొని వారి భవిష్యత్తు కోసం ఆలోచించే నాయకత్వం తెలంగాణకు అవసరమని ఆయన అన్నారు.రాబోయే రోజుల్లో తెలంగాణ రక్షణ సేన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితమ్మ నాయకత్వంలో పార్టీని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామని నీరుడు సర్వేష్ ముదిరాజ్ వెల్లడించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి, ప్రతి గడపకు వెళ్లి కవితమ్మ ఆశయాలను, పార్టీ విధానాలను ప్రజలకు వివరిస్తామని చెప్పారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారం కోసం పార్టీ తరఫున నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. యువత, మహిళలు, పేదలు, కార్మికులు, విద్యార్థులు ఇలా అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పార్టీని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణతో, ఐక్యతతో పనిచేస్తే ప్రజల్లో మంచి గుర్తింపు సాధించవచ్చని పేర్కొన్నారు. తనకు అప్పగించిన ఇన్‌చార్జి బాధ్యతను ఒక పదవిగా కాకుండా ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశంగా భావిస్తున్నానని, కవితమ్మ నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు అహర్నిశలు కృషి చేస్తానని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి భవిష్యత్తులో తొలి మహిళా ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల కవితమ్మ ఎదగాలని తాము ఆకాంక్షిస్తున్నామని నీరుడు సర్వేష్ ముదిరాజ్ ప్రత్యేకంగా పేర్కొన్నారు. మహిళా నాయకత్వానికి ప్రాధాన్యత పెరగాలని, పేద ప్రజల సంక్షేమం, విద్య, వైద్యం వంటి అంశాలకు పెద్దపీట వేయాలని అన్నారు. కవితమ్మ ఇచ్చిన పిలుపు, ఆమె ప్రకటించిన లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతి కార్యకర్త బాధ్యతగా భావించాలని తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పార్టీ జెండా ఎగురవేసే దిశగా అందరం కలిసికట్టుగా పనిచేస్తామని ధీమా వ్యక్తం చేశారు. తనకు ఈ కీలక బాధ్యతను అప్పగించిన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితమ్మకు మరోసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, ఆమె నాయకత్వంలో తెలంగాణ రక్షణ సేన పార్టీని ప్రజలకు మరింత చేరువ చేస్తామని నీరుడు సర్వేష్ ముదిరాజ్ తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజల మద్దతుతో రాజేంద్రనగర్‌లో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు.

దర్గా షరీఫ్ లో ఘనంగా ఉర్స్ ఉత్సవాలు

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 30,(వుదయం ప్రతినిధి),
128 చింతల్ డివిజన్ దర్గా షరీఫ్ లో ఉర్స్ ఈ షరీఫ్ ఆఫ్ హజ్రత్ జిందా షాహ్ మదార్ (ఆర్.ఏ.) వేడుకల్లో భాగంగా నిర్వహించిన చిరాగ్ కవ్వాలి కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగా జమునా తహజీబ్ కు నిదర్శనం హైదరాబాద్ నగరమని, మతసామరస్యం, ఐకమత్యంతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, మసీద్ కమిటీ ప్రెసిడెంట్ ఎండీ.అబ్దుల్ ఖాదర్, సలహాదారులు ఎండీ. సిరాజ్, ఎండి.రషీద్, ఎండీ. రియాజ్, సభ్యులు బాబుమియా, గౌస్ భాయ్, వాజిద్, షేక్ అలీ, సీనియర్ నాయకులు ఫెరోజ్, బస్వరాజ్, ఆకుల ప్రభాకర్ గుప్తా, జల్దా లక్ష్మీనాథ్, మంజూర్ అలీ, సతీష్ గట్టోజి, మెహరున్నిసా బేగం, జునైద్, శౌకత్ అలీ, రమ్మీ గౌడ్, అల్లావుద్దీన్, ఇర్ఫాన్, జునైద్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటిని వృథా చేస్తే కఠిన చర్యలు

చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ బి. యాదగిరి

చేవెళ్ల,అక్టోబర్ 30 (వుదయం)
రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ బి. యాదగిరి శుక్రవారం పట్టణంలోని పలు కాలనీల్లో పర్యటించి తాగునీటి సరఫరా, పారిశుధ్య పనులను పరిశీలించారు.ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యల్లో భాగంగా క్షేత్రస్థాయిలో పరిస్థితులను సమీక్షించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...ప్రజలందరూ తాగునీటిని పొదుపుగా వినియోగించాలని, అనవసరంగా వృథా చేయవద్దని సూచించారు.నల్లాలను ఉపయోగించిన వెంటనే ఆఫ్ వేయాలని, రోడ్లపై నీటిని వదలడం, వాహనాల శుభ్రతకు అధికంగా తాగునీటిని వినియోగించడం మానుకోవాలని కోరారు.నీటిని

వృథా చేసే వారిపై జరిమానాలు విధించడంతో పాటు నిబంధనల ప్రకారం నల్లా కనెక్షన్లు తొలగిస్తామని హెచ్చరించారు.కాలనీల్లో పారిశుధ్య పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు.రానున్న వేసవిలో నీటి సమస్యలు తలెత్తకుండా ప్రజలు మున్సిపాలిటీకి సహకరించి నీటి పొదుపులో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు ప్రమోద్ రెడ్డి,రాఘవేందర్, మల్లేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదానం చేసి సామాజిక సేవలో భాగస్వామ్యమైన బీఆర్ఎస్ యువ నాయకుడు వాసు

గాంధీనగర్ పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ముషీరాబాద్, అక్టోబర్ 30(వుదయం)
హైదరాబాద్‌లోని న్యూ భోయిగూడ ముదిరాజ్ భవన్‌లో గాంధీనగర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో కవాడిగూడ బీఆర్ఎస్ యువ నాయకుడు వాసు పాల్గొని రక్తదానం చేశారు.
ఆపదలో ఉన్న రోగులకు రక్తం అందించి ప్రాణాలు కాపాడాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ శిబిరంలో వాసు స్వచ్ఛందంగా రక్తదానం చేసి తన సామాజిక బాధ్యతను చాటుకున్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ ఇటువంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

హైదరాబాద్ ఐటీ నేపథ్యంలో ‘

సాఫ్ట్‌వేర్ అమ్మాయి

నేడు మ్యూజిక్ వీడియో విడుదల*.. కీలక పాత్రలో నైనిషా రాయ్, కబీర్ రఫీ

ముషీరాబాద్,అక్టోబర్ 30(వుదయం)
హైదరాబాద్ ఐటీ కారిడార్ నేపథ్యంలో రూపొందిన తెలుగు ఇండిపెండెంట్ సాంగ్ ‘సాఫ్ట్‌వేర్ అమ్మాయి’ మ్యూజిక్ వీడియో నేడు విడుదల కానుంది. కబీర్ రఫీ సంగీతం అందించడంతో పాటు ప్రధాన పాత్రలో నటించగా, నైనిషా రాయ్ కథానాయికగా కనిపించనున్నారు. బిగ్‌బాస్ ఫేమ్ ఆర్.జే. సూర్య కీలక పాత్ర పోషిస్తున్నారు. విజయ్ భరత్ దర్శకత్వం వహించగా, నిఖేష్ కుమార్ దశగ్రంథి సాహిత్యాన్ని అందించారు.తెలంగాణకు చెందిన గణేష్ అనే క్యాబ్ డ్రైవర్ ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగినితో ప్రేమలో పడటం, చివరకు ఆమెకు మరో వ్యక్తితో నిశ్చితార్థం కావడంతో ఎదురయ్యే భావోద్వేగ పరిణామాల చుట్టూ పాట కథ సాగుతుంది. హైదరాబాద్‌కు చెందిన విప్రో సర్కిల్, గచ్చిబౌలి తదితర ఐటీ ప్రాంతాల్లో చిత్రీకరణ జరిపారు.

ఈ పాటలో చెవిటి నాగేష్, చంద్రశేఖర్, బండ శైలజ, విజయ్ భరత్, సిరీష నాయుడు తదితరులు వివిధ పాత్రల్లో నటించారు. ముఖ్యంగా చంద్రశేఖర్ మతిమరపు మహేష్ పాత్రలో కనిపించనున్నారు.సంగీత దర్శకుడు కబీర్ రఫీకి గతంలోనూ అవార్డులు లభించాయి. 2017లో హైదరాబాద్‌లో నిర్వహించిన సీమా షార్ట్ ఫిల్మ్ అవార్డుల్లో ఉత్తమ తెలుగు షార్ట్ ఫిల్మ్ సంగీత దర్శకుడిగా పురస్కారం అందుకున్నారు. ఇప్పటి వరకు 200కు పైగా షార్ట్ ఫిల్మ్‌లు, మూడు వెబ్ సిరీస్‌లు, నాలుగు ఫీచర్ చిత్రాలకు సంగీతం అందించారు. అక్టోబర్ 22న ఆడియో విడుదల కాగా, నేడు మ్యూజిక్ వీడియో ప్రేక్షకుల ముందుకు రానుంది.

పట్టభద్రుల ఓటు హక్కు..

యువతకు ప్రజాస్వామ్యం కల్పించిన గొప్ప అవకాశం! స్వచ్ఛంద సేవకుడు భాస్కర్ నాయక్

- సమాజ నిర్మాణంలో విద్యావంతుల భాగస్వామ్యం కీలకం

జడ్చర్ల , అక్టోబర్ 30,వుదయం ప్రతినిధి
ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటుకు ఎంతో విలువ ఉంటుందని, ముఖ్యంగా పట్టభద్రుల ఓటు హక్కు విద్యావంతులకు సమాజ నిర్మాణంలో భాగస్వాములయ్యే గొప్ప అవకాశమని స్వచ్ఛంద సేవకుడు జర్పుల భాస్కర్ నాయక్ అన్నారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భాస్కర్ నాయక్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది కేవలం హక్కు మాత్రమే కాదని, సమాజ భవిష్యత్తును నిర్ణయించడంలో బాధ్యతాయుతమైన సాధనమని పేర్కొన్నారు. విద్యావంతులు సమాజంలోని సమస్యలను లోతుగా అర్థం చేసుకునే సామర్థ్యం కలిగి ఉంటారని, అలాంటి వారు ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొన్నప్పుడే ప్రజా సమస్యలు, విద్య, నిరుద్యోగం, ఉద్యోగుల సంక్షేమం, సామాజిక అభివృద్ధి వంటి అంశాలకు తగిన ప్రాధాన్యత లభిస్తుందని అభిప్రాయపడ్డారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి అర్హత కలిగిన యువత ముందుగా తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. చాలామంది యువత డిగ్రీలు పూర్తి చేసినప్పటికీ పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన లేకపోవడంతో ఈ అవకాశాన్ని కోల్పోతున్నారని అన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అవసరమైన ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి విద్యావంతుడి బాధ్యతనేటి యువత ఉద్యోగాలు, ఉపాధి, విద్య, సామాజిక సమస్యలపై అవగాహన పెంచుకోవడంతో పాటు ప్రజాస్వామ్య వ్యవస్థలో తమ పాత్రను గుర్తించాలని భాస్కర్ నాయక్ పేర్కొన్నారు. ఓటు హక్కును నమోదు చేసుకోవడం ద్వారా మాత్రమే కాకుండా, ఎన్నికల సమయంలో ఆలోచనాత్మకంగా తమ ఓటును వినియోగించుకోవడం ద్వారా సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావచ్చన్నారు.రాజకీయాలకు అతీతంగా యువతలో చైతన్యం తీసుకురావడం, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కుపై అవగాహన కల్పించడం అవసరమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని పట్టభద్రులు సైతం ఈ ప్రక్రియపై అవగాహన పెంచుకుని తమ హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఒక ఓటు విలువను గుర్తించాలి.. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలివిద్యావంతుల ఆలోచనలు, అభిప్రాయాలు ప్రజాస్వామ్యానికి ఎంతో అవసరమని, యువత నిర్లక్ష్యం చేయకుండా పట్టభద్రుల ఓటు హక్కును నమోదు చేసుకోవాలని భాస్కర్ నాయక్ పిలుపునిచ్చారు. అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు కావడం ద్వారా ప్రజాస్వామ్య ప్రక్రియలో తన భాగస్వామ్యాన్ని చాటుకోవాలని, సమాజానికి ఉపయోగపడే నిర్ణయాల్లో తన వంతు బాధ్యత నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు.

చింతల్‌లో భక్తి శ్రద్ధలతో వరుణ యాగం

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 30, (వుదయం ప్రతినిధి)
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్‌లోని శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వరుణ యాగాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు సస్యశ్యామలంగా పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ ఈ యాగ క్రతువును చేపట్టారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు, ప్రత్యేక హోమాలు నిర్వహించారు. లోకకల్యాణం, ప్రజా సంక్షేమం, ప్రకృతి అనుకూలతను కాంక్షిస్తూ యాగంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు, సంఘం సభ్యులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని యాగాన్ని విజయవంతం చేశారు.

కుషాయిగూడ శివ సాయి నగర్ లో పిడుగుపాటు

పెను ప్రమాదం తప్పింది

కాప్రా (వుదయం ప్రతినిధి) అక్టోబర్ 30,
మేడ్చల్ జిల్లా కాప్రా సర్కిల్ కుషాయిగూడ డివిజన్ పరిధిలోని శివ సాయి నగర్ లో కొద్దిసేపటి క్రితం ఉరుములు మెరుపులతో ఒక్కసారిగా భారీ శబ్దం చేస్తూ ఇండ్ల మధ్యన ఉన్న తాటి చెట్టు పై పిడుగు పడింది. ఒకసారి గా మంటలు చెలరేగాయి.చుట్టుపక్కల కుటుంబాలు భయాందోళనకు లోనయ్యారు. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

మాలల హక్కుల సాధనకు ఐక్య పోరాటమే మార్గం

మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బేగరి మహేష్

చేవెళ్ల అక్టోబర్ 30 (వుదయం)
మాల సామాజిక వర్గ హక్కుల సాధనకు ఐక్య పోరాటమే మార్గమని మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బేగరి మహేష్ అన్నారు.ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ విధానంతో మాలలకు విద్యా, ఉద్యోగ అవకాశాల్లో అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. హక్కుల పరిరక్షణ కోసం మాలలంతా సంఘటితమై ఉద్యమాలకు సిద్ధం కావాలని శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లలో మాలలకు తగిన ప్రాతినిధ్యం లభించడం లేదని,ఈ పరిస్థితిపై ప్రతి ఒక్కరూ అవగాహనతో ముందుకు సాగాలని కోరారు.న్యాయం జరిగే వరకు ఐక్యంగా పోరాటం కొనసాగించాలని పేర్కొన్నారు.మాల మహానాడు కమిటీల పునర్వ్యవస్థీకరణమాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లాలోని జిల్లా, డివిజన్, మండల, పట్టణ, గ్రామ స్థాయి కమిటీలను రద్దు చేసినట్లు బేగరి మహేష్ తెలిపారు.అక్టోబర్ 30 నుంచి సభ్యత్వ నమోదు ప్రక్రియ ఆధారంగా అన్ని స్థాయిల్లో నూతన కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

పౌర హక్కులపై ప్రజల్లో చైతన్యం కల్పించాలి

శంకరంపేట తహసిల్దార్ నారాయణ................

(వుదయం) పెద్దశంకరంపేట. ప్రతినిధి అక్టోబర్ 30.
మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం లోని జుక్కల్ గ్రామంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో నారాయణ, ఎస్సై ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రజల్లో పౌర హక్కుల పట్ల చైతన్యం కల్పించాలని, కుల, మత

వివక్షకు తావులేకుండా సమానత్వ భావనతో మెలగాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించాలని తెలిపారు. అంటరానితనం, సామాజిక వివక్షను రూపుమాపేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి సర్పంచ్ వెన్నెల శేఖర్

తెలకపల్లి, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి) :
విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సర్పంచ్ వెన్నెల శేఖర్ ఆకాంక్షించారు.
మండల పరిధిలోని
గడ్డంపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఐడీ కార్డుల ను శుక్రవారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. దాత పి. సురేందర్ రావు దంపతులు తమ సొంత ఖర్చులతో విద్యార్థులకు ఐడీ కార్డులను అందించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ వెన్నెల శేఖర్ మాట్లాడుతూ.. విద్యాభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఇష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.

సేవా కార్యక్రమానికి సహకరించిన సురేందర్ రావు దంపతులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE, HYDERABAD DISTRICT, AT:: HYDERABAD
G.W.O.P. NO. 28 OF 2026

Between:
SMT. A. PARIMALA REDDY, ... PETITIONER
AND
ALL CONCERNED ...RESPONDENTS

NOTICE TO THE GENERAL PUBLIC AND ALL PERSONS CONCERNED

Notice is hereby given to the general public and all persons concerned that the above-named Petitioner has filed the above G.W.O.P. before the Hon'ble Chief Judge, Hyderabad District, at Hyderabad, seeking permission of the Hon'ble Court to sell/alienate the immovable property belonging to her minor son, A. Jashith Reddy, aged about 14 years, for his education, higher education, maintenance, medical requirements and overall welfare and evident advantage.
The property proposed to be alienated is more fully described in the Schedule hereunder. The Petitioner claims that the proposed alienation is necessary for the welfare and benefit of the minor and seeks permission of the Hon'ble Court in accordance with law.
Therefore, any person having any objection or claiming any right, title, interest, share or claim in respect of the Schedule Property or having any objection to the proposed alienation thereof may file their objections and appear before the Hon'ble Court in **G.W.O.P. No.28 of 2026** and appear before the Hon'ble Court on **18.11.2026,** being the date fixed for hearing.
The matter will be considered by the Hon'ble Court in accordance with law and subject to such orders as may be passed by the Court.
SCHEDULE OF PROPERTY: All that immovable property bearing Municipal Nos. 8-3-554 and 8-3-555, comprising Ground Floor and First Floor, admeasuring 85 Square Yards, equivalent to 71.06 Square Metres, situated at Yellareddyguda, Hyderabad, Telangana and bounded by: **North:**Neighbour's House, **South:** Road, **East:**H.No. 8-3-551 and 8-3-553, **West:** H.No. 8-3-556.
//By the Court ORDER//
Place: Hyderabad,
Date :30.10.2026
Sd/- J.SATYA RAMESH
ADVOCATE
#1-1-336/118/A/1, First Floor, Vivek Nagar, Chikkadapally, Hyderabad - 500 020. Ph: 9000931112.

"ఇరాన్ యుద్ధంతో అంతర్జాతీయంగా సంక్షోభం నెలకొన్న సమయంలో దేశంలో విపక్షాలు వదంతులు వ్యాప్తి చేస్తున్నాయి. ప్రజల్లో భయాందోళన సృష్టించేందుకు వారు ప్రయత్నిస్తున్నారు. దేశంలో ప్రజలంతా భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తుంటే.. కొన్ని రాజకీయ వర్గాలు దేశ ప్రగతి పట్ల అసంతృప్తిగా ఉన్నాయి. దేశం ఇబ్బందుల్లో పడాలని వారు కోరుకుంటున్నారు. గల్ఫ్ ఉద్రిక్తతల కారణంగా అనిశ్చిత పరిస్థితులుంటే.. ఎరువులు, గ్యాస్ కొరత గురించి వదంతులు వ్యాప్తిచేస్తున్నారు. దేశం కష్టాల్లో ఉండాలని కోరుకునే వీరు.. సంక్షోభ సమయాల్లో సంతోషిస్తారు.."

- నరేంద్ర మోడీ, ప్రధాని

వే'మన' పద్యం

చిప్పబడ్డ స్వాతిచినుకు ముత్యంబాయె
నీటబడ్డ చినుకు నీటగలిసె
బ్రాప్తిగలుగుచోట ఫలమేల తప్పరా
విశ్వదాభిరామ వినురవేమ



సంపాదకీయం

ప్రజాస్వామ్యానికి పునాది.. ఈసీ నిష్పాక్షికత

ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికలే పునాది. ఆ ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా, పారదర్శకంగా జరిగేలా చూడాల్సిన అత్యంత కీలకమైన బాధ్యత ఎన్నికల సంఘానిది. అందుకే భారత రాజ్యాంగం ఎన్నికల సంఘానికి స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించింది. కేంద్ర ప్రభుత్వమైనా, రాష్ట్ర ప్రభుత్వాలైనా, చివరకు రాష్ట్రపతి అయినా ఎన్నికల సంఘం నిర్ణయాలను ప్రభావితం చేసే పరిస్థితి ఉండకూడదు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా, రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఈ సంస్థపై ఉంది. అయితే, ప్రస్తుతం ఎన్నికల సంఘం పనితీరుపై వెల్లువెత్తుతున్న ఆరోపణలు, తాజాగా సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగులోకి వచ్చిన అంశాలు ఈ సంస్థ స్వతంత్రతపైనే ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఎన్నికల సంఘంలోని ముగ్గురు కమిషనర్లు సమష్టిగా, స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. ముఖ్య ఎన్నికల కమిషనర్‌తోపాటు మిగతా ఇద్దరు కమిషనర్ల అభిప్రాయాలకూ సమాన ప్రాధాన్యం ఉండాలి. కేంద్ర ప్రభుత్వ పెద్దలు కమిషనర్ల నియామకంలో పాత్ర పోషించినప్పటికీ, నియామకం అనంతరం వారి విధులు, నిర్ణయాలపై ప్రభుత్వ నియంత్రణ ఉండకూడదు. ఈ స్వతంత్రతను కాపాడటం ద్వారానే ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కలుగుతుంది. కానీ, ఎన్నికల సంఘంలో అంతర్గతంగా ఏకపక్ష నిర్ణయాలు అమలవుతున్నాయనే ఆరోపణలు ఇప్పుడు ఆందోళన కలిగిస్తున్నాయి. సెప్టెంబర్ 23న ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రచురించిన పరిశోధనాత్మక కథనం ఈ వివాదానికి తెరలేపింది. ఈ కథనం వెలువడిన తర్వాత ఎన్నికల సంఘం రెండు ప్రకటనలు విడుదల చేసినప్పటికీ, అందులోని ప్రధాన ఆరోపణలను నిర్దిష్టంగా ఖండించకపోవడం గమనార్హం. ముగ్గురు కమిషనర్లలో ఎవరూ ఈ కథనంలోని అంశాలు పూర్తిగా అవాస్తవమని స్పష్టంగా ప్రకటించలేదు. అయితే, మౌనాన్ని ఆరోపణలకు అంగీకారంగా భావించలేం. అయినప్పటికీ, ఇంత తీవ్రమైన ఆరోపణలపై ఎన్నికల సంఘం సమగ్ర వివరణ ఇవ్వకపోవడం సంస్థ విశ్వసనీయతకు మంచిది కాదు.ఈ వివాదానికి మరింత ఆజ్యం పోసిన అంశం సమాచార హక్కు చట్టం ద్వారా తాజాగా వెలుగులోకి వచ్చింది. సమాచార హక్కు ఉద్యమ నాయకురాలు, నేషనల్ క్యాంపెయిన్ ఫర్ పీపుల్స్ రైట్ టు ఇన్ఫర్మేషన్ సహ సమన్వయకర్త అంజలి భరద్వాజ్ వెలికితీసిన వివరాలు ఎన్నికల సంఘం నిర్ణయాధికారంపై తీవ్ర సందేహాలను రేకెత్తిస్తున్నాయి. దేశంలో ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను తొలిసారిగా 2025 జూన్‌లో బీహార్‌లో ప్రారంభించారు. ఈ ప్రక్రియలో ఓటర్లు ఎదుర్కొన్న ఇబ్బందులు, దాని చట్టబద్ధతపై అభ్యంతరాలు వ్యక్తమవడంతో సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం తరపున కోర్టుకు హాజరైన అధికారులు, స్వతంత్ర మదింపు అనంతరమే ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టాలని కమిషన్ నిర్ణయించిందని పేర్కొన్నారు. ఈ నిర్ణయానికి సంబంధించిన పత్రాలను అంజలి భరద్వాజ్ సమాచార హక్కు చట్టం కింద కోరారు.అయితే, తొలుత అలాంటి పత్రాలు తమ వద్ద లేవని ఎన్నికల సంఘం అధికారులు సమాధానమిచ్చారు. దీనిపై ఆమె అప్పీలేట్ అధికారిని ఆశ్రయించగా, ఎస్ఐఆర్ చేపట్టాలనే నిర్ణయం కమిషన్ స్థాయిలోనే తీసుకోలేదని, అందువల్ల సంబంధిత పత్రాలు అందుబాటులో లేవని సమాధానం వచ్చింది. ఈ సమాధానం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.ఇక్కడే అనేక కీలక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. రాజ్యాంగంలోని 324వ అధికరణం ప్రకారం ఎన్నికల నిర్వహణతోపాటు ఓటర్ల జాబితాల పర్యవేక్షణ, దిశానిర్దేశం, నియంత్రణ బాధ్యత ఎన్నికల సంఘానిదే. అలాంటప్పుడు దేశవ్యాప్తంగా ప్రభావం చూపే ఎస్ఐఆర్ వంటి కీలక ప్రక్రియను చేపట్టాలనే నిర్ణయం కమిషన్ తీసుకోకపోతే మరెవరు తీసుకున్నారు? ఎన్నికల సంఘం కేవలం బయటి వ్యక్తులు లేదా ఇతర వ్యవస్థలు తీసుకున్న నిర్ణయాలను అమలు చేసే సంస్థగా మారిందా? నిర్ణయ ప్రక్రియలో పారదర్శకత లేకపోతే ఆ ప్రక్రియ రాజ్యాంగబద్ధతను ఎలా నిరూపించుకోగలదు?కోర్టులో ఒక వాదన వినిపించి, సమాచార హక్కు చట్టం కింద మరో భిన్నమైన సమాధానం ఇవ్వడం సాధారణ విషయం కాదు. ఈ రెండు సమాధానాల మధ్య ఉన్న వైరుధ్యాన్ని ఎన్నికల సంఘం స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. ఈ పరిణామాల నేపథ్యంలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ గోపాల గౌడ కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో ఇచ్చిన తీర్పును పునఃపరిశీలించాలని, ఎన్నికల సంఘం అధికారులు కోర్టును తప్పుదారి పట్టించారనే ఆరోపణలపై విచారణ జరగాలని ఆయన డిమాండ్ చేయడం ఈ వివాద తీవ్రతను తెలియజేస్తోంది. ప్రజాస్వామ్యానికి కాపలాదారుగా నిలవాల్సిన రాజ్యాంగ సంస్థ.దాని నిర్ణయాలపై ప్రజలకు అనుమానాలు కలిగితే ఎన్నికల ప్రక్రియ మొత్తం విశ్వసనీయత కోల్పోయే ప్రమాదం ఉంది. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, కమిషనర్ల మధ్య సమష్టి నిర్ణయాలు, రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా వ్యవహరించడం ఈ సంస్థకు అత్యంత అవసరం. ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడాల్సిన బాధ్యత కేవలం కమిషనర్లపైనే కాదు. కేంద్ర ప్రభుత్వంతోపాటు న్యాయవ్యవస్థ, రాజకీయ పార్టీలు, పౌర సమాజంపైనా ఉంది. ఎందుకంటే ఎన్నికల సంఘంపై ప్రజలకు విశ్వాసం ఉంటేనే ఎన్నికల ఫలితాలపై నమ్మకం ఉంటుంది. ఆ నమ్మకమే ప్రజాస్వామ్యానికి అసలైన బలం. రాజ్యాంగ సంస్థల స్వతంత్రతను కాపాడటం అంటే కేవలం ఒక సంస్థను కాపాడటం కాదు.. ప్రజాస్వామ్య పునాదులను పరిరక్షించడం. ఆ బాధ్యతను విస్మరించడానికి ఎవరికీ హక్కు లేదు.

రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

విజయదశమి దహించాల్సింది రావణుడిని కాదు, రావణత్వాన్ని

ప్రభుత్వానికి ఆదాయం అవసరం. రాష్ట్ర అభివృద్ధికి నిధులు కావాలి. సంక్షేమ పథకాల అమలుకు, ఉద్యోగుల జీతభత్యాలకు, పెన్షన్లకు, మౌలిక సదుపాయాల కల్పనకు ఆర్థిక వనరులు సమకూర్చుకోవడం పాలకుల బాధ్యత. అయితే ఆర్థిక అవసరాల పేరుతో తరతరాలుగా ప్రజల ఆస్తిగా ఉన్న ప్రభుత్వ భూములను విక్రయించడం ఎంతవరకు సమంజసం? ఒకసారి అమ్మిన భూమి తిరిగి ప్రభుత్వానికి రాదు. కానీ ఆ భూమి ద్వారా పొందగలిగే భవిష్యత్తు ప్రయోజనాలు శాశ్వతంగా కోల్పోయే ప్రమాదం ఉంటుంది. అందుకే ప్రభుత్వ భూముల వేలం అనేది కేవలం ఆదాయ సమీకరణ వ్యవహారం కాదు. రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తుకు సంబంధించిన కీలక నిర్ణయం.తెలంగాణ ప్రభుత్వం మరోసారి భారీ భూముల వేలానికి సిద్ధమైంది. హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) పరిధిలోని విలువైన భూములు, నివాస ప్లాట్లను విక్రయించి సుమారు రూ.2 వేల కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. కోకాపేట నియోపోలిస్‌లో ఎకరాకు రూ.120 కోట్ల కనీస ధర నిర్ణయించడం ఈ వేలంలో ప్రత్యేక ఆకర్షణగా మారింది. మూసాపేటలో ఎకరాకు రూ.99 కోట్లు, హకీంపేటలో చదరపు గజానికి రూ.2 లక్షల కనీస ధర నిర్ణయించడం హైదరాబాద్ భూముల మార్కెట్ విలువ ఏ స్థాయికి చేరిందో తెలియజేస్తోంది.భూముల విలువ పెరిగింది.. ప్రభుత్వ అవసరాలూ పెరిగాయి!తెలంగాణ ఏర్పడిన తర్వాత హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో భూముల విలువలు గణనీయంగా పెరిగాయి. కోకాపేట, నియోపోలిస్, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, రాయదుర్గ్ ప్రాంతాలు అంతర్జాతీయ పెట్టుబడులకు కేంద్రాలుగా మారాయి. ఐటీ సంస్థలు, వాణిజ్య సముదాయాలు, బహుళ అంతస్తుల భవనాలు విస్తరించడంతో ప్రభుత్వ భూములకు భారీ డిమాండ్ ఏర్పడింది.2021లో కోకాపేటలో 49.949 ఎకరాల భూముల వేలం ద్వారా రూ.2 వేల కోట్లకు పైగా ఆదాయం సమకూరింది. 2023లో నియోపోలిస్ రెండో విడతలో 45.33 ఎకరాలకు సుమారు రూ.3,319 కోట్ల ఆదాయం వచ్చింది. 2025లో రాయదుర్గ్, నియోపోలిస్ ప్రాంతాల్లోనూ భారీ ధరలు నమోదయ్యాయి. 2026లో రాయదుర్గ్ భూముల వేలంలో ఎకరాకు రూ.237 కోట్లు, ఆగస్టులో మరో వేలంలో రూ.264 కోట్ల వరకు ధర పలికింది.

> రూ.2 వేల కోట్ల లక్ష్యంతో మరోసారి భూముల అమ్మకానికి ప్రభుత్వం సిద్ధం
> అప్పుల భారం నుంచి బయటపడేందుకు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాల అన్వేషణ..
> కోకాపేటలో ఎకరాకు రూ.120 కోట్ల కనీస ధర.. రాయదుర్గ్‌లో రికార్డు స్థాయి ధరలు

ఈ గణాంకాలు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ సామర్థ్యాన్ని చాటుతున్నాయి. అదే సమయంలో ప్రభుత్వానికి ఉన్న భూముల విలువను కూడా తెలియజేస్తున్నాయి. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే.. భూముల విలువ పెరుగుతున్న కొద్దీ వాటిని అమ్మడం ద్వారా వచ్చే ఆదాయం పెరుగుతుంది. కానీ ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూముల విస్తీర్ణం తగ్గిపోతుంది. ఆదాయం ఒకసారి వస్తుంది. ఆస్తి మాత్రం శాశ్వతంగా చేజారుతుంది.
అప్పులకు ప్రత్యామ్నాయమా? ఆర్థిక నిర్వహణలో లోపమా?
రాష్ట్ర ప్రభుత్వానికి అప్పులు కొత్త విషయం కాదు. అభివృద్ధి పనుల కోసం అప్పులు తీసుకోవడం తప్పు కాదు. కానీ అప్పులు పెరుగుతున్నప్పుడు వాటిని తిరిగి చెల్లించే సామర్థ్యం కూడా పెరగాలి. అప్పులతో నిర్మించిన ఆస్తులు భవిష్యత్తులో ఆదాయాన్ని సృష్టించాలి. ఆదాయం పెరగకుండా అప్పుల భారం పెరిగితే ఆర్థిక నిర్వహణపై ఒత్తిడి తప్పదు.ఇలాంటి పరిస్థితుల్లో భూముల విక్రయాన్ని ప్రత్యామ్నాయ ఆదాయ మార్గంగా ప్రభుత్వం ఎంచుకుంటోంది. కానీ భూముల అమ్మకం శాశ్వత ఆదాయ వనరు కాదు. రాష్ట్రంలో ఉన్న విలువైన భూములన్నింటినీ విక్రయించిన తర్వాత మళ్లీ ఆదాయం

ఎక్కడి నుంచి వస్తుంది? ప్రతి ఆర్థిక అవసరానికి ప్రభుత్వ భూములే ఆధారమైతే భవిష్యత్తులో పరిస్థితి ఏమిటి? అన్న ప్రశ్నలకు పాలకులు సమాధానం చెప్పాలి.పన్నుల వసూళ్లను మెరుగుపరచడం, పరిశ్రమలను ప్రోత్సహించడం, పెట్టుబడులను ఆకర్షించడం, ప్రభుత్వ సంస్థల పనితీరును మెరుగుపరచడం, వృథా ఖర్చులను నియంత్రించడం వంటి మార్గాలపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టాలి. భూముల విక్రయం చివరి ప్రత్యామ్నాయంగా ఉండాలి తప్ప ప్రధాన ఆదాయ మార్గంగా మారకూడదు.అమ్మిన భూముల డబ్బు ఎక్కడ ఖర్చు చేస్తున్నారు?ప్రజలకు అత్యంత ముఖ్యమైన ప్రశ్న ఇదే. గతంలో కోకాపేట, నియోపోలిస్, రాయదుర్గ్ వంటి ప్రాంతాల్లో భూములను విక్రయించి వేల కోట్ల రూపాయలు సమకూర్చుకున్నారు. ఆ డబ్బుతో ఏయే అభివృద్ధి పనులు చేపట్టారు? ఎంత మొత్తాన్ని అప్పుల చెల్లింపులకు వినియోగించారు? ఎంత మొత్తాన్ని మౌలిక సదుపాయాల నిర్మాణానికి ఖర్చు చేశారు? ఎంత మొత్తం ప్రభుత్వ సాధారణ ఖర్చులకు వెళ్లింది? ఈ వివరాలను ప్రభుత్వం ప్రజల ముందు ఉంచాలి. భూముల విక్రయాల ద్వారా వచ్చిన ఆదాయానికి ప్రత్యేక లెక్కలు నిర్వహించాలి. విక్రయించిన ప్రతి భూమి వివరాలు, వచ్చిన మొత్తం, ఆ డబ్బు వినియోగించిన విధానం ప్రజలకు అందుబాటులో ఉండాలి. ప్రభుత్వ ఆస్తుల విక్రయం ద్వారా వచ్చిన ఆదాయం మళ్లీ శాశ్వత ప్రజా ఆస్తుల నిర్మాణానికి ఉపయోగపడాలి.ఆ డబ్బుతో ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మిస్తే, విద్యాసంస్థలను బలోపేతం చేస్తే, సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తే, తాగునీటి సౌకర్యాలు కల్పిస్తే, రహదారులు నిర్మిస్తే ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం ఉంటుంది. ఒక భూమిని అమ్మి వచ్చిన డబ్బుతో మరో ప్రజా ఆస్తిని నిర్మించడం ఆర్థికంగా సమర్థనీయమైన విధానం. కానీ అమ్మిన డబ్బు సాధారణ ఖర్చుల్లో కలిసిపోయి, ఆస్తులు తగ్గిపోతే అది భవిష్యత్తు తరాలపై భారంగా మారుతుంది.
వివాదాస్పద భూముల విషయంలో బాధ్యత ఎవరిది?
హకీంపేట భూముల వేలం మరో ముఖ్యమైన అంశాన్ని తెరపైకి తెస్తోంది. గతంలో సొసైటీ సభ్యులు తమ భూములతో వేలం భూములు కలిసిపోయాయని అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. ఇలాంటి సందర్భాల్లో ప్రభుత్వం మరింత జాగ్రత్తగా వ్యవహరించాలి. భూముల యాజమాన్య హక్కులు, సర్వే నంబర్లు, సరిహద్దులు, కోర్టు వివాదాలు, రెవెన్యూ రికార్డులను పూర్తిగా పరిశీలించిన తర్వాతే వేలానికి వెళ్లాలి.ప్రభుత్వం వేలం నిర్వహించడం ఒక బాధ్యత అయితే, కొనుగోలుదారులకు వివాదరహితమైన భూమిని అందించడం మరో ముఖ్యమైన బాధ్యత. భవిష్యత్తులో న్యాయపరమైన సమస్యలు తలెత్తితే ప్రభుత్వ విశ్వసనీయత దెబ్బతింటుంది. అందుకే పారదర్శకత, చట్టబద్ధతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి.
ప్రజల ఆస్తులకు సంరక్షకులుగా ఉండాలిప్రభుత్వ భూములు పాలకుల వ్యక్తిగత ఆస్తులు కావు. అవి ప్రజల ఆస్తులు. నేటి ప్రభుత్వం వాటిని నిర్వహిస్తుంది. రేపటి ప్రభుత్వం కూడా వాటిని నిర్వహించాలి. భవిష్యత్తు తరాలకు వాటిని అందించాల్సిన బాధ్యత ప్రతి ప్రభుత్వంపై ఉంటుంది.అందుకే ఏ భూమిని అమ్మాలి? ఏ భూమిని లీజుకు ఇవ్వాలి? ఏ భూమిని ప్రభుత్వ అవసరాల కోసం భద్రపరచాలి? అనే అంశాలపై స్పష్టమైన విధానం ఉండాలి. భూముల విక్రయాల ద్వారా తక్షణ ఆదాయం పొందడమే కాకుండా, భవిష్యత్తులో ప్రభుత్వానికి నిరంతర ఆదాయం వచ్చే విధానాలను రూపొందించాలి. దీర్ఘకాలిక లీజులు, పారిశ్రామిక అభివృద్ధి, వాణిజ్య వినియోగం వంటి ప్రత్యామ్నాయాలను కూడా పరిశీలించాలి.
ఖజానా నిండాలి.. ప్రజల ఆస్తులు కరిగిపోకూడదు!
రూ.2 వేల కోట్ల ఆదాయ లక్ష్యాన్ని ప్రభుత్వం సాధించవచ్చు. కోకాపేటలో భారీ ధర పలకవచ్చు. రాయదుర్గ్ రికార్డులు మరోసారి బద్దలవవచ్చు. కానీ ఇవే రాష్ట్ర ఆర్థిక విజయానికి కొలమానాలు కావు. అప్పుల నిర్వహణలో క్రమశిక్షణ, ఆదాయ వనరుల విస్తరణ, ప్రజా సంక్షేమానికి పెట్టుబడులు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కూడా అంతే ముఖ్యం.ప్రభుత్వం భూములను విక్రయించవచ్చు. కానీ వాటి ద్వారా వచ్చిన ప్రతి రూపాయి ప్రజల భవిష్యత్తుకు ఉపయోగపడేలా ఖర్చు చేయాలి. అమ్మకానికి పెట్టిన భూముల వివరాల నుంచి వచ్చిన ఆదాయం వరకు, ఆ డబ్బు వినియోగం వరకు ప్రతి అంశాన్ని ప్రజలకు వెల్లడించాలి.ప్రభుత్వం సంపదను సృష్టించాలి.. ఉన్న సంపదను కేవలం ఖర్చుల కోసం కరిగించకూడదు. భూముల అమ్మకంతో ఖజానాకు తాత్కాలికంగా బలం రావచ్చు. కానీ ఆ ఆదాయంతో భవిష్యత్తు తరాలకు శాశ్వత ఆస్తులు నిర్మించినప్పుడే పాలనకు నిజమైన సార్థకత చేకూరుతుంది. ఖజానా నిండాలి.. అభివృద్ధి జరగాలి.. ప్రజల ఆస్తులకు భద్రత ఉండాలి. ఇదే ప్రభుత్వ భూముల వేలానికి అసలైన గీటురాయి కావాలి!

ఏం రవీందర్
7901503777

ఉక్కుమనిషి 'సర్దార్'

సర్దార్ వల్లభభాయ్ పటేల్ పేరు వినగానే దేశ స్వాతంత్ర్యం అనంతరం స్వదేశీ సంస్థానాల విలీనం అంశం ఎవరికైనా గురుకొస్తుంది. 1948 సెప్టెంబర్ 18న హైదరాబాద్ నిజాం పైకి భారత సైన్యంతో దాడి చేయించి, రజాకార్లను పారద్రోలి, ఆ సంస్థానాన్ని ఇండియన్ యూనియ లో విలీనం చేసిన పటేల్ ఘనత అందరికీ స్ఫురణకు వస్తుంది. నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణకు విముక్తి కలిగించి, మీర్ ఉస్మాన్ అలీఖాన్ ను లొంగ దీసుకున్న మహా సాహసి మన 'సర్దార్'. 'ఉక్కుమనిషి'గా దేశ ప్రజ లంతా కీర్తించిన ఆయన 1875 అక్టోబర్ 31న గుజరాత్ లోని నడియాలో పటేల్ జవేరి భాయ్, లాడ్ దంపతులకు నాలుగవ సంతానంగా జన్మించాడు. ఇంట్లో అన్నలు తనపై అధికారం చెలాయించిన క్రమంలో ఆయన తరుచూ ఎదురు తిరిగేవాడు. ఆ మనస్తత్వ ప్రభావమే పెద్దయ్యా క ఆయనలో స్పష్టంగా కనిపించింది. బాల్యంలో ఆకతాయిగా తిరుగుతూ చదువుపై అంతగా ధ్యాస పెట్టని పటేల్ ఏళ్ల వయసులో మాత్రం ఆంగ్లభాషపై మమ కారం పెంచుకున్నాడు. నాలు గేళ్లు కష్టించి మెట్రిక్యులేషన్ పూర్తి చేశాక, జిల్లా ప్లీడర్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి న్యాయవాద వృత్తిని చేపట్టారు. లండన్ వెళ్లి 'బారిస్టర్' చదవనిదే తనకు గౌరవం దక్కదని భావించి, మూడేళ్ళు శ్రమించి తగిన ధనాన్ని సంపా దించారు. సోదరుడు విఠల్ భాయ్ పటేల్ కోరికపై తాను సంపాదించిన డబ్బుతో అతడిని బారిస్టర్ చదివించారు. అన్న తిరిగి వచ్చాక, మళ్లీ సంపాదించిన డబ్బుతో లండన్ వెళ్లి బారిస్టర్ పూర్తి చేశారు. తాను చదివిన విద్యాసం స్థలో ఉత్తమ విద్యార్థిగా 57 పౌనుల బహుమానాన్ని పొందారు. స్వదేశం వచ్చాక సూటు, బూటు, హ్యాటు ధరించి అహమ్మదాబాద్ లో గొప్ప క్రిమినల్ లాయర్‌గా పేరు గాంచారు. లో ఒకరోజు స్నేహితులతో కలిసి క్లబ్లో పేకాడుతున్న సమయంలో గాంధీజీ అక్కడికి వచ్చి, జాతీయ పాఠశాలను నెలకొల్పేందుకు సహకరించా లని కోరారు. అపుడు గాంధీజీ వైపు పటేల్ కన్నెత్తైనా చూడ లేదు. అయితే, అదే ఏడాది గాంధీజీ అధ్యక్షత వహించిన 'గుజరాత్ కాంగ్రెస్ సభకు పటేల్ కార్యదర్శిత్వం వహించాల్సి వచ్చింది. అపుడు మహాత్ముని ప్రభావంతో పటేల్ జీవితం దేశానికి అంకితమైంది. 1918లో కైరా జిల్లాలో కరవు కారణంగా పన్ను మినహా యింపుఇవ్వాలని రైతులు చేసిన విజ్ఞప్తిని బ్రిటిష్ ప్రభుత్వం పట్టించుకోలేదు. కైరా సత్యాగ్రహాన్ని పటేల్ విజయ వంతంగా పూర్తి చేయగా, తనకు సరైన అనుచరుడు, కార్యదీక్షాపరుడు లభించాడని గాంధీ ప్రశంసించారు. ఆ తర్వాత అహమ్మదాబాద్ మున్సిపల్ చైర్మన్ గా 1928లో బార్డోలీ సత్యాగ్రహ సారథిగా, 1931లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా, 1912లో క్విట్ ఇండియా ఉద్యమంలో పటేల్ చురుకైన పాత్ర నిర్వహించారు. దేశ విభజన సమయంలో, భారత రాజ్యాంగ నిర్మాణంలో సంస్థానాల విలీనంలో పటేల్ నాయకత్వ పటిమ ఉప యోగపడింది.



> గాంధీజీ సహచరుడిగా, జైలులో ఆయనకు సంరక్ష కు నిగా వ్యవహరించిన పటేల్ వాస్తవ దృక్పథంతో ఆలోచిస్తూ, అరుదైన వ్యక్తిత్వంతో దేశానికి సేవలందించారు. ఒకసారి కోర్టులో వాదిస్తున్న సమయంలో ఆయనకు టెలిగ్రాం రాగా, దానిని చదువుకుని కొద్ది సేపు కళ్లు మూసుకొని, ఏమీ కానట్లు తన వాదనను కొనసాగిం చారు. ఆ తర్వాత అందరికీ తెలిసింది ఆయన భార్య మరణించినట్లు టెలిగ్రాంలో వర్తమానం ఉందని. దేశ విభజన వేళ 'కుళ్లిన అవ యవాన్ని ఖండించి, మిగిలిన శరీరాన్ని కాపాడడమే మన కర్తవ్యం. దేశ విభజనకు ఒప్పుకోకుంటే స్వాతంత్ర్యం వచ్చే అవకాశమే ఉండదు.

గాంధీజీ సహచరుడిగా, జైలులో ఆయనకు సంరక్షకు నిగా వ్యవహరించిన పటేల్ వాస్తవ దృక్పథంతో ఆలో చిస్తూ, అరుదైన వ్యక్తిత్వంతో దేశానికి సేవలందించారు. ఒకసారి కోర్టులో వాదిస్తున్న సమయంలో ఆయనకు టెలిగ్రాం రాగా, దానిని చదువుకుని కొద్దిసేపు కళ్లు మూసుకొని, ఏమీ కానట్లు తన వాదనను కొనసాగిం చారు. ఆ తర్వాత అందరికీ తెలిసింది ఆయన భార్య మరణించినట్లు టెలిగ్రాంలో వర్తమానం ఉందని. దేశ విభజన వేళ 'కుళ్లిన అవ యవాన్ని ఖండించి, మిగిలిన శరీరాన్ని కాపాడడమే మన కర్తవ్యం. దేశ విభజనకు ఒప్పుకోకుంటే స్వాతంత్ర్యం వచ్చే అవకాశమే ఉండదు. మొత్తాన్ని కోల్పో వడం కంటే కొంత వదులుకోవడానికే నేను ఇష్టపడతాను' అని ఆయన చెప్పేవారు. బార్డోలి సత్యాగ్రహం సందర్భంగా 'తక్కువ మాట్లాడండి, ఎక్కువ సాధించండి, విప్లవం.. అని కేకలు వేయకండి, అలా కేకలు వేసే నాయకులకు కొదవ లేదు. క్రమశిక్షణా శీలురైన అనుచరులు లేనిదే పోరాటం విజయవంతం కాదు. మంచి సైనికులుగా తయారుకండి' అని పటేల్ పిలుపునిచ్చారు కాగా, జాతీయోద్యమ సమయాన పటేల్ నెహ్రూతో విభేదించారు. 1938 నాటి కాంగ్రెస్ సదస్సులో నెహ్రూ ప్రవచించిన సోషలి జాన్ని పటేల్ వ్యతిరేకించారు. సంస్థానాల విలీనంలో నెహ్రూ శాంతి కాముకతను కాదని, సైనిక చర్యలు చేపట్టి సర్దార్ విజయం సాధించారు. పాకిస్తాన్ కు 55 కోట్ల రూపా యలు ఇవ్వరాదని నెహ్రూతో వాదించారు. తొలి రాష్ట్రపతి ఎన్నికలలో నెహ్రూ రాజగోపాలా చారిని సమర్థించగా, పటేల్ రాజేంద్ర ప్రసాద్ ను ప్రతిపాదించి సఫలీకృతు లైనారు. భారత రాజ్యాంగం డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షునిగా అంబే ద్కర్‌ను నియమించడం లో పటేల్ కీలక పాత్ర పోషించారు. 1950లో కాంగ్రెస్ అధ్యక్షునిగా నెహ్రూ కృపలానీని సమర్థించగా, పటేల్ పురుషోత్తమ్ దాస్ టాండన్ ను గెలిపించారు. కేంద్ర హోం మంత్రిగా, ఉప ప్రధానిగా 1947 నుండి 1950 డిసెంబర్ 15న మరణించే వరకు పదవిలో ఉన్నారు. పటేల్ సేవలకు గుర్తింపుగా 1991లో 'భారతరత్న' పురస్కారం ప్రకటించింది.

రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ జర్నలిస్ట్

సహనం కోల్పోతున్న బాల్యం

అమ్మ ప్రేమగా మందలిస్తే ఆగ్రహం. నాన్న మంచి మాట చెబితే ఎదురుతిరగడం. అడిగిన వస్తువు కొనివ్వకపోతే అలక. సెల్‌ఫోన్ తీసుకుంటే ఇంట్లో రచ్చ. చిన్నపాటి మందలింపునే అవమానంగా భావించడం! కొన్ని కుటుంబాల్లో కనిపిస్తున్న ఇటువంటి పరిస్థితులు బాలల భావోద్వేగ వికాసంపై ఆందోళన కలిగిస్తున్నాయి. పిల్లల కళ్లలో ఆనందాన్ని చూడాలని జీవితమంతా శ్రమించే తల్లిదండ్రులు, చివరకు వారి ఆవేశానికి కన్నీళ్లు పెట్టుకోవాల్సి రావడం బాధాకరం. ప్రేమానురాగాలతో వికసించాల్సిన బాల్యంలో అసహనం ఎందుకు చోటుచేసుకుంటోంది?
పిల్లల మనస్తత్వాన్ని తీర్చిదిద్దడంలో కుటుంబ వాతావరణం కీలకపాత్ర పోషిస్తుంది. ఒకప్పుడు పిల్లలు పెద్దలతో గడిపేవారు. కథలు వినేవారు. ఆటల్లో గెలుపోటములు తెలుసుకునేవారు. ఇప్పుడు అనేక కుటుంబాల్లో ఆ స్థానాన్ని డిజిటల్ పరికరాలు ఆక్రమిస్తున్నాయి. ఒక్క స్పర్శతో వినోదం అందించే సాంకేతికత పిల్లల్లో తక్షణ సంతృప్తికి అలవాటు చేయవచ్చు. కానీ జీవితంలో ప్రతి కోరిక వెంటనే నెరవేరదు. ప్రతి ప్రయత్నం విజయవంతం కాదు. ఎదురుచూడటం, నిరాశను భరించడం, పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరించడం కూడా నేర్చుకోవాలి.పిల్లలు కోపపడటం సహజమే. అయితే కోపంలో ఇతరులను గాయపరచడం సహజమని భావించకూడదు. ఆవేశంలో పలికిన ఒక్క మాట తల్లిదండ్రుల హృదయాలను ఎంతగా బాధిస్తుందో వారికి తెలియజేయాలి. అదే సమయంలో పిల్లల అసహనానికి కారణాలను పెద్దలు అర్థం చేసుకోవాలి. చదువుల ఒత్తిడి, తోటి పిల్లలతో పోలికలు, ఒంటరితనం, తమ మాటను ఎవరూ వినడం లేదనే భావన కూడా ఆవేశానికి కారణం కావచ్చు. రోజంతా ఉద్యోగ బాధ్యతలతో అలసిపోయి ఇంటికొచ్చిన తండ్రికి బిడ్డతో మాట్లాడే ఓపిక లేకపోతే, ఇంటిపనులతో సతమతమయ్యే తల్లి పిల్లల మనసులోని బాధను గుర్తించలేకపోతే, వారి మధ్య అనుబంధం క్రమంగా బలహీనపడుతుంది. పిల్లలకు ఖరీదైన బహుమతులు అందించడం కన్నా ప్రతిరోజూ కొంత సమయం కేటాయించి ఆప్యాయంగా మాట్లాడటం ఎంతో విలువైనది.
పాఠశాలలు కూడా మార్కులు, ర్యాంకులకే పరిమితం కాకూడదు. సహనం, సహానుభూతి, కృతజ్ఞత, భావోద్వేగ నియంత్రణను నేర్పించాలి. ఆటల్లో ఓటమిని అంగీకరించడం, స్నేహితులతో విభేదాలను పరిష్కరించుకోవడం, తప్పును ఒప్పుకుని క్షమాపణ చెప్పడం అలవర్చాలి. పిల్లలను ఇతరులతో పోల్చకుండా వారి ప్రత్యేకతను గుర్తించి ప్రోత్సహించాలి.'మాతృదేవో భవ, పితృదేవో భవ' అనే భారతీయ సంస్కృతి సందేశం తల్లిదండ్రుల పట్ల గౌరవాన్ని గుర్తుచేస్తుంది. అయితే గౌరవం భయంతో ఏర్పడేది కాదు. ప్రేమతో, పరస్పర విశ్వాసంతో పెంపొందేది. పెద్దలు కోపాన్ని అదుపుచేసుకోకుండా పిల్లలకు సహనం బోధిస్తే ఫలితం ఉండదు. పిల్లలు మనం చెప్పేది మాత్రమే కాదు, మనం చేసేది కూడా నేర్చుకుంటారు.

అన్నింటికంటే ముఖ్యంగా పిల్లలకు నిరాశను ఎదుర్కొనే ధైర్యాన్ని అందించాలి. కోరిక తీరకపోతే జీవితం ఆగిపోదని, ఓటమి ఎదురైతే విలువ తగ్గిపోదని, తప్పు చేస్తే సరిదిద్దుకునే అవకాశం ఉంటుందని నమ్మకం కల్పించాలి. ప్రేమతో కూడిన క్రమశిక్షణ పిల్లల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతుంది.

> పిల్లల మనస్తత్వాన్ని తీర్చిదిద్దడంలో కుటుంబ వాతావరణం కీలకపాత్ర పోషిస్తుంది. ఒకప్పుడు పిల్లలు పెద్దలతో గడిపేవారు. కథలు వినేవారు. ఆటల్లో గెలుపోటములు తెలుసుకునేవారు. ఇప్పుడు అనేక కుటుంబాల్లో ఆ స్థానాన్ని డిజిటల్ పరికరాలు ఆక్రమిస్తున్నాయి.

పిల్లల చేతుల్లో అత్యాధునిక పరికరాలు ఉండటం అభివృద్ధికి నిదర్శనం కావచ్చు. కానీ వారి హృదయాల్లో ప్రేమ, మాటల్లో మర్యాద, ప్రవర్తనలో సహనం లేకపోతే ఆ అభివృద్ధి అసంపూర్ణమే.నేడు తల్లిదండ్రుల మాట వినడానికి ఒక్క క్షణం ఆగలేని పిల్లలు, రేపు జీవితంలో ఎదురయ్యే కష్టాలను ఎలా ఎదుర్కొంటారు? ఈ ప్రశ్నకు సమాధానం వెతకాల్సింది కుటుంబాల్లోనే.పిల్లల కోసం ఆస్తులు కూడబెట్టడం కన్నా వారి మనసుల్లో మంచి విలువలను నాటడం గొప్ప బాధ్యత. ఎందుకంటే సంపద జీవితానికి సౌకర్యాన్నిస్తుంది. సంస్కారం జీవితానికి సార్థకత నిస్తుంది. సహనం నేర్చుకున్న బాల్యమే సంతోషకరమైన కుటుంబాలకు, సౌహార్దపూర్వక సమాజానికి పునాది!

సి.హెచ్.ప్రతాప్
77938 00743

జాతీయం-అంతర్జాతీయం

బహిష్కృత జేడీయూ ఎమ్మెల్యేకు షాక్.
బెయిల్ రద్దు చేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ :
మాజీ ఆర్‌జెడి నేత, జన సూరజ్ మద్దతుదారుడు దులార్ చంద్ యాదవ్ హత్యకేసులో బహిష్కృత జెడి(యు) ఎమ్మెల్యే అనంత్‌సింగ్‌కు జారీ అయిన బెయిల్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఆయనను డిసెంబర్ 1లోగా అధికారుల ఎదుట లొంగిపోవాలని జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ ప్రసన్న బి. వరాలేలతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఆదేశించింది. ఈ కేసు దర్యాప్తును నాలుగు నెలల్లోగా పూర్తి చేయాలని బీహార్ పోలీసులను ఆదేశించింది. తదుపరి విచారణ నిమిత్తం కేసును నాలుగు నెలలకు వాయిదా వేసింది. నిందితుడు అనంత్‌సింగ్‌కు మార్చి 19న పాట్నా హైకోర్టు బెయిల్ మంజూరు చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులను మృతుని కుటుంబసభ్యుడు నీరజ్ కుమార్ సవాలు చేశారు. సింగ్‌కు బెయిల్ మంజూరు చేసే సమయంలో అతని నేర చరిత్ర, పలు క్రిమినల్ కేసుల్లో అతని ప్రమేయం వంటి అంశాలను తగినంతగా పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. అనంత్‌సింగ్ నేర చరిత్రపై పిటిషనర్ తరపు న్యాయవాది ఆందోళన వ్యక్తం చేయడంతో, బెయిల్ ఉత్తర్వును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు గతంలో నోటీసు జారీ చేసిన సంగతి తెలిసిందే.

కేసు వివరాలు

ఈ కేసు అక్టోబర్ 30, 2025న బీహార్ అసెంబ్లీఎన్నికల ప్రచార సమయంలో మోకామాలో దులార్ చంద్ యాదవ్ హత్యకు సంబంధించినది. మాజీ ఆర్‌జెడి నేత దులార్ యాదవ్, 'జన్ సూరాజ్ పార్టీ' అభ్యర్థి పియూష్ ప్రియదర్శికి మద్దతు ఇస్తుండగా, ప్రత్యర్థి అభ్యర్థుల మద్దతుదారుల మధ్య హింస చెలరేగింది. ఘర్షణ సమయంలో దులార్ యాదవ్‌ను ఒక ఎస్‌యువి ఢీకొట్టినట్లు సమాచారం. అయితే అతనిపై మొదట కాల్పులు జరిపి, తర్వాత వాహనంతో ఢీకొట్టారని మృతుని కుటుంబసభ్యులు వాదించారు. బలమైన వస్తువు గుండె, ఊపిరితిత్తులకు తగలడంతో అతను మృతిచెందినట్లు పోస్ట్‌మార్టమ్ నివేదిక సైతం నిర్ధారించింది. ఈ కేసులో అనంత్‌సింగ్‌ను ప్రధాన నిందితుడిగా పేర్కొంటూ, 2025 నవంబర్ 1న అరెస్టు చేశారు. జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నప్పటికీ, ఆయన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి మొకామా స్థానం నుంచి గెలుపొందారు. ఈ ఏడాది మార్చిలో పాట్నా హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేయడంతో జైలు నుంచి విడుదలయ్యారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై జెడి(యు) అక్టోబర్ 24న అనంత్‌సింగ్, అతని భార్య, మాజీ ఎమ్మెల్యే నీలం దేవిలను ఆరేళ్లపాటు బహిష్కరించింది. ఇటీవల జరిగిన బీహార్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనంత సింగ్ తమ ఆదేశాలను ధిక్కరించి, తమ అభ్యర్థికి వ్యతిరేకంగా ప్రచారం చేశారని పార్టీ వెల్లడించింది. రాజ్యాంగంలోని ఫిరాయింపుల నిరోధక నిబంధనల కింద అతని అసెంబ్లీ సభ్యత్వంపై కూడా చర్యలు తీసుకోవాలని కోరింది.

ఇరాన్‌పై మరోసారి దాడులకు అమెరికా సిద్ధం..
ట్రంప్‌కు సైనికాధికారుల కీలక బ్రీఫింగ్

వాషింగ్టన్ :
అమెరికాలో మధ్యంతర ఎన్నికల తర్వాత ఇరాన్‌పై మరోసారి దాడులు చేయడానికి ఇజ్రాయెల్‌తో కలిసి ట్రంప్ ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. టెహ్రాన్‌పై దాడులు ఎలా చేయబోతున్నాం?.. ఏ ప్రాంతాల్లో సైనికులు, యుద్ధ విమానాలను మోహరించాలనేదానిపై అమెరికా ఉన్నత సైనికాధికారులు ట్రంప్‌నకు బ్రీఫింగ్ ఇచ్చారు. వైట్‌హౌస్‌లో రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్, జాయింట్ చీఫ్స్ ఛైర్మన్ జనరల్ డాన్ కెయిన్‌లతో పాటు.. పశ్చిమాసియాలోని అమెరికా ఉన్నత కమాండర్ అడ్మిరల్ బ్రాడ్ కూపర్‌తో ట్రంప్ సమావేశమయ్యారు. దాడుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని.. సైనిక బలగాలను సిద్ధంగా ఉంచుకోవాలని గల్ఫ్ దేశాలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. ఈ మేరకు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

మరోసారి జరపనున్న దాడుల్లో ఇరాన్ మౌలిక సదుపాయాలు, పీకాక్స్ పర్వతం సహా పలు అణు స్థావరాలను లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దాడుల ప్లాన్‌ను ట్రంప్ ఆమోదించిన వెంటనే సైనిక చర్య అమల్లోకి రానుంది. ఈ ప్రణాళిక గురించి ఇటీవల డెమోక్రటిక్ సెనేటర్ క్రిస్ మర్ఫీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ.. ఇరాన్‌పై మరోసారి విరుచుకుపడడానికి ట్రంప్ యంత్రాంగం సిద్ధమయ్యిందన్నారు. అందుకోసం చేసిన యుద్ధ ప్రణాళికల గురించి తమలో కొంతమందికి వివరించారని తెలిపారు. అయితే ఆ ప్రణాళికలతో ఎటువంటి లక్ష్యాలు సాధించలేమని.. ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం ఉందని క్రిస్ మర్ఫీ హెచ్చరించారు.న్యూక్లియర్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం..

సౌత్ కరోలినాలో ఎమర్జెన్సీ ప్రకటన

తమను లొంగదీసుకోవాలని చూస్తే..

తమతో ఒప్పందానికి అంగీకరించకపోతే ఇరాన్‌పై సైనిక చర్య చేపడతామని ఇటీవల ట్రంప్ చేసిన హెచ్చరికలపై ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ గాలిబఫ్ తీవ్ర విమర్శలు చేశారు. నయానో భయానో తమను లొంగదీసుకోవాలని చూసినా అగ్రరాజ్యానికి ఎటువంటి లాభం ఉండబోదన్నారు. శాంతి చర్చల్లో పురోగతి రావాలంటే తాము

పెట్టిన ఏడు షరతులకు అమెరికా అంగీకరించి తీరాల్సిందేనని స్పష్టం చేశారు.

సీమైన్లను ఢీకొన్న నాలుగు ట్యాంకర్లు

హర్మూజ్ లో ప్రయాణిస్తున్న నాలుగు చమురు ట్యాంకర్లు సీమైన్లను ఢీకొన్నట్లు ఐఆర్‌జీసీ ప్రకటించింది. నిబంధనలు ఉల్లంఘించిన నౌకలకు ఈ పరిస్థితే ఎదురవుతుందని హెచ్చరించింది. అయితే ఈ నౌకలు ఏ దేశాలకు చెందినవి?, ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్తున్నాయనే వివరాలు మాత్రం తెలియరాలేదు.

భూటాన్‌లో హిమానీనద సరస్సు బద్దలు
.. భారత్‌లోని పలు రాష్ట్రాలకు వరద ముప్పు, హై అలర్ట్

నేపాల్
మెరుపు వరదలు మరవకముందే.. భూటాన్‌లో హిమానీనదం విస్ఫోటం చెందింది. వాయవ్య భూటాన్‌లోని గాసా జిల్లాలోని షింటాపు సరస్సు ఉప్పొంగింది. దాంతో భారీ వరద సంభవించింది. భారత్‌లో ముందస్తు హెచ్చరికలు జారీ అయ్యాయి. పశ్చిమ బెంగాల్, అస్సాంలోని పలు ప్రాంతాల్లో మెరుపు వరదలు రావొచ్చన్న అంచనాలతో ఆ రాష్ట్రాలను హైఅలర్ట్‌లో ఉంచారు.ఇక, గాసా జిల్లాలోని మోచు నది పరివాహక ప్రాంతంలో ఉన్న వేడినీటి బుగ్గ గాసా త్సాచు వద్ద ఉన్న అన్ని సౌకర్యాలు కొట్టుకుపోయాయి. ముందుగానే అక్కడ ప్రజలను ఖాళీ చేయించడంతో ప్రాణ నష్టం తప్పింది. ప్రస్తుతం వరదనీరు దిగువ ప్రాంతాలవైపు ప్రవహిస్తోంది. శ్రీగాంగ్ ప్రాంతాన్ని దాటింది. దాంతో అస్సాంలోని ధుబ్రి, పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్‌లోని కొండ ప్రాంతాలు, అలాగే అలీపుర్‌దువార్, జల్‌పాయిగురి జిల్లాలకు వరద ముప్పు పొంచి ఉంది ఇప్పటికే ఈ రాష్ట్రాలను భూటాన్ అప్రమత్తం చేసింది.

భారత్‌పై ఎల్‌నినో ప్రభావం ఇంకా కనిపించలేదు: ఐఎంఎఫ్

సకోశ్ నది పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రజలకు పశ్చిమ బెంగాల్ (West Bengal)లోని కూచ్‌బెహార్ స్థానిక యంత్రాంగం అలర్ట్ చేసింది. హిమాలయాల్లో 17 ప్రమాదకర హిమానీనద సరస్సుల్లో షింటాపు కూడా ఒకటి. మోచు నది ప్రారంభమయ్యే చోటే ఈ సరస్సు ఉంది. 2021లో మోచు నది తన ప్రవాహ మార్గాన్ని మార్చుకోవడంతో గాసా త్సాచు వేడినీటి బుగ్గ వద్ద ఏర్పాటు చేసిన సౌకర్యాలన్నీ కొట్టుకుపోయాయి.

హిమానీనద సరస్సు విస్ఫోటం చెందడం వల్ల సంభవించే వరదను గ్లేషియల్ లేక్ అవుట్‌బరస్ట్ ఫ్లడ్) గా పిలుస్తారు. పర్వత ప్రాంతాల్లో హిమానీ నదాలు కరగడం వల్ల సరస్సు గట్లు ఒక్కసారిగా బద్దలై దిగువప్రాంతాలకు నీరు ఉధృతంగా ప్రవహిస్తుంటుంది. దీంతో దిగువ ప్రాంతాల్లో వినాశకరమైన వరదలు సంభవిస్తుంటాయి.

ఆ పరిస్థితికి ముగింపు పలకాలి : ఖమేనీ

టెహ్రాన్ :
పశ్చిమాసియాలో నెలకొన్న అనిశ్చితి, ఉద్రిక్తతలకు కారణమవుతున్న 'యుద్ధం లేదు.. శాంతి లేదు' అనే పరిస్థితికి ముగింపు పలకాలని ఇరాన్ సర్వోన్నత నాయకుడు అయతొల్లా సయ్యద్ మొజ్తబా ఖమేనీ పిలుపునిచ్చారు. ఆయన ఆదేశాలను అమలు చేసేందుకు ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ తెలిపారు. బుధవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ప్రాంతీయ పరిస్థితులు, జాతీయ సంసిద్ధత, శత్రువుల బెదిరింపులను ఎదుర్కొనే వ్యూహాలపై చర్చించారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు మంత్రులు, ఉన్నతాధికారులు నిరంతరం సిద్ధంగా ఉండాలని పెజెష్కియన్ సూచించారు. ఉత్పాదకతను పెంచడంతోపాటు జాతీయ సామర్థ్యాలను బలోపేతం చేయాలని కోరారు. ఆంక్షలు, బెదిరింపులు, బాహ్య ఒత్తిళ్లను తట్టుకునే సమర్థతను పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. ఇరాన్ ప్రజల సంకల్పాన్ని దెబ్బతీసి, దేశాన్ని లొంగదీసుకోవచ్చని శత్రువులు భావించరాదని స్పష్టం చేశారు. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి ప్రాంతీయ దౌత్య పరిణామాలపై మంత్రివర్గానికి నివేదిక సమర్పించారు. ఖతార్ ప్రతినిధి బృందం, పాకిస్తాన్ సైన్యాధిపతి పర్యటనల సందర్భంగా జరిగిన చర్చల వివరాలను వెల్లడించారు.

శాంతి చర్చలను పునఃప్రారంభించే ప్రయత్నాల్లో భాగంగా అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇరాన్ సీనియర్ నేత మొహ్సెన్ రెజాయీకి లేఖ పంపినట్లు అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాల మేరకు ఈ లేఖ పంపినట్లు సంబంధిత వర్గాలను ఉటంకించింది. ఇరు దేశాల మధ్య చర్చలకు ఒక మార్గాన్ని అన్వేషించడమే ఈ ప్రయత్నం ఉద్దేశమని పేర్కొంది. అయితే, టెహ్రాన్ తన వైఖరిని మార్చుకున్నట్లు ఆ కథనం తెలిపింది.

న్యాయమూర్తులపై లక్ష్యంగా నిరసనలు వద్దు

- **కీలక ఆదేశాలు జారీ చేసిన మద్రాస్ హైకోర్టు**

చెన్నై :
జడ్జిలను బెదిరించే, వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకునే బహిరంగ సభలకు లేదా ప్రదర్శనలకు అనుమతి ఇవ్వవద్దని మద్రాస్ హైకోర్టు శుక్రవారం ఆదేశించింది. ఒకవేళ అనుమతి పొందిన సభ జడ్జీలపై వ్యక్తిగత దాడులకు పాల్పడితే తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చీఫ్ జస్టిస్ సుశ్రుత్ అరవింద్ ధర్మాధికారి, జస్టిస్ జి. అరుల్ మురుగన్‌లతో కూడిన మొదటి డివిజన్ బెంచ్ తమిళనాడు పోలీసులను ఆదేశించింది. న్యాయపరమైన అంశాలకు సంబంధించి బహిరంగ సమావేశాలు, ప్రదర్శనలు, నిరసనలకు అనుమతి కోరుతూ వచ్చే అన్ని దరఖాస్తులను, బిఎన్‌ఎస్‌ఎస్, స్థానిక పోలీస్ చట్టం కింద తమకు లభించిన అధికారాలను ఉపయోగించి, ప్రతి సందర్భాన్ని ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుంటూ రాష్ట్ర పోలీసులు, జిల్లా యంత్రాంగం నిరంతరం సమీక్షించాలని ధర్మాసనం ఆదేశించింది. జడ్జిని వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకునే, బెదిరింపులకు దిగే ఏ బహిరంగ సభకు, ప్రదర్శనకు అనుమతి ఇవ్వరాదని పేర్కొంది. అనుమతి పొందిన సభ వ్యక్తిగత దాడిగా మారితే, సంబంధిత అధికారులు వెంటనే ఆ కార్యక్రమాన్ని నిలిపివేసి, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

న్యాయవ్యవస్థను కించపరిచే వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ చెన్నైకి చెందిన ఆర్. కార్తికేయన్ ఈ పిల్‌ను దాఖలు చేశారు. మతం మార్చుకున్న ముస్లింలకు రిజర్వేషన్లకు అర్హత లేదని జస్టిస్ జి.ఆర్. స్వామినాథన్ నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు ఇచ్చిన అనంతరం, తమిళనాడు తౌహీద్ జమాత్, తమిళనాడు ముస్లిం మున్నేట్ర కజగం చేపట్టిన నిరసనలను పిల్ ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చింది. న్యాయవ్యవస్థ అధికారాన్ని కించపరిచే, భయపెట్టే లేదా బలహీనపరిచే వ్యవస్థీకృత ప్రచారాలు, బహిరంగ సభలు, ఊరేగింపులు, ప్రదర్శనలు, ప్రసంగాలు, సోషల్ మీడియా ప్రచురణలు, ఇతర కార్యకలాపాలపై సమర్థవంతమైన నివారణ, శిక్షా చర్యలు తీసుకోవాలని కేంద్ర హోం శాఖకు, అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి, పోలీస్ డైరెక్టర్ జనరల్‌కు ఆదేశాలు జారీ చేయాలని పిటిషనర్లు కోరారు.

రాహుల్ నుంచి స్పందన కరువు
.. కాంగ్రెస్ ర్యాలీ వాయిదా వేయాలంటూ సోనియా గాంధీకి వ్యాపార సంఘాల లేఖ

ఢిల్లీ :
సీఈసీ రాజీనామా చేయాలనే డిమాండుతో నవంబర్ 1న మెగా ర్యాలీకి కాంగ్రెస్ పిలుపునిచ్చింది. పండగ వేళ ఈ ఆందోళన కారణంగా తాము నష్టపోతామని, ర్యాలీ ని వాయిదా వేసుకోవాలని దేశ రాజధానిలోని వ్యాపార సంఘాలు రాహుల్ గాంధీని పలుమార్లు అభ్యర్థించాయి. ఆయన నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో.. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీకి 'ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ' లేఖ రాసింది. తమ వ్యాపారాలకు ఎంతో కీలకమైన దీపావళి పండగకు ముందు ర్యాలీలు నిర్వహించడం వల్ల దిల్లీలోని అనేక ప్రధాన మార్కెట్లలో వాణిజ్య కార్యకలాపాలకు అంతరాయం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. వ్యాపారంపైనే ఆధారపడుతున్న కుటుంబాల గురించి ఆలోచించి, కాంగ్రెస్ ర్యాలీని నవంబర్ 10 లేదా 11వ తేదీలకు వాయిదా వేయాలని సోనియా (Sonia Gandhi)కు సీటీఐ విజ్ఞప్తి చేసింది. లేదంటే వాణిజ్య ప్రాంతాలకు దూరంగా నిరసన ప్రదేశాన్ని మార్చాలని లేఖలో కోరింది. 'మేము రాజకీయ ప్రదర్శనను వ్యతిరేకించట్లేదు. దానివల్ల పండగ సీజన్‌లో వ్యాపారాలు, జీవనోపాధిపై పడే ప్రభావంపైనే ఆందోళన వ్యక్తం చేస్తున్నాం. ఈ ర్యాలీ వల్ల ఇరుకైన దిల్లీ వీధుల్లోకి లక్షలమంది నిరసనకారులు, 20వేల వాహనాలు వచ్చే అవకాశం ఉంది. దీంతో ఆ చుట్టుపక్కల ఉన్న వాణిజ్య ప్రాంతాలలో దాదాపు రూ.12వేల కోట్ల విలువైన వ్యాపారం ప్రభావితం అవుతుంది' అని సీటీఐ ఛైర్మన్ బ్రిజేశ్ గోయల్ లేఖలో తెలిపారు.

టపాసులు వద్దు..

ప్రచారానికి కోహ్లీని రంగంలోకి దించండి: సుప్రీంకోర్టు

హైదరాబాద్ : దీపావళి నేపథ్యంలో ఢిల్లీఎన్‌సీఆర్‌లో టపాసుల విక్రయాలు, వినియోగంపై కొనసాగుతున్న ఆంక్షలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సంపూర్ణ నిషేధం కంటే నిబంధనలను కఠినంగా అమలు చేయడంపై దృష్టి పెట్టాలని సూచించింది. ఆంక్షలను కొనసాగించాలా? సడలించాలా? అనే అంశంపై తీర్పును రిజర్వ్ చేసింది. గురువారం జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ ప్రసన్న బి. వరాలేలతో కూడిన ధర్మాసనం పిటిషన్లను విచారించింది. కాలుష్య నియంత్రణకు ఏటా ఆదేశాలు జారీ చేస్తున్నా క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని అసంతృప్తి వ్యక్తం చేసింది.గాలి కాలుష్యంపై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో అవగాహన కల్పించేందుకు క్రికెటర్ విరాట్ కోహ్లీ వంటి ప్రముఖులతో ప్రచారం నిర్వహించాలని సూచించింది. టపాసుల వల్ల విడుదలయ్యే పీఎం 2.5 రేణువులు, విష వాయువులు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని పిటిషనర్ల తరపు న్యాయవాది కోర్టుకు వివరించారు. గ్రీన్ క్రాకర్స్ సైతం పూర్తిగా కాలుష్యరహితం కాదని తెలిపారు. మరోవైపు సంపూర్ణ నిషేధంతో అక్రమ విక్రయాలు పెరిగే ప్రమాదం ఉందని తయారీదారులు వాదించారు. కాలుష్య నియంత్రణ చర్యల అమలుపై ఢిల్లీ ప్రభుత్వం, సీఏక్యూఎంను ధర్మాసనం ప్రశ్నించింది.

షోపియాన్‌లో ఉగ్రవాద నిధుల ముఠా గుట్టురట్టు

శ్రీనగర్ :
జమ్మూ కాశ్మీర్‌లోని షోపియాన్ జిల్లాలో ఉగ్రవాద కార్యకలాపాలకు నిధులు సమకూరుస్తున్నట్లు అనుమానిస్తున్న నెట్‌వర్క్‌ను గుర్తించినట్లు పోలీసులు శుక్రవారం తెలిపారు. ఈ కేసులో 10 మంది సహచరులను అరెస్టు చేశామని అన్నారు. వివిధ ఆన్‌లైన్ చెల్లింపు వేదికల ద్వారా జరిగిన అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలపై దర్యాప్తు చేపట్టి,

డబ్బు లావాదేవీల జాడలను గుర్తించినట్లు తెలిపారు. జైళ్లలో ఉన్న ఉగ్రవాదులు, వారి సహచరులతో సంబంధాలున్న వ్యక్తుల నెట్‌వర్క్ ఈ దర్యాప్తులో బయటపడిందని పేర్కొన్నారు.

హైవేపై డ్రైవర్ల ఆకలి కేకలు

హైదరాబాద్ : శ్రీకాకుళం జిల్లాలో బహుదా నది వరద ఉధృతి కారణంగా హౌరాచెన్నై జాతీయ రహదారిపై రాకపోకలు స్తంభించాయి. వరద నీరు హైవేపైకి చేరడంతో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా అధికారులు సుమారు 150 కిలోమీటర్ల పరిధిలో వాహనాలను నిలిపివేశారు. దీంతో రెండు రోజులుగా వేలాది వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ముఖ్యంగా లారీ డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

గత 48 గంటలుగా కనీసం తినడానికి తిండి, తాగడానికి మంచినీరు కూడా అందుబాటులో లేదని లారీ డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారిపైనే చిక్కుకుపోవడంతో కనీస మౌలిక సదుపాయాలు లేక

నానా అవస్థలు పడుతున్నామని వాపోతున్నారు. తమ కష్టాలను పట్టించుకునే వారు కూడా కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు, టోల్‌గేట్ సమీపంలో వాహనదారులు నిరసనకు దిగడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వరద ఉధృతి తగ్గే వరకు వాహనాల రాకపోకలను నిలిపివేయడం తప్పనిసరైనప్పటికీ, రోజుల తరబడి రహదారిపై చిక్కుకున్న డ్రైవర్లకు కనీసం ఆహారం, మంచినీరు అందించడంలో అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. ప్రాణ రక్షణ కోసం ట్రాఫిక్ నిలిపివేయడం ఎంత ముఖ్యమో, ఇబ్బందుల్లో చిక్కుకున్న ప్రయాణికులు, డ్రైవర్లకు కనీస సౌకర్యాలు కల్పించడం కూడా అంతే అవసరమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బాధితులకు ఆహారం, మంచినీరు అందించడంతో పాటు వాహనాల రాకపోకల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఇజ్రాయెల్ ఎన్నికల్లో నెతన్యాహుకు బిగ్ షాక్

జెరూసలేం: ఇజ్రాయెల్ పార్లమెంటరీ ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠకు తెరలేపాయి. అక్టోబర్ 27న జరిగిన ఎన్నికల ఓట్ల లెక్కింపు పూర్తికాగా, ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు నేతృత్వంలోని అధికార కూటమికి స్పష్టమైన మెజారిటీ దక్కలేదు.మొత్తం 120 స్థానాలున్న ఇజ్రాయెల్ పార్లమెంట్ (క్నెసెట్)లో ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 61 స్థానాలకు నెతన్యాహు కూటమి దూరంగా నిలిచింది. దీంతో తదుపరి ప్రభుత్వం ఎవరిదనే అంశంపై రాజకీయ వర్గాల్లో చర్చలు మొదలయ్యాయి.

ఎన్నికల తుది ఓట్ల లేకింపు ప్రకారం నెతన్యాహు నేతృత్వంలోని కూటమి 53 స్థానాలను గెలుచుకుంది. ప్రతిపక్ష కూటమికి 48 స్థానాలు లభించగా, అరబ్ పార్టీలకు మొత్తం 19 స్థానాలు దక్కాయి. నెతన్యాహుకు చెందిన లికుడ్ పార్టీ 27 స్థానాలతో అతిపెద్ద పార్టీగా అవతరించింది. గాడి ఐసెన్‌కోట్ నేతృత్వంలోని యషార్ పార్టీ 21 స్థానాలు సాధించగా, నఫ్తాలి బెన్నెట్‌కు చెందిన బి'యాచాద్ పార్టీ 12 స్థానాలు గెలుచుకుంది. జాయింట్ లిస్ట్ 11 స్థానాలు దక్కించుకుంది.ఇతర పార్టీల విషయానికి వస్తే.. డెమోక్రాట్స్, రా'అమ్ పార్టీలు చెరో 8 స్థానాలు గెలుచుకున్నాయి. యునైటెడ్ తోరా జుడాయిజం, యిస్రాయెల్ బీటెను, ఓట్జ్మా యెహుదిత్ పార్టీలు చెరో 7 స్థానాలు సాధించాయి. షాస్, రిలిజియస్ జియోనిజం పార్టీలు చెరో 6 స్థానాలతో సరిపెట్టుకున్నాయి. ప్రత్యేక బ్యాలెట్లుగా పరిగణించే డబుల్ ఎన్వలప్ ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత ఈ తుది సీట్ల కేటాయింపులు వెలువడ్డాయి.మరోవైపు ఎన్నికల ఫలితాలపై వివాదం రాజుకుంది. అరబ్ నేతృత్వంలోని పార్టీలు ఓట్ల కొనుగోలు, అక్రమ ఓటర్ల సమీకరణకు పాల్పడ్డాయని నెతన్యాహు పార్టీ లికుడ్ ఆరోపించింది. విదేశీ నిధుల సహాయంతో అరబ్ ఓటర్ల ఓటింగ్ శాతాన్ని ప్రభావితం చేశారనే అనుమానాలు కూడా వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంలో ఖతార్, టర్కీ ప్రమేయం ఉందనే ఆరోపణలు తెరపైకి వచ్చాయి. అయితే ఈ ఆరోపణలకు ఇప్పటివరకు నిర్ధారణ కాలేదు. ఖతార్ సైతం తమపై వచ్చిన ఆరోపణలను ఖండించింది.

అమెరికాలో ఆర్‌ఎస్‌ఎస్ నమోదు

న్యూఢిల్లీ: సాంస్కృతిక సంస్థగా ప్రచారం చేసుకుంటున్న రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) భారత్‌లో ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా శతాబ్దకాలంగా కార్యకలాపాలను సాగిస్తోంది. ఆర్‌ఎస్‌ఎస్ రాజ్యాంగ దిక్కరణపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్న తరుణంలో ఆ సంస్థ అమెరికాలో 'ఆర్‌ఎస్‌ఎస్ ఫ్రెండ్స్' పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకోవడం చర్చనీయాంశమైంది. ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అమెరికా వెళ్లిన రెండు రోజుల్లోనే ఈ సంస్థ అమెరికా న్యాయ శాఖ వద్ద నమోదైనట్లు, విదేశీ ఏజెంట్ల నమోదు చట్టం (ఫారా) కింద దాఖలైన పత్రాల్లో వెల్లడైంది.ఈ పత్రాల ప్రకారం, ఢిల్లీ కేంద్రంగా ఉన్న ఆర్‌ఎస్‌ఎస్‌ను ఈ సంస్థ తన 'ప్రధాన విదేశీ సంస్థ'గా పేర్కొంది. జార్జియా రాష్ట్రం పీచ్‌ట్రీ కార్నర్స్ చిరునామాను రిజిస్ట్రెంట్‌గా ఇచ్చింది. సమాచార, విద్యా, ప్రజా సంబంధాలు,

సమాజ భాగస్వామ్య కార్యక్రమాలే తమ ప్రధాన పని అని తెలిపింది. జర్నలిస్టులు, పరిశోధకులు, పౌర సమాజ సంస్థలతో పాటు అవసరమైతే ప్రభుత్వ సంస్థలు, అధికారులతోనూ సంప్రదింపులు జరుపుతామని పేర్కొంది. ఆర్‌ఎస్‌ఎస్‌కు సంబంధించిన విషయాలను వెల్లడించడం, దాని కోసం లాబీయింగ్ జరుపుతామని స్పష్టం చేసింది. అయితే, తమ కార్యకలాపాల్లో రాజకీయ కార్యకలాపాలు ఉంటాయా అన్న ప్రశ్నకు 'కాదు' అని సమాధానమిచ్చింది. ఆర్‌ఎస్‌ఎస్‌ను హిందూ సాంస్కృతిక, సామాజిక సేవ, విద్యా కార్యకలాపాల్లో నిమగ్నమైన స్వచ్ఛంద సంఘంగా చెప్పుకొచ్చింది. ఈ పత్రాలపై రాజేంద్ర సోనారికర్, జయంత్ పంత్ సంతకాలు చేశారు.ఆర్‌ఎస్‌ఎస్ భారత్‌లో నమోదుకు నిరాకరిస్తూనే, తన అనుబంధ సంస్థల్లో చాలావాటిని వివిధ దేశాల్లో నమోదు చేయించిందని 'ది వైర్' నివేధించింది. అయితే ఆర్‌ఎస్‌ఎస్, దాని అనుబంధ సంస్థలు ప్రపంచవ్యాప్తంగా శాఖలను ఏర్పరుచుకుని శతాబ్దకాలంగా కార్యక్రమాలను, వేల కోట్ల రూపాయల లావాదేవీలను నిర్వహిస్తుంది. కానీ ప్రభుత్వానికి ఒక్క రూపాయి కూడా పన్ను చెల్లించలేదని పలువురు చెబుతున్నారు. అలాగే, రాజ్యాంగాన్ని ధిక్కరిస్తూ భారత్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోలేదని, దీనిపై విపక్షాలు ప్రశ్నిస్తే. దీనికి స్పందనగా, "హిందూ మతానికి రిజిస్ట్రేషన్ ఉందా?". లేదు కాబట్టి ఆర్‌ఎస్‌ఎస్‌కు ఎటువంటి నమోదు అవసరం లేదని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ భగవత్ వాదించిన సంగతి తెలిసిందే. అయితే, ఇతర దేశాల్లో కూడా హిందూ మతానికి రిజిస్ట్రేషన్ లేదు, మరి ఎందుకని ఆర్‌ఎస్‌ఎస్ శాఖలను నమోదు చేస్తున్నారంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. చట్టానికి అతీతమైన శక్తిగా ఆర్‌ఎస్‌ఎస్ వ్యవహరిస్తుందని, నిత్యం ప్రజల మధ్య విద్వేషాన్ని రగల్చడానికి రాజ్యాంగం ఆర్‌ఎస్‌ఎస్‌కు ఆటంకంగా ఉందని పలువురు నిపుణులు విశ్లేషిస్తున్నారు.

వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
రాష్ట్రంలో 8 లక్షల ఇందిరమ్మ ఇళ్లకు 40 వేల కోట్ల రూపాయల ఖర్చు
రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పట్టాల పంపిణీ చేసిన మంత్రి
ఖమ్మం, అక్టోబర్- 30 (వుదయం రూరల్ ప్రతినిధి):

రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి ఏదులాపురం మునిసిపాలిటీ పరిధిలోని పీవీఆర్ గార్డెన్స్ లో ఏదులాపురం మునిసిపాలిటీ లోని 176 మంది లబ్ధిదారులకు రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదవారి ఒక సొంత ఇల్లు ఉండాలనే కల, ఆశ ఏదైతే ఉందో అది నెరవేర్చాలనే తపనతో ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి విడతలో 4.5 లక్షల ఇళ్లు,రెండో విడతలో 2.5 లక్షల ఇళ్లు ఇవ్వడం జరిగిందని, హైదరాబాద్ క్యూర్ ప్రాంతంలో మరో లక్ష ఇళ్లు, ఇవన్నీ కలిపి ఈ రెండు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా 8 లక్షల ఇళ్లు 40 వేల కోట్ల రూపాయలతో కట్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. సుప్రీంకోర్టు లో మియాపూర్ కు సంబంధించి 560 ఎకరాల భూమి వివాదంలో ప్రయివేటు వ్యక్తులు అప్పటి ప్రభుత్వం కట్టబెట్టాలని చూస్తే, అప్పుడే పార్లమెంట్ సభ్యుడిగా, ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు లో న్యాయమైన వాదనలు పెట్టి ఆ కేసు గెలిచామని తెలిపారు. ప్రతి ఆదివిడతకు రూ. 5 లక్షలు చొప్పున ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ఏదులాపురం మునిసిపాలిటీ కి మొదటి విడతలో దాదాపు 467 ఇళ్లు మంజూరు కాగా, ఇందులో దాదాపు 400 వరకు ఇళ్లు నిర్మాణం పూర్తై లబ్ధిదారులకు అందుబాటులోకి వచ్చాయన్నారు. మరో 45 ఇళ్లు మాత్రమే వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నాయని, కొన్ని నెలల క్రితం శాంక్షన్ వచ్చిన 18 మంది లబ్ధిదారులు కూడా వేగంగా ఇళ్ల నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు. ఇండ్ల నిర్మాణం స్టేజ్ పూర్తి కాగానే ఫోటోలు తీసుకుని, కేవలం వారం పది రోజుల్లోనే బిల్లులు చెల్లించడం వల్ల లబ్ధిదారులు ఎంతో త్వరగా ఇళ్లను నిర్మించుకోగలిగారన్నారు.మొదటి విడత విజయవంతమైన నేపధ్యంలో, ఇప్పుడు రెండో విడత కింద 176 ఇళ్లను లబ్ధిదారులకు అందజేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ రెండో విడత ఇళ్ల నిర్మాణాలను కూడా అతి త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఏదులాపురం మునిసిపల్ చైర్పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మునిసిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస రెడ్డి, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్
హనుమకొండ, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి) :

గురుకుల విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరు పరిధిలో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగదిలో మధ్యాహ్న భోజనానికి చేసిన వంటలను, భోజన పదార్థాల నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. బియ్యం,కూరగాయలు, ఇతర నిత్యవసరాల నాణ్యతను తనిఖీ చేశారు. అదేవిధంగా విద్యార్థినుల డార్మెటరీ గదులను, వాష్ రూమ్ ను పరిశీలించారు. విద్యార్థినులకు అందుబాటులో ఉన్న పుస్తకాలను పరిశీలించి వాటి గురించిన వివరాలను ప్రిన్సిపల్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... హాస్టల్ లో పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలన్నారు. వంటగది, భోజనశాల, డార్మెట్రీ, టాయిలెట్స్ నిర్వహణ మెరుగ్గా ఉండాలని, పరిశుభ్రత ఉండేలా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. దోమలు రాకుండా మెష్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.

పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణపు పనులను వెంటనే పూర్తి చేయాలి

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల
దమ్మపేట అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ మేనేజర్ కల్యాణ గౌడ్, మేనేజర్ కలిశారు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ నవంబర్ నెల ఆఖరి కల్లా కల్లూరు గూడెం పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను పూర్తి చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు, డిసెంబర్ నెలలో కల్లూరు గూడెం పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం ఉంటుందని,నవంబర్ చివరికల్లా నిర్మాణపు పనులు త్వరగా పూర్తిచేయాలని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. ఫ్యాక్టరీకి సంబంధించిన సమస్యలు ఏదైనా ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వపరంగా వాటిని పరిష్కరిస్తానని మంత్రి తుమ్మల వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల వెంట సత్తుపల్లి మరియు అశ్వారావుపేట నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు తుమ్మల అభిమానులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

స్వచ్ఛత మన బాధ్యత.. శ్రమదానం మన కర్తవ్యం

జిల్లా కలెక్టర్,ఎస్పీ

యాదాద్రి భువనగిరి జిల్లా. 30 అక్టోబర్ (వుదయం ప్రతినిధి):

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని చెరువు కట్టపైన శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ అనురాగ్ జయంతి IAS గారు, జిల్లా ఎస్పీ శ్రీ అక్షాన్ష్ యాదవ్ IPS గారు పాల్గొని స్వయంగా శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా భువనగిరి పట్టణంలోని చెరువు కట్టపైన పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టి, చెత్తాచెదారాన్ని తొలగిస్తూ పరిసరాల పరిశుభ్రతకు తమ వంతు కృషి చేశారు. ప్రజలకు పరిశుభ్రత, వ్యక్తిగత బాధ్యత, సామాజిక సేవ యొక్క ప్రాధాన్యతను తెలియజేశారు. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహిస్తున్న సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా కేవలం పోలీసు సేవలకే పరిమితం కాకుండా, సమాజహితం, ప్రజా సంక్షేమం, సామాజిక బాధ్యత వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ డిఎస్పీలు రవీందర్, శ్రీనివాస్ నాయుడు, సురేష్, సీఐలు హనుమంత్ నాయక్, సత్యనారాయణ వెంకటేశ్వర్లు, చంద్రబాబు,ఆర్ఐ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు రూరల్ ఎస్ఎచ్ఓ అనిల్ ఎస్ఐలు పోలీస్ సిబ్బంది మరియు మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీ వాణి, గ్రంధాలయ చైర్మన్ అవైస్ చిస్థి ,హైదరాబాద్ డిఫెన్స్ విద్యార్థులు, డైలీవా కర్స్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం: సిపి ఎన్.శ్వేత

విస్తృత తనిఖీల్లో 107 మంది అదుపులోకి.. 29 మందికి డ్రగ్స్ పాజిటివ్
వరంగల్ క్రైం, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి) :

నేరరహిత వరంగల్, డ్రగ్స్ రహిత సమాజ నినాదంతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శుక్రవారం తెల్లవారుజామున పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత ఐపీఎస్, సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత ఆధ్వర్యంలో ఆటోనగర్, కరీమాబాద్, కాశిబుగ్గ, శంభునిపేట, శివనగర్, ఎల్.బి. నగర్ తదితర ప్రాంతాల్లో ఈ కార్డన్ అండ్ సెర్చ్ సాగింది. ఈ సందర్భంగా సీపీ ఎన్.శ్వేత మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తుకే కాకుండా సమాజ భద్రతకు తీవ్ర ముప్పు అని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ సరఫరా, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, వ్యసనపరులకు కౌన్సెలింగ్, వైద్య చికిత్స అందించి పునరావాసం కల్పిస్తామని తెలిపారు. అదుపులోకి 107 మంది, రౌడీషీటర్లు, పాత నేరస్థులు, అనుమానితులతో కలిపి మొత్తం 107 మందిని అదుపులోకి తీసుకొని పరీక్షలు జరపగా, 29 మందికి డ్రగ్స్ పాజిటివ్గా తేలింది. వీరిపై చట్టప్రకారం చర్యలు తీసుకోనున్నారు.

సరైన పత్రాలు లేని 17 ద్విచక్ర వాహనాలు, 2 కార్లు, 3 ఎలక్ట్రిక్ మోటార్ పంపులను స్వాధీనం చేసుకున్నారు.

పీటా కేసు: మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లో పిటా (PITA) చట్టం కింద ఒక కేసు నమోదైంది.

'కమ్యూనిటీ కనెక్ట్'లో భాగంగా స్థానిక ప్రజలతో సీపీ మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ప్రతి కాలనీలో కమ్యూనిటీ సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. డ్రగ్స్ లేదా నేరాలకు సంబంధించిన సమాచారాన్ని డయల్ 100 / 112 లేదా సమీప పోలీస్ స్టేషన్కు అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఇటువంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

ఈ తనిఖీల్లో వరంగల్ ఇంచార్జీ ఏసిపి నరసింహారావు, మట్టేవాడ, ఇంతేజార్గంజ్, మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించాలి

– జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఘన్పూర్ మండలం మీదికొండ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్
జనగామ, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి) :

జనగామ జిల్లా ఘన్పూర్ (స్టేషన్) మండలం మీదికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యత, వంటగది, తరగతి గదులు, మౌలిక వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించి వారి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. కలెక్టర్ స్వయంగా బ్లాక్బోర్డుపై సైన్స్ పాఠాలు బోధించి, విద్యార్థులతో ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ నాణ్యమైన విద్యను అందించాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలు, తరగతి గదులను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, క్రీడల్లోనూ విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, పంచాయతీ కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రత, మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి

బాణసంచా దుకాణాలకు అనుమతుల జారీలో నిబంధనలు పాటించాలి
– అదనపు కలెక్టర్ మహేందర్ జి
ములుగు, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి) :

రహదారి ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి.హెచ్. మహేందర్ జి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.

రహదారి భద్రత, ప్రమాదకర ప్రదేశాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని, సీటుబెల్ట్, హెల్మెట్ వినియోగం మరియు ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. మాదకద్రవ్యాల నియంత్రణ, గంజాయి సాగు, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యాసంస్థల పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఉంచి, యువత వ్యసనాల బారిన పడకుండా గ్రామ, మండల స్థాయిల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. దీపావళికి తాత్కాలిక బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేసేవారు అగ్నిమాపక, ఇతర శాఖల నుంచి NOC పొంది, కలెక్టర్ అనుమతితోనే లైసెన్సులు పొందాలని స్పష్టం చేశారు. దుకాణాల వద్ద అగ్నిమాపక పరికరాలు, నీరు, ఇసుక తప్పనిసరిగా ఉంచాలని, అధికారులు నిబంధనల అమలును పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎస్పీ రవీందర్, ఆర్ అండ్ బి అధికారి శ్యామ్ సింగ్, డీఈఓ సిద్దార్థ రెడ్డి, రవాణా శాఖ అధికారి ఈశ్వర్ సింగ్ ఠాకూర్, డీఎఫ్ఓ నాగరాజు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మహేష్బాబు, మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైద్యసేవలపై ప్రజల్లో నమ్మకం పెంచాలి

– జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్
కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్
కమలాపూర్, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి) :

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్ వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం కమలాపూర్ మండల కేంద్రంలోని సిహెచ్సి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపి నమోదు, రోగుల ఆన్లైన్ వివరాలు, మేల్ఫిమేల్ వార్డులు, టీకాల గది, మెడికల్ రికార్డుల విభాగం, మందుల స్టోర్ను పరిశీలించారు. అనంతరం సిబ్బంది హాజరు రిజిస్టర్ను తనిఖీ చేసి, రోజూ వచ్చే ఓపి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సదుపాయాలు అందుబాటులో ఉంచాలి. మెడికల్ స్టోర్లో మందుల నిర్వహణను ఎప్పటికప్పుడు క్రమబద్ధీకరించాలి.

వైద్యాధికారులు, సిబ్బంది సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణం బాగుంది

అభినందించిన జిల్లా కలెక్టర్

కమలాపూర్, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి) :

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గూనిపర్తి గ్రామంలో ముదిగొండ ధనలక్ష్మి అనే లబ్ధిదారు ఇందిరమ్మ ఇల్లును నిర్మించుకోగా..ఈ సందర్భంగా లబ్ధిదారు గృహప్రవేశం చేసిన ఇందిరమ్మ ఇంటిని శుక్రవారం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పరిశీలించారు. ఇంటి నిర్మాణం గురించిన వివరాలతో పాటు ఇంకుడు గుంత, టాయిలెట్స్ కట్టుకున్నారా అని లబ్ధిదారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణం చాలా బాగా చేశారని లబ్ధిదారు ధనలక్ష్మి, వారి కుటుంబ సభ్యులను కలెక్టర్ అభినందించారు. మిగతా లబ్ధిదారులు కూడా నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని గృహప్రవేశాలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెండో విడతలో ఇందిరమ్మ ఇండ్లను గుడిసెల్లో నివసించే వారికి మంజూరు చేసేందుకు ప్రాధాన్యత నిస్తుందని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో జరుగుతున్న భూ రీసర్వే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నిర్మిస్తున్న జిపి భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ రాధిక, తహసిల్దార్ సురేష్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

18వ రోజుకు చేరిన ఎన్హెచ్ఎం ఉద్యోగుల సమ్మె

వైద్య సేవలకు ఆటంకం..
గ్రామీణ పేదల ఆరోగ్యంపై ప్రభావం
ఉద్యోగుల ఆందోళనకు
ఆమ్ ఆద్మీ పార్టీ సంపూర్ణ మద్దతు
జిల్లా అధ్యక్షులు అద్దంకి రవీందర్
నల్గొండ, జిల్లా అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి):

నల్లగొండ పట్టణ కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు ఎన్ హెచ్ ఉద్యోగులు చేస్తున్న దీక్షలో తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె 18వ రోజుకు చేరుకుంది. నల్గొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట ఉద్యోగులు చేస్తున్న దీక్షకు వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు మద్దతు ప్రకటిస్తున్నాయి. తాజాగా ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు అద్దంకి రవీందర్, బసపాక శ్రీనివాసులు దీక్షా శిబిరాన్ని సందర్శించి ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు.

చర్చలకు పిలిచి.. వాయిదా వేయడం సరికాదు

ఎన్హెచ్ఎం ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులను చర్చలకు పిలిచి అనంతరం చర్చలను వాయిదా వేయడంపై ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

గ్రామీణ పేదలకు వైద్య సేవలు దూరమయ్యే పరిస్థితి

ఎన్హెచ్ఎం ఉద్యోగుల సమ్మెతో ప్రభుత్వ వైద్య సేవలపై ప్రభావం పడే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవాఖానాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఎన్హెచ్ఎం సిబ్బంది కీలకంగా వ్యవహరిస్తున్నారు. చలికాలం ప్రారంభమైన నేపథ్యంలో జ్వరాలు, దగ్గు, జలుబు, ఇతర సీజనల్ వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి సమయంలో గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు ప్రభుత్వ ఆసుపత్రులు, పల్లె దవాఖానాలపై ఆధారపడుతున్నారు.

తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి

ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఉద్యోగులు కోరుతున్నారు. ఎన్హెచ్ఎం ఉద్యోగుల జేఏసీ బృందంతో చర్చలు జరిపి, సమస్యలను పరిష్కరించి తక్షణమే ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

దీక్షలో పాల్గొన్న ఉద్యోగులు

ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, డాక్టర్ వెంకటేశం, డాక్టర్ రాంబాబు, డాక్టర్ నితిన్ రాయ్, డాక్టర్ గణేష్, ఆడియాలజిస్టులు అనిల్, మైక్రోబయాలజిస్ట్ ఉపేందర్, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్, ఎంఎల్హెచ్పీలు ప్రతిభ, మల్లికార్జున్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఫార్మసిస్టులు, నర్సింగ్ అధికారులు, ఏఎన్ఎంలు, ఎన్హెచ్ఎం ఉద్యోగులు పాల్గొన్నారు.

ముదిరాజ్లను బీసీ-ఏలో చేర్చొద్దు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి):

ముదిరాజ్ కులస్తులను బీసీడీ గ్రూపు నుంచి బీసీఏ గ్రూపులోకి మార్చే నిర్ణయాన్ని పునఃపరిశీలించి, ఆ ప్రతిపాదనను రద్దు చేయాలని బీసీఏ గ్రూపు కులాల ఐక్య వేదిక జేఏసీ భద్రాద్రి జిల్లా నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా వెనుకబడిన కులాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ముదిరాజ్ కులస్తులను బీసీడీ నుంచి బీసీఏ గ్రూపులోకి చేర్చే నిర్ణయం అమలైతే, ఇప్పటికే ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడిన ఇతర కులాల ప్రజలకు అన్యాయం జరిగే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. చాకలి రజక, మంగలి నాయి బ్రాహ్మణ, గంగపుత్ర, బెస్త, దొమ్మరి, బుడబుక్కల, పెద్ద అంబల, గంగిరెద్దుల, వడ్డెర, మేదరి తదితర కులాలకు చెందిన పేద ప్రజల హక్కులు, సంక్షేమంపై ప్రభావం పడకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. వెనుకబడిన వర్గాలకు అందాల్సిన ప్రయోజనాలు వారికి సముచితంగా అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. బీసీఏ గ్రూపులోని కులాల హక్కులకు, అవకాశాలకు భంగం కలగకుండా ముదిరాజ్ కులస్తులను ఆ గ్రూపులో చేర్చాలనే నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని కోరినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం మంగలి,
రజక సంఘం చాకలి, గంగపుత్ర సంఘం బెస్త ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు.

పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

ఫారం-18 దరఖాస్తుల పరిశీలనలో నిర్లక్ష్యం వద్దు.
అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి.
వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి అక్టోబర్ 30.



వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం వరంగల్ కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎన్నికల అధికారులతో ఓటరు నమోదు ప్రక్రియపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పట్టభద్రులందరికీ ఫారం 18 ద్వారా ఓటరుగా నమోదు చేసుకునే విధానంపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. స్వీప్ (ఎస్ వి ఈ ఈ పి) కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని,ఫారం 18 దరఖాస్తులను ఈఆర్ఓలు,ఏఈఆర్ఓలు త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. . 2026 నవంబర్ 1 నాటికి కనీసం మూడేళ్ల ముందే డిగ్రీ విద్యార్హత పొందిన వారు మాత్రమే అర్హులని, 2023 అక్టోబర్ 31 లేదా అంతకుముందు డిగ్రీ పరీక్ష ఫలితాలు ప్రకటించిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు.. ప్రభుత్వ ఉద్యోగులు, విద్యాసంస్థల సిబ్బంది, పట్టభద్రులకు నమోదు అర్హతలు, దరఖాస్తు విధానంపై విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా ఓటరు జాబితారూపకల్పన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎల్. కిషోర్ కుమార్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, హనుమకొండ అదనపు కలెక్టర్ రవి, ఉమ్మడి వరంగల్ జిల్లాలకు చెందిన ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, ఆర్డీఓలు, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

పుట్టబోయే ప్రతి బిడ్డకు హెచ్ఐవీ రహిత జీవితమే లక్ష్యం – జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పేయి

గర్భిణీలకు తప్పనిసరిగా హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించాలి:
హనుమకొండలో 'సమ్మాన్-సమారోహ్'.. హెచ్ఐవీ నియంత్రణ వైద్యాధికారులకు కలెక్టర్ అభినందనలు
హనుమకొండ, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి) :

పుట్టబోయే ప్రతి బిడ్డకు హెచ్ఐవీ వైరస్ సోకకుండా నివారించి, హెచ్ఐవీ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్ పేయి స్పష్టం చేశారు. శుక్రవారం హనుమకొండ జిల్లా సమీకృత కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన 'సమ్మాన్-సమారోహ్' మరియు ఈవీటీఎస్ క్లినికల్ ఆడిట్ కమిటీ సమావేశం నిర్వహించారు. గర్భిణీ స్త్రీలకు ప్రారంభ దశలోనే యాంటినేటల్ కేర్ (ఏఎన్సీ) పరీక్షల్లో భాగంగా హెచ్ఐవీ, సిఫిలిస్, హెచ్బీఎస్ఏజీ (హెపటైటిస్బి) పరీక్షలు తప్పనిసరిగా చేయాలి. మందుల పంపిణీ, హెచ్ఐవీ పాజిటివ్గా నిర్ధారణ అయిన గర్భిణీలకు యాంటీ రిట్రోవైరల్ థెరపీ (ఏఆర్టీ) మందులు క్రమం తప్పకుండా అందేలా చూడాలి.

959595 లక్ష్యాల సాధన, నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ప్రోగ్రామ్ (ఎన్ఏసీపీ5) నిర్దేశించిన 959595 లక్ష్యాల సాధనకు అధికారులు సమన్వయంతో పని చేయాలి.

వైద్యాధికారులకు సత్కారం

జిల్లాలో ఏప్రిల్ 2026 నుంచి ఇప్పటివరకు సుమారు 10,296 మంది గర్భిణీలకు పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారులు కలెక్టర్కు వివరించారు. ఎయిడ్స్ నియంత్రణలో భాగంగా హనుమకొండను 'సురక్ష జిల్లా'గా తీర్చిదిద్దిన వైద్యాధికారులను ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శేషాద్రి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ అప్పయ్య, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ మదన్మోహన్ రావు, జీఎమ్హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, డీడబ్ల్యూఓ విశ్వజ, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, ప్రైవేట్ ఆసుపత్రులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

కరీంనగర్ |అదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

ఉపాధి హామీ లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం సహించేది లేదు: కలెక్టర్

జగిత్యాల అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి)

కూలీలకు నిరంతర ఉపాధి గ్రామాల్లో ఆస్తుల సృష్టి మార్చి నాటికి 100 శాతం పన్నుల వసూళ్లు పూర్తి చేయాలి

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులను వేగవంతం చేయడంతో పాటు జాబ్ కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ నిరంతరం ఉపాధి కల్పించాలని గ్రామాల్లో శాశ్వత ఆస్తుల సృష్టికి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సంబంధిత గ్రామ మండల స్థాయి అధికారులతో పెగడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదేశించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే 2027 జూన్ జూలై నెలల వరకు ఉపాధి హామీ పనుల నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని కూలీలకు నిరంతర ఉపాధి కల్పించేందుకు అదనపు పనులను గుర్తించి తగినన్ని అంచనాలు రూపొందించి ముందస్తుగా అనుమతులు మంజూరులు పొందాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద సోక్ పిట్స్ ఫామ్ పాండ్స్.నర్సరీల ఏర్పాటు మొక్కల పెంపకం తదితర పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. ప్రతి గ్రామపంచాయతీలో జాబ్ కార్డుదారుల సంఖ్య కూలీల అవసరాలు అందుబాటులో ఉన్న పనులను గుర్తించి నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని ఆదేశించారు. గ్రామపంచాయతీలు మండలాల వారీగా ఉపాధి హామీ పనుల పురోగతిని నిరంతరం సమీక్షించాలని కూలీల హాజరు శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సూచించారు. లక్ష్యాల సాధనలో వెనుకబడిన గ్రామాలు మండలాలపై ప్రత్యేక దృష్టి సారించి పనుల పురోగతిని మెరుగుపరచాలని స్పష్టం చేశారు. నిర్దేశిత లక్ష్యాలను సాధించడంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామపంచాయతీల ఆదాయ వనరులను పెంపొందించేందుకు పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని వచ్చే మార్చి నెల నాటికి నూటికి నూరు శాతం పన్నుల వసూళ్లు పూర్తి చేయాలని ఆదేశించారు. కొన్ని మండలాల్లో పన్నుల వసూళ్లు ఆశించిన స్థాయిలో లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రతి గ్రామపంచాయతీ నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. పన్నుల వసూళ్ల వివరాలను తప్పని సరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆన్‌లైన్‌లో నమోదైన రికార్డులనే ప్రామాణికంగా పరిగణనలోకి తీసుకుంటామని స్పష్టం చేశారు. పంచాయతీ కార్యదర్శులు టెక్నికల్‌అసిస్టెంట్లు ఎంపీడీవోలు ఇతర సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేస్తూ ఉపాధి హామీ పనుల పురోగతి గ్రామాల్లో ఆస్తుల సృష్టి పన్నుల వసూళ్ల లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే పంచాయ తీ కార్యదర్శులపై సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈసమావేశంలో జెడ్పీ సీఈఓ గౌతమ్ రెడ్డి డీఆర్డీఓ రఘువరన్ ఆర్డీఓ మధుసూదన్ ఎంపీడీఓ పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ పథకం సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్ లో అండర్ 17 వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం...

పెద్దపల్లి, (సుల్తానాబాద్) అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి)

క్రీడాకారులకు అండగా రేవంతన్న సర్కార్...

తెలంగాణ పబ్లిక్ స్కూల్ కు రూ.8 కోట్లు మంజూరు...

సుల్తానాబాద్ కాలేజ్ గ్రౌండ్ ఆవరణలో త్వరలోనే తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ఏర్పాటు చేయడం జరుగుతుంది..

రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు...

సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 70 th SGF ఈస్టువిలే కరీంనగర్ జిల్లా వాలీబాల్ అండర్ 17 బాలురు, బాలికల టోర్నమెంట్ Cum సెలక్షన్స్ కార్యక్రమంలో ముఖ్యతిధిగా పాల్గొని ట్రాస్ వేసి వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన అనంతరం క్రీడాకారుల ఆటలను తిలకించిన గౌరవ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు. సుల్తానాబాద్పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఆవరణలో రూ.1.40కోట్లతో నిర్మిస్తున్న హై స్కూల్ భవన తరగతి గదుల నిర్మాణాలను శుక్రవారం రోజున స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించిన గౌరవ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ... పెద్దపల్లి నియోజకవర్గానికి మంజూరైన తెలంగాణ పబ్లిక్ స్కూల్లో సుల్తానాబాద్ పట్టణంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జూన్ మాసంతం వరకు ఈ ప్రక్రియ పూర్తి అవుతుందని తెలిపారు. పట్టణంలోని పలు ప్రభుత్వ విద్యాసంస్థలకు విద్యాసంస్థలలో మౌలిక సదుపాయాల కల్పనకు, అదనపు గదుల నిర్మాణానికి రూ.3 కోట్లు వెచ్చించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగం అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటున్నారని, ఇందులో భాగంగానే మెరుగైన విద్య ప్రమాణాలతో సకల సౌకర్యాలతో ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున తెలంగాణ పబ్లిక్ స్కూల్ లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్, కౌన్సిలర్లు, సింగిల్ విండో చైర్మన్లు, వాలీబాల్ జిల్లా అధ్యక్షులు, పిడిలు, పిఈటిలు, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రుల నిర్మాణాల్లో జాప్యం వద్దు.. పనులు వేగవంతం చేయాలి

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి) :

వైద్యశాలల్లో మౌలిక వసతులు, వైద్య పరికరాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి..కలెక్టర్

జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల నిర్మాణ పనుల్లో జాప్యానికి తావులేకుండా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. నిర్మాణాలు పూర్తయిన భవనాలు ప్రజలకు అందుబాటులోకి రావాలని, తుది దశలో ఉన్న పనులను యుద్ధప్రాతిపదికన ముగించి ప్రారంభానికి సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణాలు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి (జీజీహెచ్), వేములవాడ ఏరియా ఆసుపత్రి, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో (సీహెచ్‌సీ) మౌలిక వసతుల కల్పనపై శుక్రవారం ఐడీఓసీలో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు జిల్లాలో చేపట్టిన నిర్మాణ పనుల పురోగతిని కలెక్టర్‌కు వివరించారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ ఆధ్వర్యంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో 16 సబ్ సెంటర్ల నిర్మాణాలు చేపట్టగా, ఇప్పటివరకు ఏడు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని, రుద్రంగి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణం తుది దశకు చేరుకుందని వివరించారు. టీజీఎంఐడీసీ ఆధ్వర్యంలో ఇల్లంతకుంటలో సామాజిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లు వెల్లడించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ.. నిర్మాణ పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికే తుది దశకు చేరుకున్న భవనాల్లో మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసి, అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. భవనాలు సిద్ధమైన తర్వాత ప్రారంభోత్సవాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని జీజీహెచ్‌తో పాటు వేములవాడ ఏరియా ఆసుపత్రి, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట సీహెచ్‌సీల్లో అవసరమైన వైద్య యంత్ర పరికరాలు, ఇతర సామగ్రి సమకూర్చడంతోపాటు పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇల్లంతకుంట సీహెచ్‌సీ నిర్మాణాన్ని నిర్ణీత గడువులోగా పూర్తిచేసి ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. ఈసమీక్షలో జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, పంచాయతీ రాజ్ ఈఈ సుదర్శన్ రెడ్డి, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, వేములవాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ సుభాషిణి, వైద్యులు సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి.. కలెక్టర్

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)

విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోస్ట్‌మెట్రిక్ వసతి గృహాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు రిజిస్టర్ స్టోర్ రూమ్ ను పరిశీలించారు. విద్యార్థులు చదువుతున్న కళాశాలల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించి, అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ప్రతిరోజూ నిర్ణయించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, వసతి కల్పనలో ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని అధికారులకు స్పష్టం చేశారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అంబాజీ ఉన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ధర్మపురి విద్యార్థుల ఎంపిక

ధర్మపురి, అక్టోబర్30 (వుదయం ప్రతినిధి):

జావలిన్ త్రోలో విశాల్,డిస్కస్ త్రోలో రమ్య ప్రతిభ

ఉపాధ్యాయులు, ప్రధానో పాధ్యాయుల అభినందనలు

క్రీడా రంగంలో ధర్మపురి మం డల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఎస్‌జీఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అథ్లెటిక్స్ పోటీల్లో ఈ పాఠశాలలో పదో తరగతి అభ్యసిస్తు న్న విద్యార్థులు పతకాలు సాధించడం తో పాటు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. పోటీల వివరాల ప్రకారం పాఠ శాలకు చెందిన మూసుకు విశాల్ జావలిన్ త్రో విభాగంలో అద్భు తమైన ప్రతిభ కనబరిచి రెండవ బహుమతి కైవసం చేసుకున్నాడు. ఇదే జోరు ను కొనసా గిస్తూ, బాలికల విభాగంలో పల్లపు రమ్య డిస్కస్ త్రోలో రెండవ బహుమతి సాధించింది. విభిన్న క్రీడాంశాల్లో రాణించిన ఈ ఇద్దరు విద్యార్థు లు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావ డం విశేషం. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు విశాల్, రమ్యలను పాఠశాల ప్రధానో పాధ్యాయులు కొలిచాల శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ అటుకుల స్వప్న, ఉపాధ్యాయ బృందం అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి పాఠశాలకు, ధర్మపురి ప్రాంతానికి మంచి పేరు తీసుకొని రావాలని వారు ఆకాంక్షించారు. ఈ విజయం పట్ల తోటి విద్యార్థులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

విబిజి రామ్ జీ పనులు సమర్థవంతంగా చేపట్టాలి: కలెక్టర్

నిర్మల్ జిల్లా (వుదయం ప్రతినిధి) 30 అక్టోబర్ 2026

విబిజి రామ్ జీ పనులు సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ లోకేశ్వరం మండలం అర్లి – గౌడిసెర గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విబిజి రామ్ జీ కింద గ్రామంలో ప్రతి ఒక్కరు ఉపాధి పొందాలని పేర్కొన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు జాబ్ కార్డులు కలిగి ఉన్న వారిని కూలి పనులకు వెళ్లేలా ప్రోత్సహించాలని సూచించారు. విబిజి రామ్ జీ కార్యక్రమం కింద విస్తృతంగా నీటి సంరక్షణ నిర్మాణాలు చేపట్టాలని చెప్పారు. నీటి సంరక్షణ చర్యల వల్ల భవిష్యత్తులో నీటి సమస్యలు తలెత్తకుండా ఉంటాయని పేర్కొన్నారు. గ్రామంలో స్వాధ్యాయి వృక్ష మందిరానికి స్థలం కేటాయింపు అంశంపై స్థానికులతో మాట్లాడారు. వృక్ష మందిరం కార్యక్రమానికి సంబంధించిన వివరాలను సంబంధిత వ్యక్తులను అడిగి తెలుసుకున్నారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకా రం, లీజు, ఇతర మార్గాల ద్వారా వృక్షా లు నాటేందుకు స్థలాన్ని కేటాయించే అంశంపై అధికారులకు సూచనలు చేశారు. సంబంధిత స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. సదరు ప్రాంతంలో గ్రావెల్, స్టోన్ మెటీరియల్ ఉన్నదేమో తెలుసుకునేందుకు మైనింగ్ అధికారుల ద్వారా వివరాలు సేకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సూర్యారావు, సర్పంచ్ జంగం ప్రసన్న, గ్రామస్తులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జై జవాన్ ఆగ్రో ఫార్మింగ్ క్షేత్రంను సందర్శించిన కలెక్టర్

నిజామాబాద్, అక్టోబర్ 30:

సమీకృత సేంద్రియ సాగు విధానం భేష్

ఆదర్శ రైతు నవీన్ కుమార్ కృషిని అభినందించిన జిల్లా పాలనాధికారి

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో తక్కువ నీటితో ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని రైతులకు హితవు

నీటి సంరక్షణను సామాజిక బాధ్యతగా భావించాలని పిలుపు

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో తక్కువ నీటి వినియోగంతో అధిక దిగుబడులు సాధించే ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలు, సేంద్రియ వ్యవసాయం, సమీకృత పంటల సాగు విధానాలను అవలంభించడం ద్వారా నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవడంతో పాటు రైతులు ఆర్థికంగా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని హితవు పలికారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో నీటి సంరక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ఎడపల్లి మండలం వడ్డేపల్లి గ్రామంలో ఆర్మీ మాజీ ఉద్యోగి సీహెచ్.నవీన్ కుమార్ 'జై జవాన్ ఆగ్రో ఫార్మింగ్' పేరిట నిర్వహిస్తున్న వ్యవసాయ క్షేత్రాన్ని శుక్రవారం కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా క్షేత్రంలో అమలు చేస్తున్న సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, సమీకృత పంటల సాగు విధానాలను స్వయంగా పరిశీలించి, ఆదర్శ రైతు నవీన్ కుమార్ చేస్తున్న వినూత్న ప్రయోగాలను, కృషిని అభినందించారు.క్షేత్రంలో ఆకు కూరలు, వివిధ రకాల కూరగాయలు, పూల తోటలు, పండ్ల మొక్కలు, గానుగ, ఆయిల్ పామ్, అరటి, కొబ్బరి సాగుతో పాటు చేపలపెంపకం, నాటుకోళ్ల పెంపకం వంటి విభిన్న వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలను కలెక్టర్ పరిశీలించారు. సేంద్రియ పద్ధతుల్లో పండించిన పంటలతో వివిధ ఉత్పత్తులను స్వయంగా తయారు చేసి, ఆన్‌లైన్ వేదికల ద్వారా విక్రయాలు చేపడుతున్న విధానాన్ని ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయంతో పాటు పాడి పశువుల పెంపకం చేపడుతూ, వాటి పేడ, మూత్రంతో జీవామృతం తయారు చేసి పంటలకు వినియోగిస్తున్న విధానం, భూగర్భ జలాల పెంపు కోసం వర్షపు నీటి సంరక్షణకు వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు ఏర్పాటు చేసుకోవడం వంటి వాటిని గమనించిన కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్మీలో దేశానికి సేవలందించిన అనంతరం వ్యవసాయ రంగంలోకి అడుగుపెట్టి, ఆధునిక సాంకేతికతను సేంద్రియ వ్యవసాయంతో సమన్వయం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న నవీన్ కుమార్‌ను ఇతర రైతులు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రస్తుత ఎల్‌నినో ప్రభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని, అధిక నీరు అవసరమయ్యే వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ద్వారా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రాయితీపై శెనగ, మినుములు వంటి పప్పు దినుసు పంటల సాగుకు అవసరమైన విత్తనాలను రాయితీపై అందిస్తున్నామని అన్నారు. అనంతరం ఆదర్శ రైతు నవీన్ కుమార్ తన వ్యవసాయ అనుభవాలను, సేంద్రియ సమీకృత వ్యవసాయంలో అనుసరిస్తున్న విధానాలను కలెక్టర్‌కు వివరించారు. నవీన్ కుమార్ మాతృమూర్తి పుష్ప సైతం సేంద్రీయ సాగులో భాగస్వామ్యం అవుతూ ఎంతో అవగాహన కలిగి ఉండడం పట్ల కలెక్టర్ ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఈ తరహా వ్యవసాయ పద్ధతులపై ఇతర రైతులకు కూడా అవగాహన కల్పించేందుకు వారిని ఇక్కడికి క్షేత్ర సందర్శనకు పంపిస్తామని కలెక్టర్ తెలిపారు. నవీన్ కుమార్, అతని కుటుంబ సభ్యులు వారి అనుభవాలను ఇతర రైతులతో పంచుకుంటూ, ప్రత్యామ్నాయ పంటల సాగు, సేంద్రియ వ్యవసాయంపై తోటి అన్నదాతల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. తక్కువ నీటి వినియోగం, సేంద్రియ సాగు, సమీకృత వ్యవసాయం, పంటల వైవిధ్యీకరణపై రైతులకు ఆదర్శంగా నిలిచేలా జై జవాన్ ఆగ్రో ఫార్మింగ్ క్షేత్రం ఉందని, జిల్లాలో ఇప్పటివరకు తాను జరిపిన క్షేత్ర సందర్శనలో ఇది తనకు ఎంతో సంతృప్తి కలిగించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఆర్డీఓ విజయ కుమారి, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, తహసీల్దార్ దత్తాద్రి, రైతులు పాల్గొన్నారు.

గ్రూపు రాజకీయాలతో విసిగి కాంగ్రెస్‌కు రాజీనామా

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 30 :

- 25 ఏళ్లుగా పనిచేసినా గుర్తింపు లేదని నాయకుల ఆవేదన

- జోగు రామన్నను 50 వేల ఓట్ల మెజార్టీతో గెలిపిస్తాం

కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న గ్రూపు రాజకీయాలు, సీనియర్ నాయకులకు తగిన గుర్తింపు లేకపోవడంతో పలువురు నాయకులు పార్టీకి రాజీనామా చేశారు. బీఆర్ఎస్ యువ నాయకుడు భార్గవ్ దేశ్‌పాండే నివాసంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీసీసీ ఉపాధ్యక్షుడు ఐనేని దీపక్ రావుతో పాటు పలువురు నాయకులు తమ నిర్ణయాన్ని వెల్లడించారు.ఈ సందర్భంగా దీపక్‌రావు మాట్లాడుతూ.. గత 25 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి అంకిత భావంతో సేవలందించినప్పటికీ తగిన గుర్తింపు లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి పార్టీలో సీనియర్లకు సముచిత స్థానం కల్పించడం లేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన జూనియర్ నాయకులకు ప్రాధాన్యతనిస్తూ, పార్టీ కోసం కష్టపడిన సీనియర్లను అవమానాలకు గురిచేశారని ఆరోపించారు. పార్టీలో అంతర్గతపోరు, గ్రూపు రాజకీయాలతో విసిగిపోయి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాజీనామా అనంతరం భార్గవ్ దేశ్‌పాండే నేతృత్వంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి పనిచేస్తామని వారు తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, మాజీ మంత్రి జోగు రామన్నకు అండగా నిలుస్తామని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో ఆయనను 50 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించేందుకు సమష్టిగా కృషి చేస్తామన్నారు. రాజీనామా చేసిన వారిలో ఐనేని దీపక్‌రావు, నలిమేల నవీన్‌రెడ్డి (ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్), భూతం శ్రీనివాస్ (ఆదిలాబాద్ పీఏసీఎస్ చైర్మన్), బండి నరసింహాచారి (కాంగ్రెస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్), దినేష్ గౌడ్ (మాజీ ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు), వేముల నాగరాజు (యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి), గేడం మాధవ్ (బేల మండల మాజీ అధ్యక్షుడు), ఎండీ అఖిల్ (మాజీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి), విజయ్‌కుమార్ పొట్టిపెల్లి, షేక్ ఫహీం (ఐఎన్‌టీయూసీ ఆటో యూనియన్ అధ్యక్షుడు) తదితరులు ఉన్నారు. ఈ సమావేశంలో పలువురు పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమంగా నాటుసారా తరలిస్తున్న మహిళపై ఎక్సైజ్ కేసు నమోదు

కామారెడ్డి, అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి):

ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు కామారెడ్డి ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పోశెట్టి ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ జోన్, ఎక్సైజ్ కానిస్టేబుళ్లు మహమ్మద్ గోరి, పవన్, ఇతర సిబ్బంది శుక్రవారం కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం ఎల్లంపేట గ్రామ పరిధిలో రూట్ వాచ్ నిర్వహించారు.ఈ సందర్భంగా హీరో యాక్టివా వాహనం (నంబర్: TG 17 BA 5823)పై అక్రమంగా 10 లీటర్ల నాటుసారాను తరలిస్తున్న ఎల్లంపేట గ్రామానికి చెందిన గుగులోత్ సుగుణ (భర్త: రాజు)ను గుర్తించారు. ఆమెపై ఎక్సైజ్ అధికారులు ప్రొహిబిషన్ కేసు నమోదు చేశారు.అక్రమ నాటుసారా తయారీ, నిల్వ, రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు. అక్రమ మద్యం కార్యకలాపాలను అరికట్టేందుకు నిరంతరం నిఘా కొనసాగిస్తూ, ప్రత్యేక తనిఖీలు, దాడులు నిర్వహిస్తామని తెలిపారు.

మహబూబ్‌నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

బాలల రక్షణ, హక్కులపై
విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు

మహబూబ్‌నగర్
జిల్లాలోని పలు పాఠశాలల్లో "సురక్షిత బచ్పన్ అభియాన్" కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారు మరియు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి N ప్రేమ లత గారి ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (DLSA), మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో "సురక్షిత బచ్పన్ అభియాన్ - పోక్సో చట్టం, 2012పై పాన్ ఇండియా పాఠశాల అవగాహన కార్యక్రమం" మొదటి దశలో భాగంగా 28 అక్టోబర్ 2026న మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు పాఠశాలల్లో న్యాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. 1. ZPHS Yedira మహబూబ్‌నగర్, 2. KGBV ఎనుగొండ మహబూబ్ నగర్. పాఠశాలల్లో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మహబూబ్‌నగర్ సెక్రటరీ గారు శ్రీమతి డి ఇందిరా గారు, SI మొయినుద్దీన్ గారు, HM హేమచంద్ర గారు, SO శంకరమ్మ గారు, చంద్రశేఖర్ గారు, రవి కుమార్ గారు, PLV లు పాల్గొన్నారు. 3. ZPHS ఎనుగొండ పాఠశాల, మహబూబ్‌నగర్‌లో ఈ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో LADCS డిప్యూటీ చీఫ్ శ్రీ యోగేశ్వర్ రాజ్ గారు, HM భాగ్యమ్మ గారు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. 4. ZPHS శాబీట్ గుట్ట మహబూబ్‌నగర్ లో spl జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ శ్రీ మొహమ్మద్ మునవర్ గారు, LADCS అసిస్టెంట్ శ్రీ శివ రాజ్, HM సేవ్య గారు పాల్గొన్నారు. 5. ZPHS U/M స్కూల్, జడ్చర్ల పాఠశాలలో addl JCJ jadcherla మొహమ్మద్ ముదసిర్ గారు, HM లక్ష్మి దేవమ్మ, రిటైనర్ లాయర్ పొందు కుమార్ గారు, సీనియర్ లాయర్ మాలిక్ గారు, అడ్వకేట్ సబితా గారు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. 6. ప్రజ్ఞ హై స్కూల్, మహబూబ్ నగర్ పాఠశాలలో III Addl JCJ శ్రీమతి రానిత గారు, CI అయ్యప్ప గారు, SI లు వసంత గారు, వెంకటేశ్వర్లు గారు, LADCS అసిస్టెంట్ మల్లారెడ్డి గారు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.
ఈ కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకు పోక్సో చట్టం, 2012లోని ముఖ్యమైన నిబంధనలు, బాలల హక్కులు, వ్యక్తిగత భద్రత, బాలలపై లైంగిక వేధింపుల నివారణ, బాలల రక్షణ వ్యవస్థలపై అవగాహన కల్పించారు.
బాలలపై జరిగే లైంగిక నేరాలను అరికట్టడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యాలు మరియు సంబంధిత అధికారుల పాత్ర ఎంతో కీలకమని వివరించారు. పిల్లలు తమకు ఎదురయ్యే అనుచిత ప్రవర్తనను గుర్తించి, భయపడకుండా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. బాలలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం, వారి హక్కులను పరిరక్షించడం, వారిపై జరిగే నేరాలను నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ కార్యక్రమాల ద్వారా తెలియజేశారు.
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాలు విద్యార్థుల్లో బాలల రక్షణ, న్యాయ హక్కులు మరియు పోక్సో చట్టంపై అవగాహన పెంపొందించడానికి దోహదపడేలా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

ఈఎస్ఐ క్లీనింగ్, అవుట్‌సోర్సింగ్‌పై
వచ్చిన కథనాలు అవాస్తవం

- అవకతవకలు జరిగాయన్న ఆరోపణల్లో వాస్తవం లేదు.. వివరణ ఇచ్చిన ఐఎంఎస్ శాఖ సంచాలకురాలు దాసరి హరిచందన

హైదరాబాద్/సంగారెడ్డి, అక్టోబర్ 30: వుదయం
ఈఎస్ఐ ఆసుపత్రుల్లో క్లీనింగ్, అవుట్‌సోర్సింగ్ సేవలకు సంబంధించిన అంశాలపై గత కొన్ని రోజులుగా పలు పత్రికల్లో ప్రచురితమవుతున్న కథనాలు అవాస్తవమని ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ (ఐఎంఎస్) శాఖ సంచాలకురాలు దాసరి హరిచందన స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై వాస్తవాలు వెల్లడిస్తూ శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. కార్మికుల ఫిర్యాదుల నేపథ్యంలోనే నిర్ణయం క్లీనింగ్ సేవల చార్జీలను ఎలాంటి హేతుబద్ధత లేకుండా పెంచారన్న ఆరోపణల్లో వాస్తవం లేదని తెలిపారు. తమకు న్యాయబద్ధమైన జీవన వేతనం అందించాలని కోరుతూ కార్మికులు, కార్మిక సంఘాలు ప్రజావాణితో పాటు మానవ హక్కుల సంఘానికి పలు ఫిర్యాదులు చేశారని వివరించారు. ఈ అంశం ప్రస్తుతం న్యాయస్థానం పరిధిలో ఉందని పేర్కొన్నారు.
సవరించిన ధరల ఉత్తర్వులు నిలిపివేత
సవరించిన ధరల అమలుకు సంబంధించిన ఉత్తర్వులను ఈ నెల 24 నుంచి నిలిపివేసినట్లు వెల్లడించారు. అవుట్‌సోర్సింగ్, ఇతర సేవల నిర్వహణకు ప్రభుత్వం కేంద్రీకృత టెండర్ విధానాన్ని అనుసరించాలని నిర్ణయించిందని తెలిపారు. గత తొమ్మిది నెలలుగా అవుట్‌సోర్సింగ్, ఇతర కార్యకలాపాలకు సంబంధించి ఏ కాంట్రాక్టర్‌కు కూడా బిల్లులు చెల్లించలేదని పేర్కొన్నారు.
ఒకే కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించలేదు
శాఖ పరిధిలోని పనులన్నింటినీ నామినేషన్ పద్ధతిలో ఒకే కాంట్రాక్టర్‌కు అప్పగించారన్న ప్రచారం పూర్తిగా నిరాధారమని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వివిధ ఈఎస్ఐ ఆసుపత్రులు, డిస్పెన్సరీలు, పరిపాలనా యూనిట్లలో ఎనిమిది వేర్వేరు ఏజెన్సీలు సేవలు అందిస్తున్నాయని తెలిపారు.
జీవో 4271 ప్రకారమే ఎంపిక
ఆర్థిక శాఖ జారీ చేసిన జీవో నంబర్ 4271 మార్గదర్శకాలకు అనుగుణంగానే పారదర్శకంగా కాంట్రాక్టర్ల ఎంపిక జరిగిందని వివరించారు. జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన ఏర్పాటైన అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీల నుంచి కాంట్రాక్టర్లను ఎంపిక చేసినట్లు తెలిపారు. పనుల పర్యవేక్షణ, బిల్లుల చెల్లింపులు ఆయా విభాగాల యూనిట్ అధికారుల ద్వారా ప్రభుత్వ నిబంధనల ప్రకారమే జరుగుతున్నాయని పేర్కొన్నారు.
ఐఎంఎస్ శాఖ తీసుకున్న ప్రతి నిర్ణయం పారదర్శకంగా, చట్టబద్ధంగా, ఈఎస్ఐ మార్గదర్శకాలకు అనుగుణంగా, కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తీసుకున్నట్లు సంచాలకురాలు దాసరి హరిచందన స్పష్టం చేశారు. అవకతవకలు జరిగాయంటూ ప్రచురితమైన వార్తాకథనాల్లో వాస్తవం లేదని ఆమె పేర్కొన్నారు.

కరువు మండలాల్లో తాగునీటికి ఇబ్బంది రావొద్దు

అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి: కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్, అక్టోబర్ 30 (వుదయం బ్యూరో) :
నాగర్ కర్నూల్ జిల్లాలో కరువు పరిస్థితులపై శాఖల వారీగా సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో అడిషనల్ మున్సిపల్ కమిషనర్లు, వ్యవసాయ, ఉద్యాన, మిషన్ భగీరథ, నీటిపారుదల, భూగర్భజల, డీఆర్డీఏ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.చెన్నయ్య, దేవసహాయం పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని 13 మండలాలను కరువు మండలాలుగా గుర్తించిందని తెలిపారు. ఉర్కొండ, వెల్దండ, కల్వకుర్తి, వంగూరు, చారకొండ, అమ్రాబాద్, పదరా, అచ్చంపేట, బల్మూరు, లింగాల, పెద్దకొత్తపల్లి, కోడేరు, బిజినేపల్లి మండలాల్లో కరువు పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, బోరుబావులు, చేతిపంపులు, ఓవర్ హెడ్ ట్యాంకులు, పైప్ లైన్ల పరిస్థితిని పరిశీలించాలని సూచించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి నీటి సరఫరాపై పర్యవేక్షణ చేయాలని, ఫిర్యాదులు వస్తే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖలు పంట నష్టం, సాగునీటి లభ్యతపై నివేదికలు ఇవ్వాలని, అన్ని శాఖల నివేదికలు సమన్వయంతో, వాస్తవాలకు అద్దం పట్టేలా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీఆర్వో పాండు, ఆర్డీఓ లు అర్చన, బన్సీలాల్, జిల్లా అధికారులు యశ్వంతరావు, చిన్న ఓబులేషు, శ్రీరాములు, సుధాకర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పట్టభద్రులంతా ఓటర్లుగా నమోదు కావాలి

- నవంబర్ 6 చివరి గడువు.. ఆలస్యం చేయొద్దు
- పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులకు అవగాహన
- మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

తాండూరు, అక్టోబర్ 30: వుదయం ప్రతినిధి

హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా కొత్తగా నమోదు చేసుకోవాలని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం తాండూరు పట్టణంలోని పలు పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులతో సమావేశమై పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు.శ్రీ నేతాజీ గురుదేవ్ గురుకుల్ స్కూల్, గంగోత్రి విద్యాలయ హైస్కూల్, సెయింట్ మార్క్స్ హైస్కూల్, సెయింట్ మార్క్స్ జూబ్లీ స్కూల్, సెయింట్ మేరీస్ హైస్కూల్, అక్షర హైస్కూల్‌లను సందర్శించి ఉపాధ్యాయులను కలిశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపిన ఆయన.. అర్హులైన పట్టభద్రులందరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు.సాధారణ ఎన్నికల ఓటరు జాబితాకు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితాకు వ్యత్యాసం ఉంటుందని వివరించారు. గతంలో పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసుకున్న వారు సైతం ఈసారి కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఓటరు నమోదుకు నవంబర్ 6 చివరి తేదీ కావడంతో అర్హులు ఎవరూ గడువు ముగిసే వరకు వేచి చూడకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.కుటుంబ సభ్యులు, బంధువులు, పరిచయస్తుల్లో డిగ్రీ అర్హత కలిగిన వారు ఉంటే వారిని కూడా ఓటర్లుగా నమోదు చేయించే బాధ్యత తీసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పాఠశాలల వద్దకే వచ్చి నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. దరఖాస్తు చేసుకునే సమయంలో ఆధార్ కార్డు, డిగ్రీ సర్టిఫికెట్, ఓటరు గుర్తింపు కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫొటో సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తాండూరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి శ్రీశైల్ రెడ్డి, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నరుకుల నరేందర్ గౌడ్, సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింహులు, శ్రీనివాస్ చారి, మహిళా నాయకురాలు పరిమళ, బీఆర్ఎస్వీ నాయకులు దత్తు, సందీప్, వినోద్, ఇమ్ము, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

జమ్మాపూర్, బండపల్లి గ్రామాల్లో రీసర్వే పనులను
పరిశీలించిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్

వనపర్తి అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి)
వనపర్తి జిల్లా పానగల్ మండలంలోని జమ్మాపూర్, బండపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జరుగుతున్న రీసర్వే పనుల పురోగతిని పరిశీలించి, సర్వేయర్లకు పలు సూచనలు చేశారు. రీసర్వే ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. భూముల హద్దులను కచ్చితంగా గుర్తించి, సర్వే వివరాల్లో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.రైతులకు ముందస్తు సమాచారం అందిస్తూ, వారి సమక్షంలోనే సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని, రీసర్వే పనులను నిర్ణీత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని సర్వేయర్లకు సూచించారు. మండల తహసీల్దార్, సర్వేయర్ లు తదితరులు ఉన్నారు.

పోలీస్ అమరవీరులకు
కళాబృందం ఘన నివాళి

నారాయణపేట అక్టోబర్30(వుదయం ప్రతినిధి)
పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా నారాయణపేట సత్యనారాయణ చౌరస్తాలో కళాబృందం పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. కళాబృందం పాటల రూపంలో వారికి ఘనంగా నివాళులర్పించారు. అంతేకాక ఎల్ ని నో ప్రభావంతో ఏర్పడుతున్న పరిస్థితుల పైన సైతం పాటలు పాడి అందరిని ఏకం చేశారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు నరసింహ, బాలమ్మ,సంతోషి,పద్మ,భూపతి, ఫ్రాంక్లీన్ లతో పాటు ట్రాఫిక్ పోలీస్ తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరి సంఘం బలోపేతానికి ఐక్యంగా ముందడుగు వేయాలి!

- తెలంగాణ కుమ్మరి సంఘం సంగారెడ్డి జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక
- ఐక్యత, వృత్తి అభివృద్ధి, విద్య, రాజకీయ ప్రాతినిధ్యమే లక్ష్యాలుగా పనిచేయాలి

సంగారెడ్డి (వుదయం):
తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం అధ్యక్షులు నడికుడ జయంత్ రావు గారి ఆదేశాల మేరకు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుమ్మరి లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమ్మరి సాయిలు బొమ్మారెడ్డిగారి ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని శివ బంకట్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం సంగారెడ్డి జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన కుమ్మర కులస్తుల సమక్షంలో ఈ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి.
జిల్లా నూతన కార్యవర్గం
జిల్లా అధ్యక్షులు: కుమ్మరి రామచందర్ - గణపూర్, పటాన్‌చెరు మండలం.
జిల్లా ప్రధాన కార్యదర్శి: కుమ్మరి రమేష్ బాబు - కాశీపూర్, కంది మండలం.
జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్: కుమ్మరి పరమేశ్వర్ - మాజీ సర్పంచ్, తుర్కపల్లి; బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, నారాయణఖేడ్.
జిల్లా అసోసియేట్ అధ్యక్షులు: కుమ్మరి నారాయణ దాసు - కౌన్సిలర్, ఇస్నాపూర్.
జిల్లా కోశాధికారి: కుమ్మరి వెంకటేష్ - కనుకుంట, గుమ్మడిదల మండలం.
ఐక్యతే మన బలం.. సంఘం ఒక కుటుంబంలా ఉండాలి
ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. కుమ్మరి వృత్తికి ఎంతో ప్రాచీనమైన చరిత్ర ఉందని, మట్టికి ప్రాణం పోసి సమాజానికి ఉపయోగపడే పాత్రలను తయారు చేసే గొప్ప సంప్రదాయం కుమ్మరులదని పేర్కొన్నారు. అయితే చరిత్ర గొప్పగా ఉన్నప్పటికీ నేటి పరిస్థితుల్లో కుమ్మరులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకోవడానికి ఐక్యత ఎంతో అవసరమని తెలిపారు.సంగారెడ్డి జిల్లాలో సుమారు 45 వేల మంది కుమ్మర కులస్తులు ఉన్నారని, అయినప్పటికీ వివిధ ప్రాంతాల్లో విడివిడిగా ఉండటం వల్ల ఒక ప్రాంతంలో ఎదురయ్యే సమస్య మరో ప్రాంతానికి తెలియని పరిస్థితి ఉందని అన్నారు. ఇకపై జిల్లా సంఘం కేవలం వాట్సాప్ గ్రూప్‌కే పరిమితం కాకుండా, ప్రతి సభ్యుడికి అండగా నిలిచే కుటుంబంలా పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఎక్కడైనా ఒక కుమ్మరి కుటుంబానికి సమస్య ఎదురైతే అందరూ కలిసికట్టుగా స్పందించాలని సూచించారు.**కుమ్మరి వృత్తికి ఆధునిక సాంకేతికత జోడించాలి**మారుతున్న కాలానికి అనుగుణంగా కుమ్మరి వృత్తిని కాపాడుకుంటూనే ఆధునీకరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ వస్తువుల వినియోగం పెరగడంతో సంప్రదాయ మట్టి పాత్రలకు మార్కెట్‌లో పోటీ ఎదురవుతోందని, ఈ పరిస్థితిని అధిగమించేందుకు ఆధునిక బట్టీలు, ఎలక్ట్రిక్ కుమ్మరి చక్రాలు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించేలా ప్రభుత్వాన్ని కోరాలని పేర్కొన్నారు.
కుండల తయారీతో పాటు ఫ్లవర్ పాట్స్, వాటర్ బాటిల్స్ వంటి మార్కెట్‌లో డిమాండ్ ఉన్న మట్టి ఉత్పత్తులను తయారు చేసే దిశగా కుమ్మరులను ప్రోత్సహించాలని తెలిపారు. ఇందుకోసం కుమ్మరి కార్పొరేషన్ ద్వారా అవసరమైన ఆర్థిక, సాంకేతిక సహకారం పొందేందుకు కృషి చేయాలని అన్నారు.
విద్యతోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు
కుమ్మరి కుటుంబాల పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి ఐఏఎస్, ఐపీఎస్, వైద్యులు, ఇంజినీర్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లాలోని కుమ్మరి విద్యార్థులకు హాస్టల్ సదుపాయాలు, స్కాలర్‌షిప్‌లు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు. ప్రతి మండలంలో కనీసం పది మంది విద్యార్థుల విద్యాభివృద్ధికి సంఘం బాధ్యత తీసుకునేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు.

రాజకీయ, ఆర్థిక సాధికారతే లక్ష్యం
కుమ్మరులకు రాజకీయంగా తగిన ప్రాతినిధ్యం లభించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ నుంచి ఎంపీపీ, జడ్పీటీసీ స్థాయిల వరకు కుమ్మర సామాజిక వర్గానికి చెందిన నాయకులు ఎదిగేలా ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే కుమ్మరి కార్పొరేషన్ ద్వారా రూ.5 లక్షల వడ్డీలేని రుణాలు, రెండు ఎకరాల భూమి, ఇంటి స్థలం వంటి డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించాలని ప్రతిపాదించారు.
కష్టాల్లో ఉన్న ప్రతి కుమ్మరి కుటుంబానికి అండగా నిలవాలి
కుమ్మరి సంఘం కేవలం సమావేశాలు, తీర్మానాలకే పరిమితం కాకుండా, కష్టాల్లో ఉన్న ప్రతి కుమ్మరి కుటుంబానికి అండగా నిలిచే వేదికగా మారాలని నాయకులు ఆకాంక్షించారు. సంఘంలో ఐక్యతను పెంపొందిస్తూ వృత్తి అభివృద్ధి, విద్య, ఆర్థిక సాధికారత, రాజకీయ ప్రాతినిధ్యం కోసం నూతన జిల్లా కమిటీ సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు, జిల్లా కార్యవర్గానికి, వివిధ మండలాలు, గ్రామాల నుంచి హాజరైన కుమ్మర కులస్తులందరికీ నాయకులు పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

మహిళపై దాడి చేసిన నిందితులపై
చర్యలు తీసుకోవాలి

- నిర్లక్ష్యం వహించిన బషీరాబాద్ ఎస్ఐని సస్పెండ్ చేయాలి
- CITU జిల్లా కార్యదర్శి కే. శ్రీనివాస్ డిమాండ్

బషీరాబాద్ (వుదయం అక్టోబర్ 30):
మహిళా రైతుపై దాడికి పాల్పడిన నిందితులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్న బషీరాబాద్ ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని CITU వికారాబాద్ జిల్లా కార్యదర్శి కే. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బషీరాబాద్ ఎస్ఐ విఠల్ వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన కోరారు. బషీరాబాద్ మండలం గొట్టిగ ఖుర్ద్ గ్రామానికి చెందిన మహిళా రైతు తెలుగు రాజేశ్వరి (45)పై అక్టోబర్ 22న సాయంత్రం పొలం వద్ద దాడి జరిగినట్లు తెలిపారు. పొలంలో ఏరిన పత్తిని తరలించేందుకు వచ్చిన ట్రాక్టర్‌ను పక్క పొలం యజమానులు అడ్డుకోవడంతో వివాదం తలెత్తిందన్నారు. ఈ క్రమంలో రాజేశ్వరిపై దాడి చేసి, రాయితో నుదుటిపై కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయని పేర్కొన్నారు. ఆమెను కాపాడేందుకు ప్రయత్నించిన భర్త శివప్పపై కూడా దాడి చేసి చంపుతామని బెదిరించినట్లు తెలిపారు. ఈ ఘటనపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు కేసు నమోదు చేయకుండా కాలయాపన చేస్తున్నారని కే. శ్రీనివాస్ ఆరోపించారు. దాడికి పాల్పడిన వెంకటప్ప, గోవిందప్ప, కౌసల్యలపై వెంటనే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం చేయకపోతే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో TSMHPS రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ వాహబ్, MRPS జిల్లా ఉపాధ్యక్షులు ఫోన్ నర్సింలు, MSP జిల్లా ఉపాధ్యక్షులు డి. కృష్ణతో పాటు పలువురు ప్రజాసంఘాల నాయకులు, బాధితులు పాల్గొన్నారు.

అర్హులైన పట్టభద్రులు గడువులోగా
ఓటరుగా నమోదు చేసుకోవాలి



- మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

వెల్దండ అక్టోబర్ 30 (వుదయం)
అర్హులైన పట్టభద్రులందరూ గడువులోగా ఓటర్ నమోదు చేసుకోవాలని రంగారెడ్డి-హైదరాబాద్-మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను బి ఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని, పార్టీ బలపరిచే ఎమ్మెల్సీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పిలుపునిచ్చారు.మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు పుట్టా రాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో జైపాల్ యాదవ్ మాట్లాడుతూ పట్టభద్రుల ఓటర్ల నమోదు చేయించాలని కాంగ్రెస్ పార్టీపై ప్రజల వ్యతిరేకంగా ఉన్నారూ సొంత పార్టీ ఎమ్మెల్యేలే ప్రభుత్వంపై దాడి చేస్తున్నారని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420హామీలు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హామీలను నెరవేర్చ లేదు ప్రభుత్వంపై ఉద్యోగులు నిరుద్యోగులు కార్మికులు కర్షకులు సబండ వర్గాల ప్రజ లు వ్యతిరేకంగా ఉన్నారని ఆనాటి సీఎం కెసిఆర్ పాలన ను గుర్తు చేసుకుంటున్నారని ప్రతి ఓటు విలువైనదని, సమన్వయంతో పనిచేసి విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోవర్ధన్ మాజీ మార్కెట్ చైర్మన్ బాలయ్య నాయకులు జాంగిలి నిరంజన్ సర్పంచ్ కొండల యాదవ్ జంగిలి యాదగిరి శేఖర్ దేవేందర్ రాజు లచ్చిరాం రవి గౌడ్ చలి చీమల నిరంజన్ ప్రసాద్ ప్రభాకర్ శంకర్ నాయక్ అశోక్ దశరథం తదితరులు ఉన్నారు

నేరడగంలో ఖేత్ బచావో అభియాన్ (సాగు భూమి సంరక్షణ కార్యక్రమం) పై రైతులకు అవగాహన

మాగనూర్ అక్టోబర్ 30 (వుదయం న్యూస్)
ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ వ్యవసాయ భూముల సారవంతాన్ని కాపాడుకోవడం ప్రతి రైతు బాధ్యత అని తెలిపారు. అధిక రసాయన ఎరువుల వినియోగం తగ్గించి, సేంద్రియ ఎరువులు మరియు పచ్చిరొట్ట ఎరువులను వినియోగించడం ద్వారా నేల ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని సూచించారు. నేలలో సేంద్రియ కర్బనం (Soil Organic Carbon) శాతం పెరగడం వల్ల నేలలో నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం పెరిగి, సూక్ష్మజీవుల వృద్ధికి అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుందని వివరించారు. పశువుల ఎరువు, కంపోస్టు, పచ్చిరొట్ట ఎరువుల వినియోగంతో నేలలో సేంద్రియ కర్బనాన్ని పెంచుకోవచ్చని తెలిపారు.

అలాగే వరి కోత అనంతరం మిగిలిన పంట కొయ్యలను కాల్చడం వల్ల నేలలోని ఉపయోగకరమైన సూక్ష్మజీవులు నశించడంతో పాటు సేంద్రియ పదార్థాలు, పోషకాలు తగ్గుతాయని, వాయు కాలుష్యం కూడా ఏర్పడుతుందని వివరించారు. పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో కలియదున్నడం లేదా కంపోస్టుగా మార్చి వినియోగించడం ద్వారా భూసారాన్ని కాపాడుకోవచ్చని సూచించారు.పంటల మార్పిడిలో భాగంగా వరి తర్వాత శనగ, పెసర, మినుము వంటి పప్పుధాన్యాల పంటలను సాగు చేయడం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు రైతులకు అదనపు ఆదాయం లభించే అవకాశం ఉంటుందని తెలిపారు. పప్పుజాతి పంటల వేర్లపై ఉండే రైజోబియం బాక్టీరియా వాతావరణంలోని నత్రజనిని స్థిరీకరించి నేల సారవంతాన్ని పెంచడంలో సహాయపడుతుందని వివరించారు.ప్రకృతి వ్యవసాయ పద్ధతులైన జీవామృతం, ఘనజీవామృతం తయారీ మరియు వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. స్థానికంగా లభించే సహజ వనరులను వినియోగించుకోవడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు నేలలో జీవవైవిధ్యాన్ని పెంపొందించుకోవచ్చని సూచించారు.నేలను కాపాడితేనే భవిష్యత్ వ్యవసాయం సురక్షితంగా ఉంటుంది.కాబట్టి ప్రతి రైతు పంట అవశేషాలను కాల్చకుండా, సేంద్రియ పదార్థాల వినియోగం పెంచుతూ, పంటల మార్పిడిని పాటిస్తూ సాగు భూమి సంరక్షణలో భాగస్వామి కావాలని మండల వ్యవసాయ అధికారి పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అనిల్, గ్రామ సర్పంచ్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తూ నీట మునిగి వ్యక్తి మృతి...

(వుదయం ప్రతినిధి)పాపన్నపేట, అక్టోబర్ 30
ప్రమాదవశాత్తూ నీట మునిగి ఓ వ్యక్తి మృతిచెందిన చెందిన సంఘటన ఏడుపాయల చెక్ డ్యాంలో శుక్రవారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...పాపన్నపేట గ్రామానికి చెందిన ఆకుల క్రిష్ణ(30) కూలీ పనులు చేస్తూ జీవితం గడుపుతున్నాడు. గురువారం రాత్రి సమయంలో ఏడుపాయల వద్ద ఉన్న తన తల్లి అంజమ్మ వద్దకు వెళ్లాడు.శుక్రవారం ఉదయం స్నానం చేసేందుకు ఏడుపాయల చెక్ డ్యాం వద్దకు వెళ్లి చెక్ డ్యాంలో స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తూ నీటిలో మునిగి గల్లంతయ్యాడు.అక్కడే ఉన్న స్థానికులు గమనించి కుటుంబీకులకు, పోలీసులకు సమాచారం అందించగా వారు అక్కడికి చేరుకుని గజ ఈతగాళ్ల సాయంతో గాలించింగ క్రిష్ణ మృతదేహం లభ్యమైంది.మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి మృతుడి తల్లి అంజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

765డీజీ రోడ్డు అధికారుల నిర్లక్ష్యం..

నేలపై వదిలేసిన త్రీఫేస్ కేబుల్..
నిజాంపేటవుదయం ప్రతినిధి అక్టోబర్ 30
మండలం కేంద్రంలోని చిరుక వాగు వద్ద 765 డీజిల్ రోడ్డు అధికారులు రోడ్డు ఇరువైపులా చెట్ల మొక్కల కోసం బోరు వేయించడం జరిగింది. ఈ నేపథ్యంలో బోరు మోటర్ కరెంటు కలెక్షన్ కోసం త్రీఫేస్ లైన్ ను భూమిపై వదిలేయడం జరిగింది. దీంతో వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులు ఇబ్బందులు గురవుతున్నారు. ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆర్ అండ్ బి రోడ్డు అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.





హయత్‌నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమం ప్రారంభం

హయత్‌నగర్, అక్టోబర్ 30: హయత్‌నగర్ కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ హాల్‌లో హయత్‌నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.
ఈ కార్యక్రమాన్ని బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ పల్లె లింగంగౌడ్ గారు ప్రారంభించారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్రీ ఏముల రామ్మోహన్ మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమం ఈ రోజు (అక్టోబర్ 30) మరియు రేపు (అక్టోబర్ 31) కూడా కొనసాగుతుందని, అవసరాన్ని బట్టి సోమవారం కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన న్యాయవాదులు, కోర్టుకు విచారణ నిమిత్తం వచ్చే క్లయింట్లు, కోర్టు సిబ్బంది మరియు పోలీసు సిబ్బంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీ పంతుల ప్రవీణ్ కుమార్, జాయింట్ సెక్రటరీ శ్రీ ముకేష్ దుబే, లేడీ రిప్రజెంటేటివ్ శ్రీమతి భార్గవి మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.
అదేవిధంగా ఏజీపీ శ్రీ సురేందర్ రెడ్డి, సీనియర్ కౌన్సిల్ శ్రీ మడుపు శశి కాంత్,Santhosh kumar Goud ,రాంబాబు మరియు పలువురు న్యాయవాదులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఎల్నినో ప్రభావంపై రైతులకు అవగాహన

- ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యమివ్వాలి.. నీరు, విద్యుత్తును పొదుపుగా వినియోగించాలి

దౌల్తాబాద్, అక్టోబరు 30 (వుదయం): ఎల్నినో ప్రభావంతో భవిష్యత్తులో ఎదురయ్యే వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు సూచించారు. సాగు, తాగునీటిని పొదుపుగా వినియోగించడంతో పాటు విద్యుత్తును వృథా చేయకుండా అవసరమైన మేరకే వాడుకోవాలని అవగాహన కల్పించారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బిజ్జూరి రవికుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం దౌల్తాబాద్ మండలం గోవిందాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనుల వద్ద తెలంగాణ సాంస్కృతిక సారథి దుబ్బాక బృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కళాకారులు మాటలు, పాటలు, ఆటల రూపంలో ఎల్నినో ప్రభావం, నీటి వనరుల సంరక్షణ, విద్యుత్తు పొదుపు, ఆరుతడి పంటల సాగు ఆవశ్యకతపై గ్రామస్థులకు వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో పండించే ఆరుతడి పంటల సాగుకు రైతులు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.
కళాకారులు వీరే
దుబ్బాక తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం తరపున టీమ్‌లీడర్ బిట్లఎల్లయ్యతో పాటు ఆస రామారావు, కమ్మరి నర్సయ్య, పిల్లుట్లప్రకాశ్, జినుకదేవదాసు, తుమ్మల ఎల్లయ్య, సందుర్లశేఖర్ కళాప్రదర్శన లో పాల్గొన్నారు.

పాగుంట జాతరకు వైభవంగా ఏర్పాట్లు!

బ్రహ్మోత్సవాల పోస్టర్, ఆహ్వాన పత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

కేటీ దొడ్డి అక్టోబర్ 30 (వుదయం బ్యూరో) కేటీ దొడ్డి మండలం పాగుంట (వెంకటాపురం) గ్రామంలోని శ్రీశ్రీశ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. నవంబర్ 9 నుంచి మూడు రోజులపాటు జరిగే వార్షిక జాతర పోస్టర్లు, ఆహ్వాన పత్రికను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ పురేందర్ ఎమ్మెల్యేకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు.
మూడు రోజులు.. మూడు ప్రత్యేక ఉత్సవాలు నవంబర్ 9న సోమవారం స్వామి వారి కల్యాణ మహోత్సవం, 10న మంగళవారం రథోత్సవం, 11న బుధవారం పల్లకీ సేవ నిర్వహించనున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగొద్దు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని సూచించారు. వివిధ రాష్ట్రాల నుంచి వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. తాగునీరు, పారిశుధ్యం, రవాణా తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్వాహకులకు సూచించారు. జాతరను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని కోరారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు తిమ్మారెడ్డి, మాజీ సర్పంచ్ అంజనేయులు, మాజీ కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు, మాజీ ఆలయ కమిటీ డైరెక్టర్ అభిలాష్, నాయకులు అజయ్, గోవిందు, చంద్రశేఖర్ రెడ్డి, ఆలూర్ రామయ్య శెట్టి, కురమన్న, ప్రవీణ్, ధర్మనాయుడు, గోపి, వీరేష్, ఆలయ ఈఓ పురేందర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాద్వార్ ప్రతి నీటి చుక్క పొదుపు చెయ్యాలి

వుదయం ప్రతినిధి) మరికల్ మండల పరిధిలోని మాద్వార్ గ్రామంలో నీటి సమస్య యొక్క ఉండడంతో ఆ గ్రామ సర్పంచ్ మొగులయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఒక్క నీటి చుక్క పొదుపు చేయాలని గ్రామస్తులకు సూయించారు ఏలినో ప్రభావం వల్ల వర్షాలు సరిగా పడకపోవడంతో వర్షాకాలం బోర్లలో నీటి ప్రాబ్లం ఎక్కువ ఉన్నది అందుకోసం రాబోయే వేసే కాలంలో నీటి ఎద్దడి ఎక్కువగా ఉంటుందని ఆయన అన్నారు ప్రతి ఒక్కరు నీటిని పొదుపు చేసుకోవాలని లేదంటే త్రాగునీరు శ్రీవారి ఇబ్బందులకు గురవుతామని ఆయన తెలిపారు

రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

మహబూబ్‌నగర్ సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్. రైతులకు రూ.2 లక్షల వరకు ఏకకాలంలో రుణమాఫీ: ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డిరైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, వారు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.
శుక్రవారం మహబూబ్‌నగర్ నగరంలోని మార్కెట్ యార్డులో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో వ్యవసాయ రంగం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు.
గతంలో వ్యవసాయం రైతులకు భారంగా ఉండేదని, రైతుల కష్టానికి తగిన ప్రతిఫలం అందించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అర్హులైన రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల వరకు పంట రుణమాఫీ అమలు చేసి రుణభారం నుంచి ఉపశమనం కల్పించిందన్నారు. సన్నవడ్లు పండించే రైతులకు క్వింటాలుకు అదనంగా రూ.500 బోనస్ అందిస్తూ ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు.
ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.
మరోవైపు పేద ప్రజలకు పోషక విలువలతో కూడిన నాణ్యమైన ఆహారం అందించాలనే లక్ష్యంతో రేషన్ కార్డుదారులకు ప్రతి ఒక్కరికీ నెలకు ఆరు కిలోల సన్న బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఆర్థిక భరోసా కల్పించడం, పేద కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడం ప్రజా ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యతలని యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్లు ప్రశాంత్, రమేష్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ యాదవ్, పీర్ మహ్మద్ సాధిక్, మార్కెట్ యార్డు కార్యదర్శి అనిత తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల అభివృద్ధిపై మాజీ ఎమ్మెల్యేకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సవాల్

- *పదేళ్లలో మీరు చేసిన అభివృద్ధి ఏంటి?
- *15 రోజుల్లో రూ.25 కోట్ల డీడీ కట్టాలి.. ఎమ్మెల్యే సవాల్
- *పదేళ్లలో రూ.80 కోట్లు.. మూడేళ్లలో రూ.325 కోట్ల నిధులు తెచ్చాం
- *జడ్చర్ల అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?
- *ట్రిపుల్ ఐటీ, యంగ్ ఇండియా స్కూల్ కనిపించడం లేదా?
- *వంద పడకల ఆసుపత్రి భూములపై ఆధారాలు చూపించాలి
- *మూడుసార్లు ఎమ్మెల్యేగా ఉండి జడ్చర్లకు ఏం చేశారు?
- *అభివృద్ధిపై చర్చిద్దాం.. విమర్శలకు ఆధారాలు చూపించండి
- *జడ్చర్ల ప్రజల తరపున మాజీ ఎమ్మెల్యేను ప్రశ్నిస్తున్నా: అనిరుధ్ రెడ్డి

జడ్చర్ల, అక్టోబర్ 30, వుదయం జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధి, వంద పడకల ఆసుపత్రి నిర్మాణం, నిధుల మంజూరు తదితర అంశాలపై మాజీ ఎమ్మెల్యే చేస్తున్న విమర్శలపై జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డిగారు ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జడ్చర్లలో వంద పడకల ఆసుపత్రి నిర్మించి, దానికి కనీసం రోడ్డు సౌకర్యం కల్పించకుండా ఎలా నిర్మాణం చేపట్టారని మాజీ ఎమ్మెల్యేను ప్రశ్నించారు. ఆసుపత్రికి సంబంధించిన అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ ఎలా జరిగింది? మాజీ ఎమ్మెల్యే సోదరి సద్దనమ్మ పేరుపై అసైన్డ్ భూమి ఎలా వచ్చిందని ప్రశ్నిస్తే, ఇప్పటివరకు ఎలాంటి ఎన్ఓసీ లేదా సంబంధిత ఆధారాలు చూపించలేదని విమర్శించారు. ఈ వ్యవహారంపై ఆమె కోర్టును ఆశ్రయించి స్టే తీసుకొచ్చారని పేర్కొన్నారు. దీనికి సంబంధించిన తుది న్యాయపోరాటంలో తాను గెలిచి తీరుతానని, వంద పడకల ఆసుపత్రికి రోడ్డు సౌకర్యం కల్పిస్తానని స్పష్టం చేశారు.
ఆసుపత్రికి వెళ్లాలంటే జడ్చర్ల మున్సిపాలిటీ ప్రజలు ఆటో చార్జీలు భరించి వెళ్లాల్సిన పరిస్థితి ఉందని, ప్రజలకు ఉపయోగపడాల్సిన ఆసుపత్రిని నాలాలో నిర్మించడం, జరిగిన మరియు మున్సిపాలిటీ అనుమతుల విషయంలో ఉన్న అంశాలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో సిబ్బంది కొరత ఉందని ఇప్పుడు మాట్లాడుతున్నారని, కనీసం రోగులు ఆసుపత్రికి చేరుకునేందుకు రోడ్డు సౌకర్యం లేకపోతే రోగుల సంఖ్య ఎలా పెరుగుతుందని ప్రశ్నించారు. గతంలోనే జడ్చర్ల పట్టణం నడిబొడ్డున ఉన్న ఎంసీహెచ్ కార్యాలయ స్థలంలో ఆసుపత్రి నిర్మించి ఉంటే ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉండేదని అభిప్రాయపడ్డారు.
క్రిటికల్ కేర్ సెంటర్ నిర్మాణంపై కూడా మాజీ ఎమ్మెల్యే అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఈ అంశంపై అధికారులను అడిగితే ప్రభుత్వ మార్గదర్శకాలు, సూచనల ప్రకారమే క్రిటికల్ కేర్ సెంటర్ నిర్మాణం చేపట్టాల్సి ఉందని వివరించారని తెలిపారు. కనీసం ప్రభుత్వ మార్గదర్శకాలు తెలుసుకోకుండా విమర్శలు చేయడం మాజీ ఎమ్మెల్యే అసమర్థతకు నిదర్శనమని ఎద్దేవా చేశారు.
అదేవిధంగా, ఆసుపత్రికి సంబంధించిన 3.22 గుంటల భూమి విషయంలో మాజీ ఎమ్మెల్యే అడిగినట్లుగా తాను ఇప్పటికే సిద్ధంగా ఉన్నానని, అందుకు సంబంధించి ₹25 కోట్ల డీడీ కట్టి చూపించాలని సవాల్ విసిరారు. 15 రోజుల గడువు ఇస్తున్నానని, ఆలోపు ₹25 కోట్ల డీడీ కట్టి వాట్సాప్‌లో ఆధారాలు పెట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తారని హెచ్చరించారు.
ఫ్యాక్టరీని మూసివేయిస్తానని గతంలో హామీ ఇచ్చిన మీరు ఏం చేశారని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే కుమారుడు తన గ్రామానికి వచ్చి ఫ్యాక్టరీని మూసివేయిస్తామని చెప్పారని, మరి ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీశారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జడ్చర్లకు వచ్చినప్పుడు ఏం నిధులు తీసుకొచ్చారని ప్రశ్నిస్తున్నారని, ఉద్దండాపూర్ భూనిర్వాసితుల కోసం సుమారు ₹650 కోట్ల నిధులు, మిడ్జిల్, ఊర్కొండ మండలాల్లోని ప్రతి గ్రామానికి ₹50 లక్షల చొప్పున ఎస్‌డీఎఫ్ నిధులు, ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి ₹10 కోట్లు, మిడ్జిల్ అంబేద్కర్ కళాభవన్‌కు ₹1.90 కోట్ల నిధులు మంజూరు చేయించడం కనిపించడం లేదా అని ప్రశ్నించారు.
అభివృద్ధి విషయంలో గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్న తేడాను గణాంకాలతో వివరిస్తూ.. 2014 నుంచి 2023 వరకు మాజీ ఎమ్మెల్యే హయాంలో కేవలం ₹80 కోట్ల ఆర్అండ్‌బీ నిధులు మాత్రమే తీసుకురాగా, తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన మూడేళ్లలోనే ₹325 కోట్ల ఆర్అండ్‌బీ నిధులు మంజూరు చేయించామని తెలిపారు.
జడ్చర్లకు ట్రిపుల్ ఐటీ తీసుకొచ్చింది తమ ప్రభుత్వ కృషేనని, బాలానగర్ మండలం పెద్దాయపల్లి సమీపంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల, నవోదయ విద్యాలయం మంజూరు చేయించడం నియోజకవర్గ విద్యారంగ అభివృద్ధిలో కీలక అడుగులని పేర్కొన్నారు. ఇవన్నీ మాజీ ఎమ్మెల్యేకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.
బాలానగర్-గంగాపూర్ రోడ్డు గురించి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గత . . .

చిన్నంబావి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

- రైతుల కష్టాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా
- అధికారులకు వినతిపత్రం అందజేసిన వివిధ గ్రామాల సర్పంచులు

చిన్నంబావి మండలం 30 వుదయం రిపోర్టర్

చిన్నంబావి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, రైతులను ఆదుకోవాలని మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనరల్ బాడీ మీటింగ్ లో అన్ని గ్రామాల సర్పంచులు డీఎల్‌పీఓ రఘునాథ్ రెడ్డికి, ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. మండలం లోని రైతులు ఎదుర్కొంటున్న కరువు పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, తక్షణమే సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. రైతుల పరిస్థితిని పరిగణనలోకి తీసుకోవాలి మండలంలో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని చిన్నంబావిని కరువు మండలంగా ప్రకటించేందుకు అధికారులు చొరవ చూపాలని సర్పంచులు విజ్ఞప్తి చేశారు. వినతి పత్రాన్ని ఉన్నతాధికారుల ద్వారా ప్రభుత్వానికి పంపించి, రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. కరువు పరిస్థితులపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, రైతులకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందజేసిన వివిధ గ్రామాల సర్పంచులు. ఈ కార్యక్రమంలో గూడెం సర్పంచ్ కొత్త వెంకట్ రెడ్డి, చెల్లెపాడు సర్పంచ్ నరసింహ, చిన్నమారూర్ సర్పంచ్ మద్దూరి శంకర్, కాలూరు సర్పంచ్ పెబ్బేటి లీలావతి మహేశ్వర్ రెడ్డి, కొప్పునూరు సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న, బెక్కెం సర్పంచ్ కమలాబాయి కమల్ సింగ్, చిన్నంబావి సర్పంచ్ పసుపుల దివ్యశ్రీ రంజిత్ కుమార్, పెద్దదగడ సర్పంచ్ ఉడుతల భాస్కర్, చిన్నదగడ సర్పంచ్ గంగాధర్ యాదవ్, పెద్దమారూర్ సర్పంచ్ జయమ్మ లక్ష్మయ్య, మియాపూర్ సర్పంచ్ ఓడే ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు యూనివర్సిటీ ముట్టడి విజయవంతం

సెమిస్టర్ పరీక్షల తేదీలు పొడిగిస్తామని యూనివర్సిటీ అధికారుల హామీ

మహబూబ్ నగర్ అక్టోబర్30(వుదయం ప్రతినిధి) పాలమూరు యూనివర్సిటీ పరిధిలో నవంబర్ 6 నుంచి నిర్వహించనున్న డిగ్రీ సెమిస్టర్ పరీక్షల షెడ్యూల్‌ను వెంటనే పొడిగించాలని డిమాండ్ చేస్తూ ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో చేపట్టిన పాలమూరు యూనివర్సిటీ ముట్టడి ధర్నా విజయవంతమైంది.ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ బృందం పాలమూరు యూనివర్సిటీకి చేరుకుని విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం యూనివర్సిటీ ఆడిట్ సెంటర్ అధికారి చంద్ర కిరణ్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. విద్యార్థుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పరీక్షల తేదీలను పొడిగిస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఎస్ ఎఫ్ ఐ బృందం మాట్లాడుతూ ఆరు నెలల వ్యవధిలో నిర్వహించాల్సిన సెమిస్టర్ పరీక్షలను కేవలం నాలుగు నెలల్లోనే నిర్వహించాలనే నిర్ణయం విద్యార్థులపై తీవ్ర ఒత్తిడిని పెంచుతుందని అన్నారు. సిలబస్ పూర్తికాకుండా, పరీక్షలకు సిద్ధమయ్యేందుకు తగిన సమయం ఇవ్వకుండా పరీక్షలు నిర్వహించడం విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడటమేనని పేర్కొన్నారు.వెంటనే నవంబర్ 6 పరీక్షల షెడ్యూల్‌ను మార్చి, విద్యార్థులకు తగిన ప్రిపరేషన్ సమయం కల్పించాలని, సిలబస్ పూర్తయిన తర్వాతే పరీక్షలు నిర్వహించాలని, మొదటి సంవత్సరం విద్యార్థులకు రోల్ నంబర్లు కేటాయించిన తర్వాతే పరీక్షల ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాలతో చర్చించకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం మానుకోవాలని కోరారు.యూనివర్సిటీ అధికారులు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి అధికారికంగా కొత్త పరీక్షల షెడ్యూల్ విడుదల చేయాలని ఎస్ ఎఫ్ ఐ బృందం డిమాండ్ చేసినట్లు వారు తెలిపారు. హామీ అమలు కాకపోతే భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ పాలమూరు యూనివర్సిటీ కార్యదర్శి బత్తిని రామ్, ఉమ్మడి మహబూబ్‌నగర్ రాష్ట్ర కమిటీ నాయకులు నరహరి, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు శ్రీనాథ్, నారాయణపేట జిల్లా అధ్యక్షులు భాను ప్రసాద్, నాయకులు, విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గాంధీ నగర్ లో ఎమ్మెల్యే ఆదేశాలతో దీర్ఘకాలిక చెత్త సమస్యకు పరిష్కారం!

తాండూరు అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి) తాండూరు పట్టణంలోని గాంధీనగర్ ప్రాంతవాసులకు గత కొంతకాలంగా వేధిస్తున్న దీర్ఘకాలిక సమస్యకు స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చొరవతో తక్షణ పరిష్కారం లభించింది.
తాండూరు పట్టణంలో ప్రతి మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజబాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే 'మార్నింగ్ వాక్' కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో పోట్లిమహారాజ్ కాంప్లెక్స్ ముందు, గాంధీనగర్‌లోని అంగన్వాడీ కేంద్రం ప్రక్కన పెద్ద ఎత్తున పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు.

ఈ సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, సదరు ప్రాంతంలో పేరుకుపోయిన చెత్తను తక్షణమే తొలగించి, పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని సంబంధిత మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో రంగంలోకి దిగిన మున్సిపల్ సిబ్బంది, ఆ ప్రాంతంలోని చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగించి శుభ్రపరిచారు.
ఎంతోకాలంగా దుర్గంధంతో వేధిస్తున్న సమస్య తీరడంతో గాంధీనగర్ కాలనీవాసులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి, మున్సిపల్ పాలకవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఢిల్లీ ర్యాలీకి కేశంపేట కాంగ్రెస్ శ్రేణులు

-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జెండా ఊపి బస్సు ప్రారంభం

కేశంపేట: భారత ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించనున్న ర్యాలీకి కేశంపేట మండల కాంగ్రెస్ నాయకులు బయలుదేరారు. రాజ్యసభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ ర్యాలీలో పాల్గొనేందుకు వెళ్తున్న బస్సును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జెండా ఊపి ప్రారంభించారు. కేశంపేట మండల పార్టీ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్ ఆధ్వర్యంలో మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఢిల్లీకి పయనమయ్యారు. వీరిలో నిర్దవెల్లి సర్పంచ్ చెదురవల్లి భాస్కర్ గౌడ్, బొదునంపల్లి సర్పంచ్ ఎదిరే నాగేశ్వర్, మంగళగూడ సర్పంచ్ కొట్టం నరేందర్ రెడ్డి, నాయకులు బీస కరుణాకర్ రెడ్డి, హరీశ్వర్ రెడ్డి, భీమయ్య తదితరులు ఉన్నారు. ఎన్నికల సంఘం పనితీరు, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ అంశాలను ప్రధానంగా ప్రస్తావిస్తూ నిర్వహించనున్న ఈ ర్యాలీలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నట్లు నాయకులు తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల సంఘం స్వతంత్రత, నిష్పాక్షికత ఎంతో ముఖ్యమని, ఈ అంశాలపై తమ నిరసన గళాన్ని ఢిల్లీ వేదికగా వినిపించేందుకు బయలుదేరినట్లు వారు పేర్కొన్నారు.

జనగణన ఫేజ్–2 పై అధికారుల క్షేత్రస్థాయి పర్యవేక్షణ

కొత్త నివాసాలు,జనాభా మార్పుల పై అధికారుల ఆరా

వుదయం ప్రతినిధి కీసర,అక్టోబర్ 30: జనగణన ఫేజ్-2లో భాగంగా కేటాయించిన ప్రాంతాల్లో జనాభా పెరుగుదల,కొత్త నివాస గృహాల వివరాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించాలని డిప్యూటీ కమిషనర్ వాణీ రెడ్డి శుక్రవారం బిల్ కలెక్టర్లు,సంబంధిత కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు.గతంలో నమోదైన జనాభాతో పోల్చి ప్రస్తుతం కొత్తగా ఏర్పడిన నివాసాలు ,అదనపు ఇళ్ల నిర్మాణాలు,కొత్తగా నివాసం ఏర్పరచుకున్న కుటుంబాలు,జనాభాలో వచ్చిన మార్పులను ప్రత్యక్షంగా పరిశీలించి వాస్తవ వివరాలను నమోదు చేయాలని సూచించారు.
క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేసిన అనంతరం సమగ్ర వివరాలతో సంబంధిత అధికారులకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

హోమీ జె. భాభా జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.



కాప్రా (వుదయం ప్రతినిధ అక్టోబర్ 30 భారత అణు విజ్ఞాన శాస్త్ర పితామహుడు, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ హోమీ జెహంగీర్ భాభా జయంతి సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. భారతదేశాన్ని అణు విజ్ఞాన రంగంలో ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడంలో హోమీ జె. భాభా చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ శాస్త్ర సాంకేతిక రంగ అభివృద్ధికి ఆయన అందించిన సేవలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు.
భారతదేశ అణు పరిశోధనలకు పునాది వేసి, దేశ శాస్త్ర సాంకేతిక ప్రగతికి విశేష కృషి చేసిన మహనీయుడు హోమీ జె. భాభా అని కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని యువత శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు మాజీ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఢిల్లీ సభకు సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ శ్రేణులు

చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలిన నాయకులు, కార్యకర్తలు

సంగారెడ్డి, వుదయం: ఢిల్లీలో నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ సభకు సంగారెడ్డి జిల్లా నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. జిల్లా డీసీసీ అధ్యక్షుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రతి నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు.జిల్లాలోని వివిధ నియోజకవర్గాల నుంచి బస్సుల ద్వారా సుమారు 500 మంది, రైళ్లు, విమానాల ద్వారా మరో 300 మంది కలిపి దాదాపు 800 మంది ఢిల్లీ సభకు తరలివెళ్లినట్లు నాయకులు తెలిపారు. జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు ఢిల్లీకి చేరుకుంటుండటంతో పార్టీ నాయకుల్లో ఉత్సాహం నెలకొంది.

చక్కని ఆరోగ్యం

పనీర్ అంటే మీకు ఇష్టమా!

శాకాహారులకు, ఫిట్‌నెస్ ప్రియులకు పనీర్ ఎంతటి ఇష్టమైన ఆహారమో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కానీ ఇటీవల మార్కెట్‌లో పాలతో కాకుండా రసాయనాలు, నూనెలు, పిండి పదార్థాలతో తయారు చేసే కృత్రిమ(నకిలీ) పనీర్ విపరీతంగా పెరిగిపోయింది. దీన్ని కొనుగోలు చేస్తే ఇంటిల్లిపాదీ తీవ్ర అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉంది. మరి దాని నాణ్యతను ఎలా గుర్తించాలో తెలుసా?

అసలైన పనీర్‌ను స్వచ్ఛమైన పాలను విరగ్గొట్టి ఇల్లాళ్లు తయా ఇంటిల్లిపాది అవసరా

రుచేస్తారు. కృత్రిమ పనీర్‌ను పాలకు బదులుగా తక్కువ నాణ్యత గల వెజిటబుల్ ఆయిల్, పిండి పదార్థాలు, డిటర్జెంట్లు, యూరియా, సల్ఫ్యూరిక్ యాసిడ్ వంటి రసాయనాలను ఉపయోగించి చేస్తారు. ఇందులో కలిపే డిటర్జెంట్, యూరియా వంటి కెమికల్స్ కాలేయం, కిడ్నీలపై అధిక ఒత్తిడిని పెంచి వాటి పనితీరును దెబ్బతీస్తాయి. ఇందులో వాడే పామాయిల్, హైడ్రోజనేటెడ్ ఫ్యాట్స్ వల్ల రక్తంలో చెడు కొలెస్ట్రాల్ వేగంగా పెరిగి గుండె సంబంధిత సమస్యలు వస్తాయి. దీర్ఘకాలంలో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ముప్పు ఎక్కువే.

అసలైన పనీర్, చేతితో పట్టుకుని నలిపినప్పుడు మెత్తగా ఉండి ముక్కలుగా విరిగిపోతుంది. పాలు, మీగడ వంటి సహజమైన వాసన, రుచిని కలిగి ఉంటుంది. కృత్రిమ పనీర్‌ని ఇలా చేస్తే రబ్బరులా సాగుతుంది లేదా చాలా గట్టిగా ఉంటుంది. పుల్లటి, సబ్బు/కెమికల్ వాసన వస్తుంది. రుచి కూడా అసహజంగా ఉంటుంది.

పనీర్ ముక్కను నీటిలో వేసి బాగా మరిగించి, చల్లారనివ్వండి. ఆ తర్వాత దానిపై కొన్ని చుక్కల అయోడిన్ టింక్చర్ వేయాలి. అప్పుడు నీలం, నలుపు రంగుల్లోకి మారితే అది గంజి కలిపిన నకిలీ పనీర్ అని అర్థం.

పనీర్‌ను నీటిలో మరిగించి చల్లార్చాకా అందులో కొద్దిగా కందిపప్పు పొడినో, సోయాబీన్ పౌడర్‌నో కలపండి. 10 నిమిషాల తర్వాత అది లేత ఎరుపు, గులాబీ రంగుల్లోకి మారితే, అందులో డిటర్జెంట్, యూరియా కలిపినట్లు నిర్ధారించుకోవచ్చు.

పనీర్ కొనేముందు ప్యాకెట్ వెనక ఉన్న వివరాలు చదవండి. ఎఫ్ఎస్ఎస్ఏఐ నిబంధనల ప్రకారం.. పాలకు బదులుగా ఇతర ప్రత్యామ్నాయాలు వాడితే ప్యాకెట్‌పై అనలాగ్ పనీర్ లేదా లిమిటేషన్ పనీర్ అని రాసి ఉంటుంది. అటు వంటి వాటికి దూరంగా ఉండటం మంచిది.

ఏ నీళ్లు తాగుతున్నారు!

లను తీర్చడమే కాదు... రానున్న ముప్పుని ముందే పసిగట్టి తగినన్ని జాగ్రత్తలూ తీసుకోవాలి. అలా ఇప్పటికే తుపాను, భారీ వర్షాల ప్రభావంతో వచ్చే వాతావరణ మార్పులకు అనారోగ్యాల పాలవకుండా ఈ నియమాలు పాటించాలి. భారీవర్షాలు, తుపాను ప్రభావానికి తాగునీరు కలుషితమయ్యే అవకాశాలు ఎక్కువ. దీనికితోడు విద్యుత్ అందుబాటులో లేక ఫిల్టర్లు వంటివీ పనిచేయకపోవచ్చు. ఇలాంటప్పుడు తాగే నీటిని తప్పనిసరిగా కాచి చల్లార్చిన తర్వాతే తాగాలి.

ఈ సమయంలో వీలైనంతవరకూ వేడి వేడి ఆహారాన్ని తీసుకోవాలి. వంటకాలపై ఈగలు, దోమలు వాలకుండా పాత్రలపై మూతలు ఉంచాలి. బయట నుంచి తీసుకొచ్చే కూరగాయలు, ఆకుకూరలు... వంటివన్నీ ఉప్పు, వినెగర్ కలిపిన నీళ్లతో శుభ్రం చేయాలి.

ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా ఇంటికి వచ్చినవెంటనే కాళ్లూ చేతులూ శుభ్రంగా కడుక్కోవడం, ఆపై తడి లేకుండా చూసుకోవడం అవసరం. వ్యాధి నిరోధకశక్తిని పెంచడానికి అల్లం టీ, పసుపు పాలు, మిరియాలు వేసిన వంటకాలు ఎక్కువగా తీసుకోవాలి.

తడి చేతులతో స్విచ్‌బోర్డులను తాకొద్దు. బలహీనంగా ఉన్న చెట్ల దగ్గరకు పిల్లలను పంపించొద్దు.

అరటిపండుతో అన్నీ లాభాలే..

సీజన్ ఏదైనా అందుబాటులో ఉండే పండు అరటిపండు. అరటిపండుతో ఆరోగ్య ప్రయోజనాలు మెండుగా ఉన్నాయి. అందుకే మధుమేహం లేనివాళ్లు ప్రతిరోజు ఒక అరటిపండైనా తీసుకోవాలని వైద్యులు చెబుతుంటారు. అరటిపండులో కార్బోహైడ్రేట్స్, ప్రొటీన్స్ పుష్కలంగా ఉంటాయి. సులభంగా జీర్ణమవుతుంది. మలబద్ధకం ఉన్నవారికి చాలా మేలు చేస్తుంది. అజీర్తి ని పోగొడుతుంది. మరి ఇంతటి ప్రత్యేకతలున్న అరటిపండు ఆరోగ్యానికి చేసే మేలు ఏంటో తెలుసుకుందాం... అరటిపండులో పొటాషియం ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఇది ఎముకలు, దంతాలకు చాలా మంచిది. శరీర కండరాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. అరటిపండులో ఉండే పోషకాలు ఆస్తమా, అధిక రక్తపోటు, క్యాన్సర్‌ను నివారిస్తాయి. కిడ్నీల ఆరోగ్యానికి కూడా అరటిపండు ఉప కరిస్తుంది.

వారానికి రెండు లేదా మూడు అరటి పండ్లు తినడంవల్ల కిడ్నీ సంబంధిత జబ్బుల బారినపడే ముప్పు నుంచి తప్పించుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. అరటిపండులో పీచుపదార్థం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి మలబద్ధకానికి మంచి మందు. రోజుకో అరటిపండు తింటే ఈ సమస్య తగ్గిపోతుంది. అరటిపండులో కొవ్వులు తక్కువ మోతాదులో ఉంటాయి. బరువు తగ్గాలనుకునేవారు తినవచ్చు. ఇందులో ఉండే పిండిపదార్థం కడుపు నిండిన భావన కలిగించి, ఆకలిని తగ్గిస్తుంది. అరటిపండు పేగులను ఉత్తేజపరుస్తుంది. దీనివల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అరటి పండులో ఉండే 'బాన్‌లెక్' అనే రసాయనానికి ఎయిడ్స్ వైరస్‌పై పోరాడే శక్తి ఉంది. లెక్టిన్ రసాయనం వైరస్‌ను శరీరంలో ప్రవేశించకుండా అడ్డుకుని ఇన్‌ఫెక్షన్‌ను నిరోధిస్తుంది. అరటిపండులో ఉండే ట్రిప్టోఫాన్ అనే అమైనో యాసిడ్ శరీరంలో ప్రవేశించగానే సెరటోనిన్‌గా మారుతుంది. తద్వారా ఒత్తిడి తగ్గుతుంది. మానసిక ప్రశాంతత కలుగుతుంది. రాత్రిపూట పాలతో కలిపి తీసుకుంటే నిద్ర బాగా పడుతుంది.

నోరు ఆరోగ్యంగా ఉండాలంటే..!

ఆయిల్ పుల్లింగ్ ప్రక్రియ ద్వారా బోలెడన్ని ప్రయోజనాలు చేకూరతాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో మన వంటింట్లో ఉండే కొన్ని రకాల నూనెలతో నోటిని పుక్కిలించడం వల్ల నోరు శుభ్రపడడమే కాదు.. ఇతర ఆరోగ్య ప్రయోజనాలూ చేకూరతాయని వారు సూచిస్తున్నారు. మన నోట్లో వందల సంఖ్యలో సూక్ష్మక్రిములు ఉంటాయట. అందులో కొన్ని హానికరమైనవి కూడా ఉంటాయి. అవి పంటి నొప్పి, చిగుళ్లకు సంబంధించిన వ్యాధులు, నోటి దుర్వాసనకు కారణమవుతాయి.

అయితే ఆయిల్ పుల్లింగ్ ప్రక్రియ ఇలాంటి బ్యాక్టీరియాను తొలగించగలదని కొన్ని అధ్యయనాల్లో వెల్లడైంది.

నోటిని చక్కగా శుభ్రపరచుకోకపోవడం, నోటి ఇన్ఫెక్షన్లు, చిగుళ్లలో సమస్యల వల్ల నోటి దుర్వాసన రావడం కామన్. అయితే ఈ సమస్య నుంచి బయటపడాలంటే మన వంటింట్లో ఉండే కొన్ని నూనెలు సమర్థంగా పని చేస్తాయంటున్నారు నిపుణులు. చక్కెర, చక్కెర సంబంధిత పదార్థాలు అధికంగా తీసుకోవడం; దంతాల మధ్య చిక్కుకున్న పదార్థాల అవశేషాలను తొలగించుకోకపోవడం వల్ల పళ్లు పుచ్చిపోవడం మనం గమనిస్తూనే ఉంటాం. ఇలాంటి సమస్య రాకుండా ఉండేందుకు ఆయిల్ పుల్లింగ్ మంచి చిట్కా అంటున్నారు నిపుణులు. రోజూ పరగడుపున ఆయిల్ పుల్లింగ్ చేయడం వల్ల చెడు బ్యాక్టీరియా నశించే అవకాశం ఉంటుందట. ఈ ప్రక్రియ ద్వారా దవడ, మెడ కండరాలకు చక్కటి వ్యాయామం కూడా అందుతుందంటున్నారు నిపుణులు. నోటి ఆరోగ్యానికి దోహదం చేసే ఆయిల్ పుల్లింగ్ ప్రక్రియను పాటించడానికి ఓ పద్ధతుందంటున్నారు దంత వైద్య నిపుణులు. ఈక్రమంలో ముచ్చటగా ఈ మూడు చిట్కాల్ని పాటించాలని సూచిస్తున్నారు.

ఆయిల్ పుల్లింగ్‌కి కొబ్బరి/ఆలివ్/నువ్వుల నూనెలు చక్కటి ఎంపిక. వీటిలో ఏదో ఒక దాన్ని ఎంచుకొని టేబుల్‌స్పూన్ నూనెను నోట్లోకి తీసుకోవాలి.

ఆపై 15 నుంచి ఇరవై నిమిషాల పాటు ఆ నూనె నోట్లోని మూలమూలలకు వెళ్లేలా పుక్కిలిస్తూ ఉండాలి. ఈ క్రమంలో దీన్ని మింగకుండా జాగ్రత్తపడాలి. పని పూర్తయ్యాక ఉమ్మివేయాలి.

ఇక ఏదైనా తినేముందు లేదా తాగే ముందు నోటిని శుభ్రపరచుకొని ఆ తర్వాత ఆహారం తీసుకోవడం మంచిది. అలాగే ఆహారం తీసుకున్న తర్వాత సైతం నోటిని శుభ్రపరచుకోవాలి అని సూచిస్తున్నారు నిపుణులు.

గొంతులో నొప్పి, మంట, గరగర వేధిస్తున్నాయా..

గొంతులో సమస్య చాలా చిరాకు తెప్పిస్తుంది. ప్రతి ఒక్కరికి ఏదో ఒక సమయంలో ఈ సమస్య ఎదురవుతూనే ఉంటుంది. గొంతులో గరగర, భరించలేని గొంతు నొప్పి, గొంతులో మంట లాంటి సమస్యలు మనలను కుదురుగా ఉండనివ్వవు. ఈ గొంతు సంబంధ బాధను మాటల్లో వర్ణించలేం. ఏది తిన్నా రుచించదు. గొంతు నొప్పిగా ఉన్నప్పుడైతే మంచినీళ్లు మింగబోయినా ప్రాణం పోయినంత బాధ కలుగుతుంది. కొంతమందికి చల్లటి నీళ్లు తాగినప్పుడు లేదంటే ఏదైనా చల్లటి పదార్థం తిన్నప్పుడు గొంతు సమస్యలు వస్తాయి.

కొందరికి చల్లటి పదార్థాలతో పెద్దగా సమస్యలు రాకపోయినా పానీపూరి, బజ్జీలు, మిర్చీలు లాంటి బయటి ఫుడ్స్ తిన్నప్పుడు గొంతులో ఇన్‌ఫెక్షన్ వస్తుంది. ఇలా గొంతుకు సంబంధించిన ఏ చిన్న సమస్య వచ్చినా తక్షణమే ఉపశమనం కలిగించే వంటింటి చిట్కా ఒకటి ఉంది. మరి ఆ చిట్కా ఏంటో తెలుసుకుందామా..?

గొంతులో సమస్య ఉన్నప్పుడు ఒక పాత్రలో పావు లీటర్ నీళ్లు పోసి దాన్ని పొయ్యిమీద పెట్టాలి. ఆ నీళ్లలో చిన్న అల్లం ముక్క, రెండు యాలకులు, ఓ పదీ పన్నెండు తులసి ఆకులు, పావు స్పూన్ పసుపు వేసి బాగా మరిగించాలి. ఆ మరిగించిన నీటిని వడకట్టి తీయదనం కోసం ఒక స్పూన్ తేనె కలుపుకుని తాగాలి. అయితే.. మధుమేహం ఉన్నవాళ్లు మాత్రం తేనెను కలుపకపోయినా పర్వాలేదు. ఈ చిట్కా గనుక పాటిస్తే క్షణాల్లోనే మీ సమస్య పరిష్కారమవుతుంది. తక్షణమే ఉపశమనం లభిస్తుంది.

ఆస్తమా ఉన్నవారికి ఫ్లూ సమస్య వస్తే..



ఆస్తమాతో బాధపడేవారికి ఫ్లూ అనేది కేవలం కొన్ని రోజుల పాటు జ్వరం, అలసట కలిగించే సాధారణ అనారోగ్యం మాత్రమే కాదు. ఇది శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిని పెంచడం, నిరంతర దగ్గుకు కారణమవడం, తీవ్రమైన ఆస్తమా దాడులకు దారితీయడం వంటి సమస్యలను కలిగిస్తుంది. కొన్నిసార్లు అత్యవసర వైద్యం లేదా ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్థితి కూడా వస్తుంది. అందువల్ల ఏడాది పొడవునా ఆస్తమాను అదుపులో ఉంచుకోవడానికి శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు రాకుండా జాగ్రత్తపడడం చాలా ముఖ్యం. దేశంలో లక్షలాది మంది ఆస్తమాతో బాధపడుతున్నప్పటికీ, ఈ వ్యాధిని ఇప్పటికీ చాలామంది గుర్తించలేకపోతున్నారు. ఇండియన్ గ్లోబల్ ఆస్తమా నెట్‌వర్క్ అధ్యయనం ప్రకారం, ప్రస్తుతం శ్వాస తీసుకునేటప్పుడు పిల్లికూతల వంటి శబ్దం ఎదుర్కొంటున్న వారిలో దాదాపు 82 శాతం మందికి ఆస్తమా ఉన్నట్లు నిర్ధారణ కాలేదు. అలాగే తీవ్రమైన ఆస్తమా లక్షణాలు ఉన్నవారిలో సుమారు 70 శాతం మందికి కూడా ఈ వ్యాధి ఉన్నట్లు తెలియలేదు. అంటే చాలామంది తమకు ఎదురవుతున్న శ్వాస సంబంధిత సమస్యలకు అసలు కారణం ఏమిటో తెలుసుకోకుండానే ఏళ్ల తరబడి జీవిస్తున్నారు. జలుబు చేసిన ప్రతిసారీ తరచూ పిల్లికూతల వంటి శబ్దంతో శ్వాస తీసుకోవడం, క్రమం తప్పకుండా ఇన్‌హేలర్లు వాడడం, గతంలో ఛాతి ఇన్ఫెక్షన్లు లేదా న్యుమోనియా రావడం, వృద్ధాప్యంలో ఆస్తమాతో బాధపడడం వంటి పరిస్థితులు ఉన్నవారు శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు రాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఆస్తమా ఉన్నవారికి ప్రధానంగా ఎదురయ్యే సమస్య ఇన్ఫెక్షన్ మాత్రమే కాదు, దాని కారణంగా శరీరంలో కలిగే ప్రభావాలు కూడా. ముఖ్యంగా ఇన్‌ఫ్లుయెంజా వైరస్ ఇప్పటికే సున్నితంగా ఉన్న శ్వాసనాళాల్లో వాపును మరింత పెంచుతుంది. దీనివల్ల ఆస్తమా లక్షణాలు తీవ్రమవుతాయి. సాధారణంగా ఆస్తమా అదుపులో ఉన్నవారికి కూడా ఫ్లూ సోకిన తర్వాత అకస్మాత్తుగా శ్వాస సంబంధిత సమస్యలు పెరుగుతాయి. తీవ్రమైన ఆస్తమా దాడులు వస్తే నోటి ద్వారా తీసుకునే స్టెరాయిడ్ మందులు అవసరం అవుతాయి. అనుకోకుండా వైద్యుడిని సంప్రదించాల్సి వస్తుంది. అత్యవసర చికిత్స లేదా ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్థితి కూడా ఏర్పడుతుంది. ఈ సమస్యల నుంచి పూర్తిగా కోలుకోవడానికి కొన్ని వారాలు పడుతుంది. ఇన్ఫెక్షన్ తగ్గిపోయిన తర్వాత కూడా రోజువారీ జీవనంపై ప్రభావం కొనసాగుతుంది. అందుకే ముందస్తు నివారణకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఆస్తమా చికిత్సలో ఇన్‌హేలర్లు కీలకమైనప్పటికీ, అవి ఇన్‌ఫ్లుయెంజా వైరస్ సోకకుండా నిరోధించలేవు. ఇలాంటి సందర్భాల్లో టీకా అదనపు రక్షణను అందిస్తుంది. ఆస్తమాతో జీవిస్తున్నవారికి ఇన్‌ఫ్లుయెంజా సోకే ప్రమాదాన్ని, దాని వల్ల శ్వాసకోశ ఆరోగ్యంపై కలిగే ప్రభావాన్ని తగ్గించడంలో టీకా ఉపయోగపడుతుందని పరిశోధనలు వెల్లడించాయి.

ఇన్‌ఫ్లుయెంజా టీకా తీసుకునే వారి సంఖ్య పెరిగితే, ఫ్లూ కారణంగా వచ్చే ఆస్తమా దాడులను తగ్గించేందుకు సహాయపడుతుంది. ఆస్తమా లక్షణాలు తీవ్రమవడానికి, వ్యాధి అదుపు తప్పడానికి శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు ముఖ్యమైన కారణాల్లో ఒకటి. ఇన్ఫెక్షన్ల వల్ల శ్వాసనాళాల్లో వాపు పెరిగి, ఆస్తమా లక్షణాలను నియంత్రించడం కష్టమవుతుంది. తీవ్రమైన సమస్యలు వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుంది. టీకా అన్ని రకాల శ్వాసకోశ ఇన్ఫెక్షన్లను నివారించలేకపోయినా, ఆస్తమా దాడులకు తరచూ కారణమయ్యే ఇన్‌ఫ్లుయెంజా నుంచి రక్షణ కల్పించడంలో సహాయపడుతుంది. ఆస్తమా ఉన్నవారికి రోజువారీ లక్షణాలను నియంత్రించడం ఎంత ముఖ్యమో, వ్యాధి తీవ్రత పెరగకుండా చూసుకోవడం కూడా అంతే ముఖ్యం. ఫ్లూ కారణంగా వచ్చే ఆస్తమా దాడులు తగ్గితే పిల్లికూతల వంటి శబ్దంతో శ్వాస తీసుకోవడం, ఆయాసం, ఛాతీలో బిగుతుగా అనిపించడం, నిరంతర దగ్గు వంటి సమస్యలు తగ్గుతాయి. అత్యవసరంగా వాడే మందుల అవసరం తగ్గడంతో పాటు, అనుకోకుండా వైద్యులను సంప్రదించాల్సిన సందర్భాలు, ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్థితులు కూడా తగ్గే అవకాశం ఉంటుంది. అలాగే ఆస్తమా లక్షణాలు తీవ్రం కావడం వల్ల పని, చదువు, ఇంటి పనులకు కలిగే అంతరాయాన్ని కూడా నివారించవచ్చు.

ఆస్తమా నిర్వహణ అంటే లక్షణాలు కనిపించినప్పుడు మాత్రమే చికిత్స తీసుకోవడం కాదు. తీవ్రమైన సమస్యలకు దారితీసే కారణాలను ముందుగానే నివారించడం కూడా ఇందులో భాగమే. వైద్యులు సూచించిన మందులు వాడడం, ఆస్తమాను ప్రేరేపించే అంశాలకు దూరంగా ఉండడం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం వంటి చర్యలతోపాటు ప్రతి సంవత్సరం ఇన్‌ఫ్లుయెంజా టీకా తీసుకోవడాన్ని కూడా నివారణ చర్యల్లో ముఖ్యమైన భాగంగా పరిగణించాలి. ఫ్లూ నుంచి రక్షణ పొందడం ద్వారా ఏడాది పొడవునా ఆస్తమాను స్థిరంగా అదుపులో ఉంచుకునే అవకాశం మెరుగుపడుతుంది. ఆస్తమా ఉన్నవారికి ఇన్‌ఫ్లుయెంజా టీకా వల్ల కలిగే ప్రధాన ప్రయోజనం కేవలం ఫ్లూ రాకుండా చూసుకోవడం మాత్రమే కాదు. ఫ్లూ కారణంగా ఆస్తమా లక్షణాలు తీవ్రం కాకుండా నివారించడం కూడా. ఆస్తమా దాడులకు తరచూ కారణమయ్యే ఇన్ఫెక్షన్ ప్రభావాన్ని తగ్గించడం ద్వారా దీర్ఘకాలంలో లక్షణాలను మెరుగ్గా నియంత్రించుకోవచ్చు. ఆసుపత్రి సందర్శనలు తగ్గడంతోపాటు జీవన నాణ్యత కూడా మెరుగుపడుతుంది. తద్వారా ఆస్తమాతో బాధపడేవారు ఏడాది పొడవునా మరింత ధైర్యంగా, స్థిరమైన ఆరోగ్యంతో తమ రోజువారీ జీవితాన్ని కొనసాగించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

ఏషియన్ పెయింట్స్ లాభం రూ.1,067.60 కోట్లు

జులై– సెప్టెంబరు త్రైమాసికంలో ఏషియన్ పెయింట్స్ నికర లాభం ఏకీకృత ప్రాతిపదికన 7.5 శాతం పెరిగి రూ.1,067.60 కోట్లకు చేరింది. ముడి సరుకు వ్యయాలు పెరగడం, నిర్వహణ మార్జిన్లపై ఒత్తిడి ఉన్నప్పటికీ దేశీయంగా, అంతర్జాతీయంగా విక్రయాల్లో బలమైన వృద్ధి ఆ ప్రభావాన్ని పరిమితం చేసింది. ఏకీకృత నికర విక్రయాలు 16.9 శాతం పెరిగి రూ.9,953.90 కోట్లుగా నమోదయ్యాయి. ఇతర ఆదాయం 3.6 శాతం పెరిగి రూ.1,557.10 కోట్లకు చేరింది. జులై– సెప్టెంబరులో స్టాండలోన్ ప్రాతిపదికన ఏషియన్ పెయింట్స్ నికర లాభం 14.6 శాతం పెరిగి రూ.1,095.60 కోట్లకు చేరగా.. ఆదాయం 14.8 శాతం వృద్ధితో రూ.8,423.60 కోట్లుగా నమోదైంది. రూ.1 ముఖ విలువ గల ఒక్కో షేరుపై రూ.5.75 (575%)ను మధ్యంతర డివిడెండుగా కంపెనీ ప్రకటించింది.

దయనీయ స్థితిలో ఐడీబీఐని అప్పగించారు.. ఇప్పుడు కాల్స్ ఒత్తిడిలేదు: రాహుల్‌కు నిర్మలమ్మ కౌంటర్

ఐడీబీఐ బ్యాంక్‌లో మెజార్టీ వాటాను కెనడాకు చెందిన ఫెయిర్‌ఫాక్స్‌కు విక్రయించే ప్రతిపాదన రాజకీయంగా దుమారం రేపుతోంది. మెజార్టీ వాటా విక్రయాన్ని కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ వ్యతిరేకించారు. బ్యాంక్ ఉద్యోగులకు తన మద్దతు తెలియజేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. 'కాంగ్రెస్ హయాంలో ఎలాంటి నిబంధనలు పాటించకుండా రాజకీయంగా పలుకుబడి ఉన్న వ్యాపారవేత్తలకు అప్పులు ఇచ్చేలా పబ్లిక్ సెక్టార్ బ్యాంక్‌లపై ఒత్తిడి తెచ్చారు. మొండి బకాయిలతో ఐడీబీఐ బ్యాంక్ తీవ్ర నష్టాలపాలైంది. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చే సమయంలో అది దయనీయస్థితిలో ఉంది. అలాంటి దశలో మాకు అప్పగించారు. మోదీ ప్రభుత్వం ముందుచూపు విధానాలు దానిని మళ్లీ గాడినపడేశాయి. రూ.25వేల కోట్లకుపైగా మూలధనాన్ని సమీకరించి, బ్యాంక్‌ను పూర్వస్థితికి తీసుకు వచ్చింది. దాంతో బ్యాంక్ ఇప్పుడు వృద్ధి పథంలో అడుగులు వేసింది. ఐడీబీఐ బ్యాంక్ పునర్వ్యవస్థీకరణలో నియమ నిబంధనలన్నింటినీ పాటించాం. ఈ విషయాన్ని ఇప్పటికే స్పష్టం చేశాం. కాంగ్రెస్ హయాంలో బ్యాంకింగ్ వ్యవస్థలో పలుకుబడి ఉన్నవారికి, సామాన్య పౌరులకు భిన్నమైన నియమావళి ఉండేది. ఆ శకం ముగిసింది. ఇప్పుడు సామాన్య ప్రజలకు రుణాలు సులభంగా అందుబాటులో ఉన్నాయి. ఫోన్ కాల్స్‌తో రుణాలు ఇవ్వాలని ఉద్యోగులపై ఎలాంటి ఒత్తిడి లేదు'' అని ఆర్థిక మంత్రి సోషల్ మీడియాలో సుదీర్ఘ పోస్టు పెట్టారు.

ఐడీబీఐ బ్యాంక్ లో ప్రభుత్వం, ఎల్ఐసీకి ఉన్న 60.72% మెజారిటీ వాటాను కెనడాకు చెందిన ఫెయిర్‌ఫాక్స్ ఫైనాన్షియల్ హోల్డింగ్స్ సంస్థకు రూ.52,878 కోట్లకు విక్రయించేందుకు కేంద్ర మంత్రి మండలి అక్టోబరు 14న ఆమోదం తెలిపింది. ఈ ప్రతిపాదనను ఐడీబీఐ అధికారులు, ఉద్యోగుల ఐక్య వేదిక (యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ ఐడీబీఐ ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయిస్) వ్యతిరేకిస్తోంది. ఈ ప్రక్రియను తక్షణమే నిలిపేయాలని, పార్లమెంటరీ పర్యవేక్షణలో సమగ్ర సమీక్ష జరపాలని డిమాండు చేసింది. మరోవైపు, లాభాల బాటలో ఉన్న బ్యాంకును అమ్మడం సరికాదని రాహుల్ కేంద్రంపై విమర్శలు చేశారు. కాంగ్రెస్ హయాంలో బ్యాంకులు దేశ అభివృద్ధి కోసం ఏర్పాటైతే.. మోదీ హయాంలో అవి అమ్ముడవుతున్నాయని విమర్శించారు.

3.5శాతం తగ్గిన పసిడి.. 14శాతం పడిన వెండి

సాధారణంగా పెళ్లిళ్లు, పండగల సీజన్‌లో బంగారం కొనుగోళ్లు జోరందుకుంటాయి. ముఖ్యంగా దసరా, ధనత్రయోదశి, దీపావళి వేళల్లో పసిడికి గిరాకీ ఉండి.. ధరలు పెరగడం చూస్తుంటాం. అయితే, ఈసారి మాత్రం అనూహ్యంగా బంగారం, వెండి ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. ఈ ఒక్కనెలలోనే అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి ధర 3.5 శాతం తగ్గగా.. వెండి ధరైతే ఏకంగా 14 శాతం మేర పడిపోవడం గమనార్హం. అంతర్జాతీయ విపణిలో శుక్రవారం స్పాట్ గోల్డ్ ధర 0.2 శాతం దిగొచ్చి 3990 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇక, వెండి ధర కూడా 0.4 శాతం తగ్గి 50.98 శాతం వద్ద కొనసాగుతోంది. భారత కమొడిటీ ఎక్స్ఛేంజీలోనూ గోల్డ్ ఫ్యూచర్స్ 10 గ్రాముల ధర రూ.1.42 లక్షలు, సిల్వర్ ఫ్యూచర్ కేజీ ధర రూ.1.87 లక్షల వద్ద ఉంది. హైదరాబాద్ విపణిలో ఉదయం 11.30 గంటల సమయానికి 24 క్యారెట్ల మేలిమి 10 గ్రాముల బంగారం ధర రూ.1.45లక్షలు పలికింది. కిలో వెండి ధర రూ.1.89లక్షలకు దిగొచ్చింది. క్రితం రోజుతో పోలిస్తే వెండి ధర దాదాపు రూ.5వేలు తగ్గింది. అమెరికా ట్రెజరీ బాండ్లపై ప్రతిఫలాలు విపరీతంగా పెరుగుతున్నాయి. దీంతో ఇన్వెస్టర్లు బంగారం నుంచి పెట్టుబడులను తరలిస్తున్నారు. ఇక, అమెరికా ఫెడ్ రిజర్వ్ డిసెంబరులోనూ వడ్డీ రేట్లను పెంచే అవకాశాలు ఎక్కువగా కన్పిస్తున్నాయి.

అమెరికా డాలర్ విలువ పెరగడం కూడా పసిడి ధరలపై ప్రభావం చూపిస్తోంది. అంతర్జాతీయంగా బంగారం–వెండి లావాదేవీలు డాలర్లలోనే జరుగుతాయి. డాలర్ విలువ పెరిగినప్పుడు, ఇతర దేశాల కరెన్సీల్లో బంగారం, వెండి కొనుగోలు ఖరీదైనదిగా మారుతుంది. అందువల్ల వీటికి గిరాకీ తగ్గుతుంది. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో చమురు ధరలు అత్యధిక స్థాయుల్లోనే కొనసాగుతున్నాయి. అంతర్జాతీయంగా ముడి చమురు బ్యారెల్ ధర 112 డాలర్ల వద్ద ఉంది. ఇంధన ధరల పెరుగుదలతో ద్రవ్యోల్బణ భయాలు కమ్ముకున్నాయి. సెప్టెంబరులో అమెరికా ద్రవ్యోల్బణ రేటు 3.7శాతానికి పెరిగింది. మరికొద్ది రోజుల్లో అగ్రరాజ్య సీపీఐ డేటా గణాంకాలు వెల్లడికానున్నాయి. ఈ నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. ఈ పరిణామాలు బంగారం, వెండి ధరలపై ఒత్తిడికి కారణమవుతున్నాయి.

స్వల్ప లాభాల్లో ముగిసిన దేశీయ మార్కెట్లు



దేశీయ మార్కెట్లు ఈ వారాన్ని స్వల్ప లాభాల్లో ముగించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని బలహీన సంకేతాల నడుమ మన సూచీల్లో ఊగిసలాట కనిపించింది. ఆరంభంలో సూచీలు కాస్త ఉత్సాహంగానే కనిపించినా.. అమ్మకాల ఒత్తిడితో మధ్యాహ్నం తర్వాత ఆ లాభాలు కొద్దిమేర ఆవిరయ్యాయి. చివరకు సెన్సెక్స్ 308 పాయింట్ల లాభంతో ముగిసింది. శుక్రవారం ఉదయం సెన్సెక్స్ 74,199 వద్ద ప్రారంభమైంది. ఒక దశలో 74,742కు ఎగబాకి.. చివరకు 74,466 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 116 పాయింట్ల లాభంతో 23,053 వద్ద ముగిసింది. నిఫ్టీ సూచీలో ట్రెంట్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, ఇన్ఫోసిస్, అపోలో హాస్పిటల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు రాణించగా.. శ్రీరామ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, నెస్లే, ఎంఅండ్ఎం స్టాక్స్ నష్టపోయాయి. ఆసియా మార్కెట్లు కూడా నేడు నష్టాల బాటలోనే కొనసాగాయి. అమెరికా టెక్ రంగ షేర్లు కుంగడం, ద్రవ్యోల్బణ భయాలు అందుకు కారణమయ్యాయి. ఇరాన్‌పై మళ్లీ అమెరికా దాడి చేస్తుందనే ఆందోళనలతో బ్రెంట్ క్రూడ్ ఒక బ్యారెల్‌కు 117 డాలర్లకు చేరింది. మరోవైపు మన మార్కెట్లో ఉదయం లాభాలు రావడంతో మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపారు. విదేశీ సంస్థాగత మదుపర్లు తమ వాటాల విక్రయాలను కొనసాగించారు.

బైనాన్స్‌పై హ్యాకింగ్ అనుమానాలు..

ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టో ఎక్స్ఛేంజీ బైనాన్స్.. క్రిప్టో డిపాజిట్లు, విత్‌డ్రాలను నిలిపివేసింది. దాంతో 6.3 బిలియన్ డాలర్ల లావాదేవీలపై ప్రభావం పడింది. భద్రతా కారణాలతో బైనాన్స్ ఈ నిర్ణయం తీసుకుంది. హ్యాకింగ్ జరిగి ఉండొచ్చని సంస్థ వ్యవస్థాపకుడే పేర్కొనడంతో.. బిట్‌కాయిన్ సహా డిజిటల్ టోకెన్స్ ధరలు ఒక్కసారిగా క్షీణించాయి. ''ఈ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం. నష్టాలన్నింటినీ బైనాన్స్ భరిస్తుంది. ముందుజాగ్రత్తగా మా భద్రతా బృందం తనిఖీలు నిర్వహించింది. నిధులను ఫ్రీజ్ చేసింది'' అని సంస్థ వెల్లడించింది.

2017లో బైనాన్స్ ను చాంగ్‌పెంగ్ జావో స్థాపించారు. 2023లో యాజమాన్య బాధ్యతలు వదులుకున్నప్పటికీ.. ఇప్పటికే ఆయనే కీలక వాటాదారు. మొత్తంగా ఈ సంస్థకు అంతర్జాతీయంగా 100 దేశాల్లో 300 మిలియన్ల మంది రిజిస్టర్ యూజర్లు ఉన్నారు. తాజా ఘటన ఎంతమంది యూజర్లపై ప్రభావం చూపించిందో తెలియాల్సి ఉంది. వాలెట్ ప్రైవేట్ కీలు లీక్ అయినట్లు ఆధారాలు లేవని సంస్థ వెల్లడించింది.

బైనాన్స్ (Binance)కు చెందిన ఒక ఇంజినీర్ వ్యక్తిగత లేక అధికారిక ల్యాప్‌టాప్‌ను హ్యాకర్లు తమ అధీనంలోకి తీసుకొన్నట్లు తెలుస్తోంది. దీని ద్వారా సంస్థ అంతర్గత సర్వర్ కంటైనర్లలోకి చొరబడినట్లు అనుమానిస్తున్నారు. వాలెట్ల ప్రైవేట్ 'కీ'లను దొంగిలించకుండానే, విత్‌డ్రాయల్ లావాదేవీలను ఆమోదించే సిస్టమ్‌ను హ్యాకర్లు దుర్వినియోగం చేశారు. దాంతో కేవలం 20 నిమిషాల వ్యవధిలో భారీ మొత్తంలో క్రిప్టోలను విత్‌డ్రా చేసుకున్నట్లు తెలుస్తోంది. తాజా సైబర్ చొరబాటు వెనక ఉత్తరకొరియా (North Korea) ప్రభుత్వ మద్దతు ఉన్న హ్యాకర్ల ప్రమేయం ఉన్నట్లు నిపుణులు అనుమానిస్తున్నారు. దీనిని క్రిప్టో చరిత్రలో అతిపెద్ద దోపిడీగా అభివర్ణిస్తున్నారు.



పసిడి పోరుకు మనీషా



ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ నుంచి మరో అమ్మాయి ఫైనల్‌కు చేరింది. మనీషా బన్వాలా పసిడి రేసులో నిలిచింది. గురువారం మహిళల 59 కేజీల సెమీఫైనల్లో ఆమె.. అల్‌ట్యన్ షెగయెవా (కజకిస్థాన్)ను ఓడించింది. ఈ పోరులో దూకుడుగా ఆడిన భారత అమ్మాయి.. 10–0తో తిరుగులేని ఆధిక్యంలో నిలిచింది. ఆపై ప్రత్యర్థిని పిన్ చేసి ఘన విజయాన్ని అందుకుంది. ఫైనల్లో అబిగల్ ఎలిజబెత్ (అమెరికా)తో ఆమె తలపడనుంది. నీలమ్ (50 కేజీ), కాజల్ (76 కేజీ) కూడా ఫైనల్ చేరినా రజత పతకాలకు పరిమితమైన సంగతి తెలిసిందే. మరోవైపు 72 కేజీల్లో తనూ శర్మ కాంస్య పతక రేసులో నిలిచింది. రెపిచేజ్ రౌండ్లో ఆమె 5–4తో జైనాబ్ (ట్యూనీసియా)పై గెలిచింది. 55 కేజీల క్వార్టర్స్‌లో అహిలా 6–9తో తుబా (తుర్కియే) చేతిలో ఓడింది.

చిన్నగ్రౌండ్‌లో చేతులెత్తేసిన భారత బ్యాటర్లు.. కివీస్‌దే నాలుగో టీ20

ఇప్పటికే న్యూజిలాండ్‌పై సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత్ వైట్‌వాష్ చేద్దామనుకుంటే.. నాలుగో టీ20లో చుక్కెదురైంది. చిన్న మైదానంలో టీమ్ఇండియా బ్యాటర్లు చేతులెత్తేశారు. కివీస్ దంచేయగా.. మనోళ్లు మాత్రం పేలవమైన ఆట తీరుతో నిరాశపరిచారు. ఐదు టీ20ల సిరీస్‌లో ఆఖరి మ్యాచ్ హామిల్టన్ వేదికగా ఆదివారం జరగనుంది. ప్రస్తుతం భారత్ 3–1 ఆధిక్యంలో ఉంది. ఆక్లాండ్‌లో జరిగిన నాలుగో టీ20లో (IND vs NZ) భారత్‌పై న్యూజిలాండ్ 87 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి ఐదు మ్యాచుల సిరీస్‌లో బోణీ కొట్టింది. తొలుత బ్యాటింగ్ చేసిన కివీస్ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 259 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' గ్లెన్ ఫిలిప్స్ (107), మైకెల్ బ్రాస్‌వెల్ (65) దూకుడుగా ఆడారు. అనంతరం లక్ష్య ఛేదనలో టీమ్ఇండియా 172/9 స్కోరుకే పరిమితమైంది. తెలుగు కుర్రాడు, వైస్ కెప్టెన్ తిలక్ వర్మ (35) భారత్ తరఫున టాప్ స్కోరర్ కావడం గమనార్హం. జాకబ్ డఫీ (4/23), మిచెల్ శాంట్నర్ (2/23) దెబ్బకు టీమ్ఇండియా కకావికలమైంది. ఓ వైపు భారీ లక్ష్యం.. అసలే చిన్న మైదానం.. ఓపెనర్లు మంచి ఫామ్‌లో ఉన్నారు.. ఇక టీమ్ఇండియాకు మంచి ఆరంభం దక్కితే చాలు అని అభిమానులు సంబరపడేలోగానే తీవ్ర నష్టం జరిగింది. ఓపెనర్ సంజు శాంసన్ (4), ఇషాన్ కిషన్ (0)ను ఔట్ చేసి భారత్‌ను దెబ్బ కొట్టాడు జాకబ్ డఫీ. అభిషేక్ శర్మ (27), శ్రేయస్ అయ్యర్ (22) కాస్త పోరాడినా అది సరిపోలేదు. వీరిద్దరితోపాటు అక్షర్ పటేల్ (7) కూడా త్వరగా పెవిలియన్‌కు చేరాడు. మిచెల్ శాంట్నర్ ఒకే ఓవర్‌లో అక్షర్, నితీశ్ (21)ను ఔట్ చేసి మరో దెబ్బ కొట్టాడు. దీంతో 90 పరుగుల్లోపే ఆరు వికెట్లను కోల్పోయి లక్ష్య ఛేదనలో బాగా వెనుకబడిపోయింది. నమన్ ధిర్ (28)తో పాటు తిలక్ వర్మ, ప్రిన్స్ యాదవ్ (18★) కాసేపు ఆడినా ఓటమి అంతరం మాత్రమే తగ్గింది. డఫీ 4, మాథ్యూ ఫిషర్ 2, శాంట్నర్ 2, ఆడమ్ మిల్నే ఒక వికెట్ తీశారు.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కివీస్‌కు గొప్ప ఆరంభం ఏమీ లేదు. అయినా సరే కివీస్ భారీ స్కోరు సాధించడం వెనుక గ్లెన్ ఫిలిప్స్‌దే కీలక పాత్ర. తన ఫామ్‌ను కొనసాగిస్తూ సెంచరీ బాదాడు. ఓపెనర్ టిమ్ సీఫర్ట్ (3)ను మయాంక్ త్వరగానే పెవిలియన్‌కు చేర్చాడు. డారిల్ మిచెల్ (24) కాస్త దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించినా మరోసారి మయాంక్ ఔట్ చేసి భారత్‌కు బ్రేక్ ఇచ్చాడు. కానీ, ఫిన్ అలెన్ (31)తో కలిసిన గ్లెన్ ఫిలిప్స్ (107: 49 బంతుల్లో 6 ఫోర్లు, 10 సిక్స్‌లు) దూకుడుగా ఆడాడు. ఫిన్‌తోపాటు జాకబ్స్ (7) త్వరగానే ఔటైనా.. ఆ తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన మైకెల్ బ్రాస్‌వెల్ (65: 25 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్స్‌లు)తో కలిసి ఫిలిప్స్ మరింత వేగం పెంచాడు.

ముంబయి ఇండియన్స్ కోచింగ్ 'పాంచ్' పటాకా

ఐపీఎల్ 2027 సీజన్ కోసం ముంబయి ఇండియన్స్ కొత్త కోచింగ్ బృందంతో సిద్ధమైపోయింది. ఇప్పటికే పాత వారిని తొలగించి.. కొత్త సిబ్బందిని ప్రకటించింది. ప్రధాన కోచ్‌గా కీరన్ పొలార్డ్‌ను నియమించిన సంగతి తెలిసిందే. తాజాగా మరో నలుగురిని ఎంపిక చేసుకుంది. భారత మాజీ ఆటగాడు రాబిన్ ఉతప్పను బ్యాటింగ్ కోచ్‌గా తీసుకుంది. తెలుగు వ్యక్తి టి. దిలీప్‌కు ఫీల్డింగ్ కోచ్‌గా అవకాశం కల్పించింది. మిచెల్ మెక్లెనాగన్‌తో పాటు ధవళ్ కులకర్ణిని నియమించుకుంది. వీరిద్దరిని బౌలింగ్ యూనిట్‌కు కేటాయించింది. దిలీప్ మినహా.. మిగతా ముగ్గురూ ముంబయి ఫ్రాంచైజీ తరఫున ఆడటం గమనార్హం. ఇప్పుడు కొత్త పాత్రలను పోషించేందుకు సిద్ధమయ్యారు. ఐపీఎల్ 2008 సీజన్‌లో ఉతప్ప ముంబయి తరఫునే అరంగేట్రం చేశాడు. మొత్తం 14 మ్యాచులు ఆడిన అతడు 320 పరుగులు చేశాడు. తర్వాత సీఎస్‌కేకు మారిపోయాడు. ఇప్పటి వరకు ఐపీఎల్‌లో (IPL) 205 మ్యాచుల్లో 4,952 పరుగులు చేశాడు. మిచెల్ 2015, 2019లో ముంబయికి ప్రాతినిధ్యం వహించాడు. మొత్తం 56 మ్యాచుల్లో 71 వికెట్లు పడగొట్టాడు. కులకర్ణి 2008, 2013, 2020, 2021 ఎడిషన్లలో ముంబయికి ఆడాడు. 92 ఐపీఎల్ మ్యాచుల్లో 86 వికెట్లు తీశాడు. ఇక మొన్నటి వరకూ భారత్‌కు ఫీల్డింగ్ కోచ్‌గా ఉన్న దిలీప్ ముంబయి జట్టుతో చేరిపోయాడు.

విరాట్ అడుగుపెట్టాడు.. ఆక్లాండ్‌లో ఫ్యాన్స్ సందడి

విరాట్ స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ న్యూజిలాండ్‌కు చేరుకున్నాడు. వన్డే సిరీస్ కోసం ఇప్పటికే భారత ఆటగాళ్లు అక్కడికి వెళ్లిన సంగతి తెలిసిందే. నవంబర్ 4న ఆక్లాండ్ వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఈ క్రమంలో విరాట్ ఆక్లాండ్ ఎయిర్ పోర్ట్‌లో దిగాడు. అభిమానులు అతడితో ఫొటోలు దిగేందుకు ఉత్సాహం చూపించారు. ఈ వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ వన్డే సిరీస్‌కు దూరమైనట్లు బీసీసీఐ తెలిపింది. తొడ కండరాల గాయంతో బాధపడిన ప్రసిద్ధ్ ఫిట్‌నెస్‌ను నిరూపించుకోవడంలో విఫలమైనట్లు పేర్కొంది. దీంతో అతడిని వన్డే సిరీస్ స్క్వాడ్ నుంచి తప్పించినట్లు స్పష్టం చేసింది. అయితే, భారత్ ఏ జట్టులో అవకాశం కల్పించింది. ఫిట్‌నెస్ నిరూపించుకుంటే.. ప్లేయింగ్ XIలో ఆడే అవకాశం వస్తుంది. కివీస్‌తో టెస్టు సిరీస్‌కు ముందు ప్రాక్టీస్ కోసం అతడిని తీసుకుంది. ఇక మహ్మద్ సిరాజ్ కూడా భారత్ ఏ జట్టుతో చేరతాడు. కివీస్ Aతో భారత్ A నాలుగు 'నాలుగు రోజుల' మ్యాచులను ఆడనుంది. సిరాజ్ (Siraj) రెండో మ్యాచ్‌లో ఆడే అవకాశం ఉంది. నితీశ్ కుమార్ కేవలం తొలి వన్డేకు మాత్రమే అందుబాటులో ఉంటాడు. ఆఖరి రెండు 'నాలుగు రోజుల' గేమ్‌ల్లో ఆడతాడని బీసీసీఐ తెలిపింది.

ముంబయి చూపు.. మళ్లీ రోహిత్ వైపు?

ఐపీఎల్ జట్టు ముంబయి ఇండియన్స్‌లో చాలా మార్పులు జరిగిపోతున్నాయి. ఎన్నో ఏళ్లుగా ప్రధాన కోచ్‌గా ఉంటున్న మహేల జయవర్దనే ఆ జట్టును వీడాడు. సహాయ బృందంలో ఉన్న కీరన్ పొలార్డ్ ఆ స్థానంలోకి వచ్చాడు. హార్దిక్ పాండ్య కెప్టెన్‌గా తప్పుకోవడం లాంఛనమే. అతను జట్టులో కొనసాగడమూ సందేహమే. మరి వచ్చే సీజన్లో ఆ జట్టును నడిపించేది ఎవరన్నది ప్రశ్న. సూర్యకుమార్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా లాంటి సీనియర్లతో పాట యువ ఆటగాడు తిలక్ వర్మ రేసులో ఉన్నారు. అయితే రాబోయే ఒక్క సీజన్ వరకు మాజీ కెప్టెన్ రోహిత్ శర్మకు పగ్గాలప్పగిస్తే ఎలా ఉంటుందని ముంబయి యాజమాన్యం ఆలోచిస్తున్నట్లు సమాచారం. తిలక్ వర్మను భావి కెప్టెన్‌గా చూస్తున్నప్పటికీ.. గత సీజన్లో ముంబయి దారుణ వైఫల్యం, జట్టులో మార్పులు చేర్పుల నేపథ్యంలో ఇప్పుడు పగ్గాలిస్తే అతను ఒత్తిడికి గురవుతాడని, కాబట్టి ఇంకో ఏడాది ఆగాలని ముంబయి భావిస్తోందట. ముంబయి ఇండియన్స్ తన కోచింగ్ బృందాన్ని పూర్తిగా మార్చేసింది. 2027 ఐపీఎల్ నేపథ్యంలో ఇప్పటికే చీఫ్ కోచ్ జయవర్దనేను వదిలేసిన ఈ ఫ్రాంచైజీ, తాజాగా బౌలింగ్ కోచ్‌లు మలింగ, పరాస్ మాంబ్రే.. ఫీల్డింగ్ కోచ్ హాప్కిన్స్‌లకు కూడా వీడ్కోలు పలికింది. ఈ విషయాన్ని ఓ ప్రకటనలో తెలిపింది. జయవర్దనే స్థానంలో పొలార్డ్ ఇప్పటికే చీఫ్ కోచ్‌గా నియమితుడయ్యాడు.

వుదయం సినిమా MOVIE TIME!

'రామాయణం' నుంచి 'జతగూడె' పాట రిలీజ్

వుదయం సినిమా: నమిత్ మల్హోత్రా ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న 'రామాయణం' నుంచి మరో అందమైన పాట 'జతగూడె' విడుదలైంది. శ్రీరాముడు, సీతమ్మ కళ్యాణం అద్భుతమైన విజువల్స్‌తో ఆవిష్కరిస్తూ, వారి కళ్యాణంలోని మధురమైన క్షణాలను ఈ పాటలో చూపించారు. ఈ పాటకు ఏ.ఆర్. రెహమాన్ అద్భుతమైన సంగీతం సమకూర్చారు. రాకేందు మౌళి తెలుగు సాహిత్యాన్ని అందించారు. శిరీష భాగవతుల మనసు ఆకట్టుకునేలా ఆలాపించారు.శ్రీరాముడు, సీతమ్మ వివాహ వేడుకలకు సంబంధించిన దృశ్యాలు ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పవిత్రమైన వివాహ వేడుకలు, అయోధ్యను దాటి సాగిన ప్రయాణం.. ఇలా శ్రీరాముడు, సీతమ్మ జీవితంలోని వివిధ ఘట్టాలను ఈ పాటలో చూపించారు. ఈ పాట ప్రతి ఒక్కరీ ఆకట్టుకుంటుంది.శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతమ్మగా సాయిపల్లవి నటిస్తున్న ఈ పాట ప్రస్తుతం వరల్డ్ ఆఫ్ రామాయణ, టీ–సిరీస్ యూట్యూబ్ ఛానళ్లలో అందుబాటులో ఉంది. అన్ని మ్యూజిక్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లలోనూ విడుదలైంది.ప్రపంచంలోనే అత్యంత ప్రాచుర్యం పొందిన ఇతిహాసాల్లో ఒకటైన రామాయణాన్ని వెండితెరపై భారీ స్థాయిలో ఆవిష్కరిస్తున్న ఈ చిత్రంలో శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతమ్మగా సాయిపల్లవి, రావణుడిగా రాకింగ్ స్టార్ యశ్, హనుమంతుడిగా సన్నీ డియోల్, లక్ష్మణుడిగా రవి దూబే నటిస్తున్నారు.నితేశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని నమిత్ మల్హోత్రాకు చెందిన ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్, ఎనిమిది ఆస్కార్ అవార్డులు అందుకున్న డీఎన్ఈజీ, యశ్‌కు చెందిన మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్‌తో కలిసి నిర్మిస్తోంది.రెండు భాగాలుగా రూపొందుతున్న ఈ ఎపిక్‌లో మొదటి భాగం 2026 నవంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. రెండో భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది. భారతదేశంలో హిందీ, తమిళం, తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లో ఈ చిత్రం విడుదలవుతుంది.ఈ సినిమాను ఐమ్యాక్స్ ఫార్మాట్‌లోనూ విడుదల చేయనున్నారు. ఈ చిత్రం ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఎస్‌వీసీ ద్వారా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో గ్రాండ్ గా రిలీజ్ కానుంది. భారతదేశం మినహా ప్రపంచవ్యాప్తంగా సోనీ పిక్చర్స్ ఈ చిత్రాన్ని డిస్ట్రిబ్యూట్ చేస్తుండగా, హిందీ మార్కెట్‌లో ధర్మ ప్రొడక్షన్స్ డిస్ట్రిబ్యూషన్ బాధ్యతలు చేపడుతోంది.

'ఎల్లమ్మ' టైటిల్ సాంగ్ రికార్డింగ్ చేస్తున్న దేవిశ్రీ ప్రసాద్

వుదయం సినిమా: అనౌన్స్‌మెంట్, ఫస్ట్ లుక్ విడుదలైన నాటి నుంచే 'ఎల్లమ్మ' సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పుడు రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ తనదైన శైలిలో జానపద సంగీతంలోని అసలైన పవర్ ను ఆవిష్కరించేందుకు సిద్ధమయ్యారు.దేశవ్యాప్తంగా వివిధ సంస్కృతులకు ప్రాతినిధ్యం వహించే 100 మంది సంప్రదాయ జానపద రిథమ్ ప్లేయర్లతో 'ఎల్లమ్మ' టైటిల్ సాంగ్‌ను రికార్డ్ చేస్తున్నారు.రాక్‌స్టార్ డీఎస్పీ నటుడిగా అరంగేట్రం చేస్తున్న ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు 'బలగం' ఫేమ్ వేణు యెల్దండి దర్శకత్వం వహిస్తున్నారు. దిల్ రాజు సమర్పణలో, శిరీష్ నిర్మిస్తున్న ఈ సినిమాపై అంచనాలు ఉన్నాయి.100 మంది జానపద రిథమ్ ప్లేయర్లు.. ఒక్కటై మోగనున్న శక్తివంతమైన సంగీత హోరు తో 'ఎల్లమ్మ' టైటిల్ సాంగ్ ప్రేక్షకులను ఉర్రూతలూగించేందుకు సిద్ధమవుతోంది.ఈ సంగీత తుఫాన్‌ను ఆస్వాదించేందుకు రెడీగా ఉండండి.. ఈ సాంగ్ త్వరలో విడుదల కానుంది.'ఎల్లమ్మ' తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో మార్చి 5, 2027 ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

'రామాయణం' నుంచి రకుల్ ప్రీత్ సింగ్ ఫస్ట్ లుక్

వుదయం సినిమా: నమిత్ మల్హోత్రా ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న 'రామాయణం' నుంచి శూర్పణఖ పాత్రలో నటిస్తున్న రకుల్ ప్రీత్ సింగ్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. "జనస్థాన్‌కి రాజకుమారి.. శూర్పణఖ" అంటూ పరిచయం చేసిన ఈ పోస్టర్ ఆకట్టుకుంటోంది. బంగారు వర్ణపు ఆభరణాలు, రాయల్ కాస్ట్యూమ్‌తో రకుల్ ప్రీత్ సింగ్ రాజసం ఉట్టిపడేలా కనిపిస్తున్నారు. ప్రపంచంలోనే అత్యంత ప్రాచుర్యం పొందిన ఇతిహాసాల్లో ఒకటైన రామాయణాన్ని వెండితెరపై భారీ స్థాయిలో ఆవిష్కరిస్తున్న ఈ చిత్రంలో శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతమ్మగా సాయిపల్లవి, రావణుడిగా రాకింగ్ స్టార్ యశ్, హనుమంతుడిగా సన్నీ డియోల్, లక్ష్మణుడిగా రవి దూబే నటిస్తున్నారు.నితేశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని నమిత్ మల్హోత్రాకు చెందిన ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్, ఎనిమిది ఆస్కార్ అవార్డులు అందుకున్న డీఎన్ఈజీ, యశ్‌కు చెందిన మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్‌తో కలిసి నిర్మిస్తోంది. రెండు భాగాలుగా రూపొందుతున్న ఈ ఎపిక్‌లో మొదటి భాగం 2026 నవంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. రెండో భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది. భారతదేశంలో హిందీ, తమిళం, తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లో ఈ చిత్రం విడుదలవుతుంది. ఈ చిత్రం ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఎస్‌వీసీ ద్వారా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో గ్రాండ్ గా రిలీజ్ కానుంది. భారతదేశం మినహా ప్రపంచవ్యాప్తంగా సోనీ పిక్చర్స్ ఈ చిత్రాన్ని డిస్ట్రిబ్యూట్ చేస్తుండగా, హిందీ మార్కెట్‌లో ధర్మ ప్రొడక్షన్స్ డిస్ట్రిబ్యూషన్ బాధ్యతలు చేపడుతోంది.

ఘనంగా ప్రారంభమైన 'ఓరి నాయనో' చిత్రం!

వుదయం సినిమా: తెలుగు ప్రేక్షకులకు మరో ఆసక్తికరమైన చిత్రాన్ని అందించేందుకు 'ఓరి నాయనో' సిద్ధమవుతోంది. వీరాంజనేయ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎస్. సాయి అభిషేక్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి మణి తేజ గొంది దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో ఈ సినిమా చిత్రీకరణ శుభముహూర్తంలో ఘనంగా ప్రారంభమైంది.ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ వంశీ నందిపాటి ముహూర్తపు షాట్‌కు తొలి క్లాప్ కొట్టి చిత్రీకరణను ప్రారంభించగా, 'పొలిమేర' ఫ్రాంచైజీ చిత్రాలతో గుర్తింపు పొందిన ప్రముఖ దర్శకుడు డా. అనిల్ విశ్వనాథ్ తొలి సన్నివేశానికి దర్శకత్వం వహించారు.ఈ సందర్భంగా నిర్మాత వంశీ నందిపాటి మాట్లాడుతూ, చిత్ర బృందానికి అభినందనలు తెలియజేశారు. ప్రేక్షకులను ఆకట్టుకునే ఆసక్తికరమైన కథాంశాలతో తెరకెక్కే సినిమాలు మంచి విజయాలను సాధిస్తాయని, 'ఓరి నాయనో' కూడా ప్రేక్షకుల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. చిత్రానికి అవసరమైన సందర్భాల్లో తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.నిర్మాత సాయి అభిషేక్ మాట్లాడుతూ, సినిమా నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, మంచి కంటెంట్‌తో పాటు అత్యుత్తమ నిర్మాణ విలువలతో చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడమే తమ లక్ష్యమని తెలిపారు. కేవలం 25 రోజుల్లో చిత్రీకరణను పూర్తి చేయాలని ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని, వచ్చే ఫిబ్రవరి నెలలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు.అలాగే దర్శకుడు డా. అనిల్ విశ్వనాథ్ తన మిత్రుడు, నిర్మాత సాయి అభిషేక్ చేపట్టిన ఈ నూతన ప్రయత్నానికి అభినందనలు తెలియజేస్తూ, చిత్ర బృందం మొత్తానికి శుభాకాంక్షలు అందించారు. సినిమా విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు.

నవీన్ చంద్ర 'NC 51' షూటింగ్ పూర్తి

వుదయం సినిమా: నటుడు నవీన్ చంద్ర హీరోగా, దర్శకుడు ఆర్.పి. బాల తెరకెక్కిస్తున్న కొత్త చిత్రం 'NC 51' షూటింగ్పూర్తయింది. ఆర్.పి. బాల ఫిల్మ్స్, పి.జి. ముత్తయ్య ప్రొడక్షన్స్ బ్యానర్లపై ఆర్.పి. బాల, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ పి.జి. ముత్తయ్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'ఎలెవన్' చిత్రంలో తన నటన తో మంచి గుర్తింపు తెచ్చుకున్న నవీన్ చంద్ర కథల ఎంపిక లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఆయన కెరీర్‌లో 51వ చిత్రంగా రూపొందుతున్న 'NC 51' కొత్త కథాంశంతో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించనుంది. చెన్నైలో అక్టోబర్ 26, సోమవారం నాటికి ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. చిత్రబృందం షూటింగ్ విజయవంతంగా పూర్తవడంతో ఆనందం వ్యక్తం చేస్తూ వేడుక చేసుకుంది. ఈ చిత్రంలో హరిప్రియ రోషిణి, బాల శరవణన్, కాళీ వెంకట్, రవిశంకర్, రాజా రవీంద్ర, నవీన్ నేని, ఆదవ్ చంద్ర, అభిషేక్, విజయ సత్య తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. పి.జి. ముత్తయ్య సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, శక్తి బాలాజీ సంగీతం సమకూరుస్తున్నారు. అజయ్ మనోజ్ ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. డి. క్రాఫోర్డ్ ఆర్ట్ డైరెక్టర్‌గా, డేంజర్ మణి ఫైట్ మాస్టర్‌గా, కార్తీక్ నేత లిరిసిస్ట్‌గా పనిచేస్తున్నారు. అనీషా రేహానా, హగినో షున్సుకే కెవిన్ సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

'ఆకాశంలో ఒక తార' ఫస్ట్ సింగిల్

వుదయం సినిమా: వెర్సటైల్ స్టార్ దుల్కర్ సల్మాన్ హీరోగా, క్రియేటివ్ డైరెక్టర్ పవన్ సాధినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న డిఫరెంట్ ఎమోషనల్ డ్రామా 'ఆకాశంలో ఒక తార'. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా, లైట్‌బాక్స్ మీడియా బ్యానర్లపై సందీప్ గున్నం, రమ్య గున్నం ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సాత్విక వీరవల్లి కథానాయికగా పరిచయమవుతుండగా, శ్రుతి హాసన్, రుహాని శర్మ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే గ్లింప్స్, టీజర్, పోస్టర్లతో ఆసక్తిని పెంచిన మేకర్స్.. తాజాగా మ్యూజికల్ ప్రమోషన్స్‌ను ప్రారంభిస్తూ ఫస్ట్ సింగిల్ 'రాధే రాధే'ను విడుదల చేశారు.సాధారణంగా గుజరాత్‌కు వెళ్లడానికి రెండు ప్రధాన కారణాలు ఉంటాయి. ఒకటి ద్వారకను సందర్శించడం, రెండోది బొగ్గు గనుల్లో పనిచేయడం. దుల్కర్ సల్మాన్, బిజిలీ పాత్రలో నటిస్తున్న రుహాని శర్మ మధ్య జరిగే సంభాషణ ద్వారా ఈ ఆసక్తికరమైన విషయాన్ని పాట ప్రోమోలో పరిచయం చేశారు. ఇప్పుడు విడుదలైన పూర్తి పాటలో దుల్కర్ సల్మాన్ పాత్ర బొగ్గు గనుల్లో పని చేయడం కోసం గుజరాత్‌కు వెళ్లినట్లు తెలుస్తోంది.మనసును తాకే మెలోడీలను అందించడంలో జీవీ ప్రకాశ్ కుమార్‌కు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఈ పాటలోనూ ఆయన తనదైన సంగీతంతో ఒక ఆత్మీయమైన వాతావరణాన్ని సృష్టించారు.

హీరో సుమన్ కు 2026 'కత్తి కాంతారావు జాతీయ పురస్కారం'

వుదయం సినిమా: తెలుగు ఫిలిం టెలివిజన్ వెల్ఫేర్ ఫోరం 'మరియు భారత్ కల్చరల్ అకాడమీ సంయుక్తంగా, ప్రతి సంవత్సరం కళా పుపూర్ణ కత్తి కాంతారావు జన్మదినోత్సవాన్ని పునస్కరించుకుని గత 24 సంవత్సరాలుగా పలువురు సినీ ప్రముఖులను సన్మానిస్తూ కత్తి కాంతారావు పేరున జాతీయ పురస్కారాలను అందిస్తున్నది. కాగ 2026 జాతీయ పురస్కారానికి గాను ఎంపిక యిన నటుడు హీరో సుమన్ గారు... సుమారు 300కు పైగా తెలుగు ..తమిళ, మళయాళ, కన్నడ చిత్రాలలో నటించి, పౌరాణిక పాత్రలైన శ్రీవేంకటేశ్వర స్వామిగా.. శ్రీ రాముడిగా ...శ్రీకృష్ణుడిగా, యంగ్ అండ్ డైనమిక్ పోలీస్ ఆఫీసర్‌గా, యాక్షన్ చిత్రాల హీరోగా, కరాటే యోధుడు అయిన సుమన్ అనేక పాత్రలలో నటించి ప్రేక్షకుల హృదయాలలో గొప్ప స్థానం సంపాదించుకున్న నటుడు సుమన్ కు 'కత్తి కాంతారావు జాతీయ పురస్కారం' తో సత్కరించాలని తెలుగు ఫిలిం టెలివిజన్ వెల్ఫేర్ ఫోరం మరియు భారత్ కల్చరల్ అకాడమీ గౌరవ సభ్యులు తీర్మానించారు. ఈ అవార్డ్ ను హైదరాబాద్ లో కాంతారావు పుట్టిన రోజైన నవంబర్ 16వ తేదీన ప్రధానం చేయనున్నట్టు అవార్డు కమిటి చైర్మెన్ K.V.రమణా చారి..(IAS) కో చైర్మన్స్ సి.పార్థసారథి. IAS(Rtd) నాగబాల డి. సురేష్ కుమార్ లు ఒక ప్రకటనలో తెలియ జేసారు.

జర్నలిస్ట్‌గా ప్రభు 40 ఏళ్ల టాలీవుడ్ జర్నీ ఈవెంట్

వుదయం సినిమా: సినీ పరిశ్రమలో ఇటు మీడియా కు, అటు 24 క్రాఫ్టుల వారికి ఆప్తుడిగా ఉంటూ జర్నలిస్ట్ ప్రభు 40 ఏళ్ల ప్రయాణం చేస్తున్నారు. ఆయన పుట్టినరోజుతో పాటు ఈ సందర్భాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ ఎఫ్ఎన్ సీసీలో గ్రాండ్ ఈవెంట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభు రచించిన, గద్దర్ అవార్డ్ పొందిన శూన్యం నుండి శిఖరాగ్రాలకు పార్ట్ 2 పుస్తక ఆవిష్కరణ జరిపారు. అలాగే స్వర్గస్తులైన ప్రభు సతీమణి ఆడెపు దుర్గా మాధవి ప్రభు ఛారిటబుల్ ట్రస్ట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిత్ర పరిశ్రమకు, మీడియాకు చెందిన ప్రభు మిత్రులు ఎంతోమంది పాల్గొన్నారు. దర్శకులు ఎస్వీ కృష్ణారెడ్డి, రేలంగి నరసింహారావు, నిర్మాతలు అచ్చి రెడ్డి, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, చదలవాడ శ్రీనివాసరావు, ఆదిత్యరామ్, కాట్రగడ్డ ప్రసాద్, తుమ్మలపల్లిరామసత్యనారాయణ, నటులు సుమన్, జేడి చక్రవర్తి, ఉత్తేజ్, కొరియోగ్రాఫర్ సుచిత్ర చంద్రబోస్, మ్యూజిక్ డైరెక్టర్ ఆర్పీ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్ర పరిశ్రమ ప్రముఖులు, మీడియా మిత్రులు, ప్రభు గారి కుటుంబ సభ్యులు ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయనతో తమకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. చెన్నైకు చెందిన ఆదిత్య రామ్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత ఆదిత్యరామ్ ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా విచ్చేయడం విశేషం. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన నాగేంద్రకుమార్ శూన్యం నుండి శిఖరాగ్రాలకు పార్ట్ 2 పుస్తక తొలి కాపీని లక్ష రూపాయలకు కొనుగోలు చేయాలని కోరగా. లక్ష కాదు 5 లక్షల రూపాయలకు కొంటానని చెప్పడం సభలో అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు ప్రభు గారు ఆయన భార్య పేరు మీద నెలకొల్పిన ఆడెపు దుర్గా మాధవి ప్రభు ఛారిటబుల్ ట్రస్ట్ కు 11 లక్షల 11 వేల 11 వందల 11 రూపాయలు విరాళం ప్రకటించారు.

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda,RTC X Roads, Hyderabad - 500020, Telangana.
Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.